ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు fb.com/vaartha
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
14-11-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 286 పేజీలు: 10+4 వెల: 6.50

జమ్ము కాశ్మీర్‌లో 119మంది విదేశీ ఉగ్రవాదులు

మస్క్, వివేక్ రామస్వామికి ట్రంప్ ప్రత్యేక బాధ్యతలు 5లో

# ఇక 3 నదుల అనుసంధానం

## గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానంపై భారీ కసరత్తు

### ప్రతి ఎకరాకు నీరు అందించడానికే ఈ భగీరథ ప్రయత్నం: సిఎం చంద్రబాబు

### ఆర్థిక సమస్యలు, సవాళ్లు ఉన్నా ప్రాజెక్టుపై ముందుకు వెళ్తామన్న సిఎం

### వివిధ ప్రతిపాదనలు సిఎంకు వివరించిన అధికారులు



బుధవారం జలవనరులపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్రంలో కొత్త సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅన్నారు. నదుల అనుసంధానం ద్వారా.. వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటితో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చని సిఎం అభిప్రాయ పడ్డారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పట్టిసీమ ద్వారా గోదావరికృష్ణా నదుల అను సంధానం పూర్తిచేసి లక్షల ఎకరాల సాగునీటి అవసరాలు తీర్చామని సిఎం అన్నారు. ఇప్పుడు దానికి కొనసాగింపుగా నదుల అనుసంధాన ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లే ఆలోచనలో ఉన్నట్లు సిఎం చెప్పారు. ఇందులో భాగంగానే గోదావరి, కృష్ణ, పెన్నా నదుల అనుసంధానంపై దృష్టిపెట్టినట్లు సిఎం తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే గోదావరి జలాలను రాయలసీమకు తీసుకువెళ్లేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని.. ఇప్పుడు ఆ ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. దీన్ని ముందుకు తీసుకువెళ్లడంలో భాగంగా సిఎం సూచనల మేరకు ఇరిగేషన్ అధికారులు గోదావరి, కృష్ణ, పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి ముందు ఉంచారు. గోదావరి, కృష్ణ, పెన్నా నదుల అనుసంధానంపై వివిధ ప్రతిపాదనలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు.

గోదావరినీటిని పోలవరంనుంచి కృష్ణానదికి, అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు, అక్కడి నుంచి బనకచర్లకు తరలించే ప్రాజెక్టు ప్రతిపాదనలపై చర్చించారు. రెండో ప్రతిపాదన కింద.... పోలవరంనుంచి కృష్ణానదికి,అక్కడి నుంచి >>2



ఇళ్లు కూల్చేస్తే జీతాలనుంచి వసూలు

## బుల్‌డోజర్ చర్యలపై 'సుప్రీం' సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, నవంబరు 13:** దేశవ్యాప్తంగా బుల్డోజర్లతో ఇళ్లకూల్చివేతలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ప్రకటించింది. నిందితుల ఇళ్లను కూల్చే అధికారం సరికాదని వ్యాఖ్యానించింది. అలాగే వారి ఇళ్లను కూల్చే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టంచేసింది. కూల్చివేతలకు మతంతో సంబంధం ఉండకూడదని వివరించింది. దేశవ్యాప్తంగా బుల్డోజర్ చర్యలకు మార్గదర్శకాలు కూడా జారీచేసింది. యూపీ సహా పలు ప్రాంతాల్లో బుల్డోజర్ల కూల్చివేతల విషయంలో పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో విచారణజరిగింది. ధర్మాసనం న్యాయమూర్తులు విచారణలో అధికారులు జడ్జిలు కాదని, సరైన విధానం పాటించకుండా ఇళ్లుకూల్చడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. దోషిగా శిక్షపడిన వ్యక్తిని ఇంటిని ఉన్నపళంగా కూల్చివేయడం సరికాదని విచారణకు ముందే శిక్షలు విధించవద్దని, మున్సిపల్ చట్టాలుకూడా రాజ్యాంగానికి లోబడి ఉండాలని, ఇళ్లను కూల్చడం రాజ్యాంగ విరుద్ధమని ఇల్లుకూల్చివేత నోటీసులను సవాల్‌చేసేందుకు సరిపోయేంత సమయం ప్రజలకు ఇవ్వాల్సిందేనని స్పష్టంచేసింది. అలాగే మహిళలు, చిన్నారులను నిరాశ్రయులను చేయడం మంచిదికాదన్నారు. కూల్చివేతలకు ముందస్తు నోటీసులు 15 రోజుల ముందే ఇవ్వాలని, నోటీసులు విధిగా రిజిస్టరుపోస్టుద్వారా పంపించాలని, నోటీసులను ఆ ఇంటిపై అతికించాలని, నోటీసులను మూడు నెలల్లోపు డిజిటల్‌పోర్టల్‌లో ఉంచాలని, కూల్చివేతలు తప్పనిసరి అయితే అందుకు తగిన కారణాలు చెప్పాలి. మొత్తం కూలుస్తారా కొంతభాగం కూలుస్తారా అన్నది వివరించాలని న్యాయమూర్తులుచెప్పారు. అప్పీలుకు 15రోజులు సమయం >>2

# యురేనియం తవ్వకాలు ఆపేయండి: ముఖ్యమంత్రి

**విజయవాడ నవంబరు13 ప్రభాతవార్త ప్రతినిధి:** యురేనియం తవ్వకాలను అడ్డుకుంటామని, అందుకు అనుమతి లేదని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. కర్నూలు జిల్లా దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల అటవీ ప్రాంతంలో యురేనియం లభ్యత పరిశోధనల కోసం బోర్లు వేసే ప్రతిపాదనను నిలిపివేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిచ్చారు. ఈ తవ్వకాలను వ్యతిరేకిస్తూ కొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్న సమీప గ్రామాల ప్రజలకు ఉపశమనం లభించినట్లైంది. 2023 జూన్‌లో వైకాపా ప్రభుత్వ హయాంలోనే బోర్ల తవ్వకాల కోసం స్టేజ్-1 అనుమతులు మంజూరయ్యాయి. కప్పట్రాళ్ల అటవీ ప్రాంతంలో యురేనియం ఉందా, లేదా అన్నది నిర్ధారించడానికి గత ప్రభుత్వ హయాంలోనే కొన్నిచోట్ల తవ్వకాలు జరిపారు. నమూనాలు పరీక్షించగా , యురేనియం నిక్షేపాలున్నట్లు తేలింది. మరింత లోతైన పరిశోధన కోసం అటవీ ప్రాంతంలోని 468.25 హెక్టార్లలో 68 బోర్ హోల్స్ వేసి మట్టి నమూనాలను తీసి విశ్లేషించాలని కేంద్ర ప్రభుత్వ ఆటమిక్ మినరల్స్ డైరక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ రీసెర్చ్ నిర్ణయించింది. వారి తదుపరి కార్యాచరణను ఏఎండీ ఇటీవల విడుదల చేసింది. దీనిపై స్థానికుల్లో నిరసన వ్యక్తమైంది.. ఈ విషయాన్ని మంత్రి టీజీ భరత్ పలువురు ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి వివరించారు.

సిఎం కప్పట్రాళ్లలో భవిష్యత్తులోనూ యురేనియం తవ్వకాలకు అనుమతులు ఇవ్వకూడదని ప్రకటించారు. వాస్తవానికి ఎఎండి కోరిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్టేజ్-2 అనుమతులు ఇవ్వాల్సి ఉండగా, తాజా నిర్ణయంతో తదుపరి తవ్వకాలకు ఆగిపోయినట్లయింది. బోర్‌హోల్స్ వేయడం నిలిచిపోనుంది. ఈ మేరకు కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మంగళవారం రాత్రి అధికారికంగా ప్రకటించారు. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని కోరారు.

చట్ట సభల గౌరవానికి ఎలాంటి భంగం కలిగించవద్దు: సిఎం చంద్రబాబు 2లో

# విశాఖకు రెండు దశల్లో 'మెట్రో'

## కేంద్రం నుంచి అనుమతి రాగానే ముందుకు : మంత్రి నారాయణ



**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్ట్‌కు సంబంధించి సమగ్ర రవాణా ప్రణాళిక (సిఎంపి) సిద్ధం చేసినట్లు పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు...ఈ ప్రణాళికను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించామన్నారు.

కేంద్రం నుంచి అనుమతి రాగానే ప్రాజెక్ట్‌పై ముందుకెళ్తామన్నారు..అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖపట్నంకు చెందిన టిడిపి ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పిజివిఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణ బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు..

2014 విభజన చట్టంలోని 13వ షెడ్యూల్ ఐటం 12 ప్రకారం విజయవాడ,విశాఖకు మెట్రో రైలుపై ఫీజిబులిటీ రిపోర్ట్ ఇవ్వాలని పొందుపరిచారు.దీని ప్రకారం 2014లో డిపిఆర్ సిద్దం చేయాలని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు నాటి టిడిపి ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఆ తర్వాత 2015లోనే డీఎంఆర్సీ ఏపీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. విశాఖపట్నంకు సంబంధించి 42.5 కిమీల నెట్ వర్క్‌తో మూడు కారిడార్లతో మీడియం మెట్రో ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చారు.2019 ఏప్రిల్‌లో టెండర్లు పిలవగా కొన్ని కంపెనీలు బిడ్లు కూడా దాఖలు చేసాయి.

అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసి ఉంటే విశాఖపట్నంతో పాటు విజయవాడకు మెట్రో రైలు వచ్చి ఉండేది..కానీ విశాఖపట్నంలో భోగాపురం వరకూ పొడిగింపు సాకుతో ప్రాజెక్ట్‌ను పెండింగ్‌లో పెట్టేసారని మంత్రి నారాయణ తెలిపారు.తిరిగి 2020 మార్చి 19 వ తేదీన గుర్గాంకు చెందిన యూఎంటీసీ అనే కంపెనీకి విశాఖ మెట్రో డిపిఆర్ బాధ్యతలు అప్పగించగా.. మొత్తం 76.9కిమీతో 14,300 కోట్ల ఖర్చుతో నాలుగు కారిడార్లలో ఏర్పాటుకు డిపిఆర్ ఇచ్చిందన్నారు...2021 ఏప్రిల్ లోనే డిపిఆర్ ఇచ్చినప్పటికీ 2023 డిసెంబర్ 15వ తేదీ వరకూ వైసీపీ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేద న్నారు నారాయణ.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కలకత్తా మెట్రో రైల్ తరహాలో వందశాతం కేంద్రప్రభుత్వం భరించేలా రైల్వే శాఖకు అప్పగించేలా కేంద్రం ముందు ప్రతిపాదన ఉంచామన్నారు. దీనికి సంబంధించి స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రికి లేఖ ఇవ్వడంతో పాటు సిఎం చంద్రబాబు కూడా ప్రధాని మోడీకి లేఖ రాసారని చెప్పారు.

రెండు దశల్లో నాలుగు కారిడార్లలో మెట్రో ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చామన్నారు.మొదటి దశలో 46.23 కిమీ మేర మూడు కారిడార్లలో నిర్మాణం చేస్తామన్నారు..మొదటి కారిడార్‌ను స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకూ 34.4 కిమీ మేర రెండో కారిడార్ లో గురుద్వార నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకూ 5.07 కిమీ మేర మూడో కారిడార్‌లో తాటిచెట్ల పాలెం నుంచి చినవాల్తేరు వరకూ 6.75 కిమీ మేర ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు. మొత్తంగా 46.23 కిమీ మేర 42 స్టేషన్లతో నిర్మించే ప్రాజెక్ట్ కు 11,498 కోట్లు ఖర్చవుతుందని అంచానా వేసామన్నారు.ఇక రెండో దశలో కొమ్మాది జంక్షన్ నుంచి భోగాపురం ఎయిర్ పోర్ట్ వరకూ 30.67 కిమీ మేర 12 స్టేషన్లతో మెట్రో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు మంత్రి నారాయణ.

అయితే విశాఖ మెట్రో కారిడార్ వెళ్లే మార్గంలో ఎక్కువ క్రాసింగ్స్ వస్తున్న అంశాన్ని కూటమి నేతలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారన్నారు మంత్రి. ప్రతి క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా కార్ షెడ్, ఎండాడ, హనుమంతుని వాక, మద్దిలపాలెం, విప్రో జంక్షన్, గురుద్వారా, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, గాజువాక, స్టీల్ ప్లాంట్ జంక్షన్‌ల వద్ద టూ లెవల్ మెట్రో,ఫ్లై ఓవర్‌లు నిర్మించే ప్రతిపాదన కూడా చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక అరాచకత్వం

- తూర్పారబట్టిన 'కాగ్' నివేదిక
- అన్ని రంగాల్లో తప్పుల తడకలే..

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** కాగ్( కంప్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా) నివేదిక గత ప్రభుత్వ హయంలోను ఆర్థిక అరాచకత్వం జరిగినట్లు స్పష్టీకరించింది 2023-24 ఆర్థిక సంవత్సరానికి కాగ్ సమర్పించిన నివేదికను కూటమి ప్రభుత్వం శాసనసభ ముందు ఉంచింది. 2023- 24లో రూపాయిలో 52 పైసలు పన్ను వసూళ్ల ద్వారా వచ్చాయని తెలిపింది. రూపాయిలో 30 పైసలు రుణాల ద్వారా తెచ్చారని వెల్లడించింది. గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా 14 పైసలు, రుణాల రికవరీ ద్వారా పైసా ఆర్జించారని కాగ్ తెలిపింది. గత ప్రభుత్వంలో రూపాయిలో 15 పైసలు జీతాలకు వెచ్చించారని స్పష్టం చేసింది. డిబిటిలకు 13 పైసలు, వడ్డీలకు 12 పైసలు చెల్లించారని వివరించింది.

గత జగన్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు రూపాయిలో కేవలం 9 పైసలే చెల్లించిందని నివేదికలో కాగ్ పేర్కొంది. మూలధన వ్యయంగా 9 పైసలే ఖర్చు చేశారని వెల్లడించింది. ప్రధానమైన పనులకు 9 పైసలే వెచ్చించారని పేర్కొంది. చెల్లించిన అప్పులు రూపాయిలో 7 పైసలే ఉందని నివేదికలో స్పష్టం చేసింది. 2023-24లో రాష్ట్ర సొంత పన్ను ఆదాయం రూ.922 కోట్లుగా ఉందన్న కాగ్ బడ్జెట్ అనుమతి కంటే ఇంధన శాఖకు రూ.217 కోట్లు ఎక్కువ ఖర్చు చేశారని తెలిపింది. అసెంబ్లీ అనుమతి లేకుండా విద్యాశాఖలో రూ.249 కోట్లు అదనంగా ఖర్చు చేశారని స్పష్టం చేసింది.

**సరస్వతి ఇండస్ట్రీస్ భూముల్లో అసైన్డ్ ల్యాండ్ నోటీసులు జారీ**

2023 ఏప్రిల్‌లో రిజర్వ్ బ్యాంక్ ఇండియా వద్ద రాష్ట్ర నిల్వ రూ.19 కోట్లు లోటు ఉందన్న కాగ్ 2024 మార్చిలో అది రూ.33 కోట్లు లోటుగా ఉందని వివరించింది.

ఏడాది చివరికి పెట్టుబడుల ఖాతాలో అసలు నగదు నిల్వ లేదని స్పష్టం చేసింది. 2023-24లో ప్రభుత్వ అప్పులు రూ.4,86,151 కోట్లుగా ఉన్నాయని కాగ్ పేర్కొంది. ప్రభుత్వ అప్పులు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 34 శాతంగా ఉన్నాయని వెల్లడించింది. 202324లో రూ.2,23,004 కోట్ల మేర ప్రభుత్వ గ్యారెంటీలు ఇచ్చారని తెలిపింది. రూ.69,626 కోట్లు కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి పీడీ ఖాతాలకు బదిలీ చేశారని కాగ్ వివరించింది. ట్రెజరీ బిల్లుల ద్వారా >>2



బుధవారం శ్రీకాళహస్తి ప్రాంతంలో జోరుగా కురుస్తున్న వాన

# తూర్పున మళ్లీ వర్షాలు

## బంగాళాఖాతంలో అల్ప పీడనం

**శ్రీకాళహస్తి, నవంబరు 13 ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో వర్షాలు ముంచెత్తుతాయనే వార్తలతో ప్రజలు అధికారులు అప్రమత్తమయ్యారు. రెండు రోజుల నుంచి ఆకాశం మేఘావృతమైంది. వాతావరణం చల్లబడింది.కానీ వర్షం చినుకులకే పరిమితమైంది. తూర్పు మండలాల్లో ఈశాన్య రుతుపవనాలతో సమృద్ధిగా వర్షాలు కురవటం ఆనవాయితి. అన్నదాతలు ముందు జాగ్రత్తగా ఈ ఏడాది ఈ ప్రాంతాల్లో రైతాంగం నార్లు పోసుకొని నాట్లకు సిద్దమయ్యారు. నెల నుంచి నాట్లు వేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈశాన్య రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. కానీ నవంబర్‌లో సగం రోజులు గడిచినా అన్నదాతలు ఆశించిన వర్షాలు కురవలేదు.కానీ బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో కురుస్తున్న వర్షాలతో తూర్పు రైతాంగం పులికించింది.

**తూర్పున చెరువుల సంఖ్య అత్యధికమే:** చిత్తూరుజిల్లాలో తూర్పు నియోజకవర్గాలైన శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరిలలో అత్యధికంగా పంటలు పండిస్తారు. ఈ నేపథ్యంలో రబీ సీజన్‌ను పంటలపై ముందు జాగ్రత్తగా రైతులు >>2

# బడ్జెట్ అంతా అబద్ధాల పుట్ట -మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి :** చంద్రబాబుప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అబద్ధాల పుట్టని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.బడ్జెట్‌కు ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారంటూ ఆయన ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతోందన్నారు.జగన్ తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఇది ప్రజలు మెచ్చే బడ్జెట్ కాదు.. ఇది వంచన బడ్జెట్. సూపర్ సిక్స్ హామీలకు నిధులు కేటాయింపులు లేవు. ఆద్యంతం అబద్ధాలు.. అవాస్తవాలు.. వక్రీకరణల సమాహారమే ఈ బడ్జెట్. ఎంతో గొప్ప బడ్జెట్ అని చెబుతున్న లను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాం. దమ్ముంటే వీటికి సమాధానం చెప్పండి?2024-25 వార్షిక బడ్జెట్ రూ.2,94,427 కోట్లు కాగా, గత ఏడాది >>2

# అల్లంతదూరంలోనే 'గోవిందుడు'!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజుకు లక్షమంది వరకు తిరుమలకు చేరుకుంటున్న భక్తులు ఉన్న పరిస్థితుల్లో సరాసరి 80వేలమందికి మాత్రమే ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేయించ గలుగుతున్నారు. అదీ ఆలయంలోపల జయవిజయుల వరకే (మహాలఘు దర్శనం)భక్తులను పరిమితం చేసి అల్లంతదూరం నుండే ఇష్టదైవం తిరుమలేశుని దివ్య మంగళరూపాన్ని భక్తులు దర్శించుకోవాల్సి వస్తోంది. ఇక్కడా సామాన్యభక్తులను అటు టిటిడి సిబ్బంది ఇటు శ్రీవారిసేవకులు చేయిపట్టి లాగేస్తుండటం మరీ అసంతృప్తి కలిగిస్తోంది.

ఆలయంలోపల దర్శన విధానాలను, భక్తులను అనుమతినిస్తున్న తీరును స్వామివారి ప్రియభక్తుడు, ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి నూతన ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు (బిఆర్ నాయుడు) అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. అంతేగాక గతంలో సామాన్యభక్తుడిగా తిరుమలకు వచ్చి అధిక రద్దీ సమయంలో అఖిలాండం వద్దే కొబ్బరి కాయ కొట్టి ఆలయానికి ఎదురుగా 'దణ్ణం'పెట్టుకుని వెళ్లిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిరోజూ తిరుమలకు వస్తున్న అశేష సంఖ్య భక్తులకు వీలైనంత వరకు సంతోషకరమైన స్వామివారి దర్శనం చేయించాలనేది ప్రస్తుత ధర్మకర్తలమండలి ఆలోచన.



ఆలయంలో జయవిజయుల వరకే సామాన్యుడికి దర్శనం పరిమితం!

మార్పులకు శ్రీకారంపై కొత్త ఛైర్మన్ దృష్టి

సామాన్యభక్తులకు తక్కువ సమయంలో స్వామివారి దర్శనం చేయించడం, సౌకర్యాలు మెరుగుపరచడం వంటివాటికి ప్రాధాన్యతనిచ్చే దిశగా ఛైర్మన్ నాయుడు ఆలోచనతో ముందుకు సాగనున్నారు. ఇదే విషయంగా ప్రమాణస్వీకారం చేసిన తొలిరోజే (బుధవారం) టిటిడి ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించడం ఆయనకు భక్తుల పట్ల ఉన్న గౌరవం వెల్లడిస్తుంది. భక్తులకు ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు నిర్ధేశం చేయడం విశేషం. తొలిధర్మకర్తల మండలి సమావేశంలోనే కీలకమైన నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. దేవదేవుడు తిరుమలేశుని ఆలయ ప్రతిష్టను, పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడటంపై తొలి ప్రాధాన్యతగా >>2

# ప్రశాంతంగా జార్ఖండ్ తొలివిడత

## బెంగాల్ 'ఉప' పోలింగ్ హింసాత్మకం

## కేరళలోని వయనాడ్‌లో 64.2% పోలింగ్

**రాంచి, నవంబరు 13:** జార్ఖండ్‌లోని 43స్థానాలకు జరిగిన మొదటి విడత ఎన్నికల్లో రికార్డుస్థాయి పోలింగ్ నమోదయింది. సాయంత్రం ఐదుగంటల సమయానికి తొలివిడత పోలింగ్‌జరిగిన స్థానాల్లో 64.86 శాతం పోలింగ్ నమోదయినట్లు ఎన్నికల అదికారులు ప్రకటించారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికే 46.25 శాతం నమోదయిన తర్వాత ఒంటిగంట సమయం తర్వాత క్రమేపీ ఓటర్లు పోలింగ్‌కేంద్రాలకు రాసాగారు. కుంతి జిల్లాలో అత్యధికంగా ఉదయం 11 గంటలకే 34.12శాతం గుమ్లా జిల్లాలో 33.86శాతం, లోహార్‌డాగాలో 33.18 శాతం సిమ్‌డేగాలో 33.18శాతం చొప్పున నమోదయ్యాయి. 43 నియోజకవర్గాల్లో 17 అన్‌రిజర్వుడు, 20 ఎస్టీ, ఆరు ఎస్సీ నియోజకవర్గాలు ఉండగా మిగిలిన 38 స్థానాలకు 20వ తేదీ ఎన్నికలు జరుగుతాయి. మొత్తం 31 సమస్యాత్మక నియోజకవర్గాల్లో భద్రతా ఏర్పాట్లు >>2



బుధవారం బీహార్‌లోని దర్భంగాలో ఓ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధాని మోడీ

# తూర్పున మళ్లీ వర్షాలు

>> నార్లు పోసుకొని నాట్లుకు సిద్దంగా ఉన్నారు. ఇక్కడ అక్టోబర్ నవంబర్, డిసెంబర్ మాసాల్లో వర్షాలు అత్యధికంగా కురుస్తాయి,. ఈ ప్రాంతంలో వ్యవసాయం చెరువుల మీద ఆదారపడి సాగేది. ఇటీవల కాలంలో తెలుగుగంగ పథకం వచ్చినా నీటిని చెరువులకు నింపి అక్కడ నుంచి వ్యవసాయం సాగిస్తున్నారు. సాధారణంగ ఈ ప్రాంతాల్లో 32వేల హెక్టార్లలో పంటలు పండిస్తారు. రబీసిజన్‌లో అత్యధికంగా వరిని పండిస్తారు. కొందరు స్వల్పకాలిక రకాల్ని, మరి కొందరు దీర్ఘకాలిక రకాల్ని పండించటం అనవాయితి. ఈ ఏడాది వర్షాలు సమృద్దిగా కురిసి చెరువులు నిండే పరిస్థితి ఉంది.

**విత్తు, విత్తనం కోసం పరుగులు:**

తూర్పు మండలాల్లో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. వాణిజ్యపంటలపై దృష్టిసారించిన రైతులు చెరకు సాగుపై పడ్డారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోఏర్పాటు చేసిన ప్రైవేటు ఫ్యాక్టరీని మూసివేశారు.దాంతో రైతులు నేటికీ ఆర్థికంగా కోలుకోలేని స్థితి చోటు చేసుకుంది. దాంతో బ్యాంకర్లు కూడా రుణాలు ఇవ్వటానికి ముందుకు రావటం లేదు. బ్యాంకులు ప్రభుత్వ పథకాలపై చూపుతున్న శ్రద్ద రైతాంగంపై చూపటం లేదు. ఇక ఇక్కడ ఖరీఫ్‌లో పండించిన పంటలు నెల్లూరు రకాల వరికి ధరలు పలకలేదు. ఇక సాగుచేయటానికి నాణ్యమైన విత్తనాలు ప్రశ్నార్థకంగా మారింది.ఇక్కడ వాతావరణానికి తగ్గ విత్తనాలు దొరకటం లేదు. ఏ రకాలు పండించాలో తెలియని స్థితి చోటు చేసుకుంది.దాంతో రైతులు మంచి రకం విత్తనాల కోసం పరుగులు తీస్తున్నారు. నవంబర్ మాసంలో రుతుపవనాల ద్వారానే 332 మి.మీల సాధరణ వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. గత ఏడాది కూడా నవంబర్ మాసంలో తగినంత వర్షం కురవలేదు.కానీ డిసెంబర్ మొదటివారంలో కుంభవృష్టితో చెరువులు నిండాయి. వ్యవసాయం సాగింది.

# చట్ట సభల గౌరవానికి ఎలాంటి భంగం కలిగించవద్దు: సిఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు13 ప్రభాతవార్త ప్రతినిధి:** చట్ట సభల ప్రాధాన్యతకు ,గౌరవానికి ఎటువంటి భంగం కలిగించవద్దని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.అసెంబ్లీ నిర్వహణలో ఛీప్ విప్, విప్‌లు కీలకంగా వ్యవహరించాలన్నారు. ఉభయ సభల్లోను విప్‌లు ప్రభుత్వ విధానాలపై ఎంఎల్ఎలకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ప్రజా ప్రతినిధి విధిగా శాసనసభకు హజరయ్యే విషయంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. విప్ జారీ అంశంలోను,ఎందుకు విప్‌కు అనుగుణంగా శాసనసభ్యులు, మండలి వ్యవహరించాలనే అంశంపై అవగాహన అవసరమన్నారు.ఎక్కడా ప్రజాప్రతినిధులు విప్‌లకు సమన్వయ లోపించకూడదన్నారు.శాసనసభ, శాసన మండలికి ఛీప్ విప్, విప్ లుగా నియమితులైన సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వారినందరిని సీఎం చంద్రబాబు అభినందించారు.వారి బాధ్యతలను గుర్తు చేసారు.వారితో చలోక్తులు వేస్తూ మాట్లాడారు.

# 3 నదుల అనుసంధానం

>> బొల్లాపల్లికి, అక్కడి నుంచి సోమశిల ప్రాజెక్టుకు నీటిని తరలించే ప్రాజెక్టుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి చర్చించారు. ఎక్కువ మొత్తంలో గోదావరి నీటిని తీసుకునేందుకు పోలవరం కుడి కాలువ సామర్థం పెంచడం కోసం విస్తరణ చేపట్టాలా లేక కాలువకు సమాంతరంగా మరో కాలువ తవ్వాలా అనే అంశంపైనా చర్చంచారు. రెండు ప్రతిపాదనల్లో దేని ద్వారా అయితే సత్వర ఫలితాలు వస్తాయి....దేనికి తక్కువ ఖర్చు అవుతుందనే అంశాలపైనా అధికారులు ప్రాథమిక వివరాలు తెలిపారు. మూడు నదుల అనుసంధానంతో పాటు....పోలవరం కాలువ సామర్థం పెంపుపై మరింత కసరత్తు చేయాలని సిఎం సూచించారు. ఆర్థికంగా ఇదొక పెద్ద సవాల్ అయినా....రైతాంగ అవసరాలను, రాష్ట్ర ప్రజల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టు చేపట్టాలనే ఆలోచనలో తాను ఉన్నట్లు సిఎం తెలిపారు. అనంతరం....పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ పనులపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పునరావాసం కోసం ఇంకా 18,925 ఇళ్లు నిర్మించాల్సి ఉందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 2022 నుంచి పోలవరం పునరావాస కాలనీల్లో అన్ని నిర్మాణాలను కాంట్రాక్టర్లు నిలిపివేసినట్లు అధికారులు వివరించారు. ప్రస్తుతం ఆ కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులే రూ.155 కోట్లు వరకు ఉన్నాయని తెలిపారు. పాత రేట్లతో ఇప్పుడు పనులు చేయలేమని కాంట్రాక్టర్లు చెపుతున్నారని అధికారులు వివరించారు. దీనిపై చర్చించి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించారు. తిరిగి పోలవరం పనులు ప్రారంభిస్తున్న నేపథ్యంలో.....భూసేకరణ, పునరావాసం పనులు కూడా సమాంతరంగా చేపట్టాలని సిఎం సూచించారు. వీటికి తక్షణ అవసరాల కింద రూ.2,600 కోట్లు అవసరమని అధికారులు తెలపగా..దీనిపై త్వరలో ఆదేశాలు ఇస్తానని సిఎం తెలిపారు. పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణం, ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణంపై ప్రాజెక్టు వద్ద జరిగిన వర్క్ షాప్‌లో వచ్చిన అభిప్రాయాలు, నిర్ణయాలను అధికారులు సిఎంకు వివరించారు. పోలవరం పనుల షెడ్యూల్ పై పూర్తి స్థాయి స్పష్టత వచ్చిన తరువాత తాను పోలవరం ప్రాజెక్టును సందర్శించి...అక్కడే పనులపై షెడ్యూల్ ప్రకటిస్తానని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకురానున్న వాటర్ పాలసీపైనా సమీక్షలో చర్చ జరిగింది. మరికొంత కసరత్తు తర్వాత దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించనుంది. ఈ సమీక్షలో జనవనరుల శాఖా మంత్రి రామానాయుడు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బడ్జెట్ అంతా అబద్ధాల పుట్ట

>> సవరించిన అంచనాల మేరకు బడ్జెట్ రూ.2,53,500 కోట్లు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి రూ.41 వేల కోట్ల పెరుగుదల ఎలా సాధ్యం? అందులోనూ ఒక్క దీపం పథకంలో ఒక సిలిండర్ మినహా, సూపర్ సిక్స్ సహా సంక్షేమ పథకాలకు కేటాయింపులు చూపలేదు. అంటే సంక్షేమం లేకున్నా, రూ.41 వేల కోట్లు ఎక్కువ చూపిస్తున్నారు. ఇక అమరావతి పనుల కోసం చూపిన రూ.15 వేల కోట్లు.. గ్రాంటా? లేక అప్పా? అనేది ప్రశ్నార్థకం. తొలి ఆరు నెలల్లో రాబడి రూ.41,500 కోట్లు అయితే, మిగిలిన ఆరు నెలల్లో రూ.78 వేల కోట్ల ఆదాయం ఎలా సాధ్యం? యువగళం కింద యువతకు ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతిగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ పథకానికి బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదు?తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. బడ్జెట్‌లో స్పష్టమైన కేటాయింపులు ఎందుకు లేవు? వాస్తవానికి తల్లికి వందనంలో 83 లక్షల మంది పిల్లలకు రూ.12,450 కోట్లు కావాలి. అలాంటప్పుడు ఇప్పుడు కేటాయించిన మొత్తం ఎంత మందికి సరిపోతుంది? అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయింపు కనిపిస్తోంది. వ్యవసాయ మంత్రి చెప్పిన ప్రకారం ఆ పథకానికి రూ.4,500 కోట్లు కేటాయించారు. మిగతా రూ.3500 కోట్లు పీఎం కిసాన్ నుంచి వచ్చేది. నిజానికి ఈ పథకంలో అర్హులైన రైతులు 53.53 లక్షల మందికి ఇవ్వాలంటే రూ.10,706 కోట్లు కావాలి. మరి రూ.1000 కోట్లు ఎలా సరిపోతుంది? దీపం పథకానికి రూ.895 కోట్లు కేటాయించారు. ఈ మొత్తంతో కేవలం 95 లక్షల కుటుంబాలకే ఇవ్వడం వీలవుతుంది. రాష్ట్రంలో 1.42 కోట్ల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఈ లెక్కన మిగతా వారందరికీ ఇవ్వరా? అని జగన్ ప్రశ్నించారు.

# ఆర్థిక అరాచకత్వం

>>కేవలం 14 రోజుల వ్యవధిలో 20,204 కోట్లు పెట్టినట్టుగా ప్రభుత్వం వాటిని 21,140 కోట్లతో రీడిస్కౌంట్ చేసిందని కాగ్ నివేదికలో తెలిపింది. ఏడాది చివరినాటికి పెట్టుబడుల ఖాతాలో అసలు నగదు నిల్వే లేదని వెల్లడించింది. 202324 ఆర్థిక సంవత్సరంలో ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్‌గా 32,903 కోట్లుగా తెలిపింది. ఈ మొత్తంలో 10,037 కోట్లు వోచర్ల స్క్రూటినీ ద్వారా బయటపడిందని కాగ్ వివరించింది. అలాగే విద్యుత్ సంస్థలకు సంబంధించిన నాన్ రికవరీ కాస్ట్‌గా 14,014 కోట్లను ప్రభుత్వ లెక్కల్లో చూపించారని కాగ్ నివేదిక స్పష్టం చేసింది.



బుధవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి పుష్పగుచ్చం అందిస్తున్న మంత్రి ఫరూక్

# గవర్నర్‌ను కలిసిన మంత్రి ఫరూక్

**విజయవాడ నవంబరు13.,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జస్టిస్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం రాజ్ భవన్‌లో గవర్నర్‌ను మంత్రి ఫరూక్‌కలిశారు. ఆయనతో పలు అంశాలను చర్చించారు.మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యలన్నింటిని వివరించారు.గవర్నర్‌ను మంత్రి ఎన్ఎండి ఫరూక్ సత్కరించి,జ్ఞాపికను అందజేసారు.

# అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై కేసులు పెడితే తప్పేంటి?: హైకోర్టు

**విజయవాడ నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కేసులు పెడితే తప్పేముందని ఏపి హైకోర్టు ప్రశ్నించింది. జడ్జిలను కూడా దూషిస్తూ పోస్టులు పెట్టారని వ్యాఖ్యానించింది. పోలీసుల చర్యలను నిలువరిస్తూ ఎలాంటి ఉత్తర్వులను ఇవ్వలేమంది. కేసులపై అభ్యంతరముంటే నేరుగా కోర్టును ఆశ్రయించాలని చెప్పింది. పిల్ వేయడానికి వీలు లేదని పేర్కొంది. సామాజిక మాధ్యమ కార్యకర్తలపై మూకుమ్మడిగా కేసులు పెడుతున్నారని విజయబాబు హైకోర్టులో పిల్ వేశారు. దీనిపై విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెడుతున్నవారిపై పోలీసులు కేసులు పెడుతున్నారంటూ పిల్ వేయడంపై హైకోర్ట్ అభ్యంతరం తెలిపింది. సోషల్ మీడియా ఆక్టివిస్ట్‌లపై పోలీసులు మూకుమ్మడిగా కేసులు నమోదు చేయడంపై జర్నలిస్టు న్యాయవాది విజయబాబు వేసిన పిల్‌పై హైకోర్టులో విచారణ సందర్భంగా ఈ కేసులకు సంబంధించి పిల్ వేయడంపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయమూరులపైన,కొందరు మహిళలపైన అంత నీచంగా పోస్టులు పెడితే మీకు అవయానంగా అన్పించలేదా? అని ఆగ్రహం వ్యక్తం చేసింది. అసభ్యకర పోస్టులు పెట్టినవారిపై పోలీసులు కేసులు పెడితే తప్పేముందని న్యాయస్థానం ప్రశ్నించింది.

# డిఎస్సీ నోటిఫికేషన్‌ను పకడ్బందీగా ఇస్తాం: లోకేష్

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా డీఎస్సీ పై సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. తెలుగుదేశం ఆవిర్భావం తరువాత 11 డీఎస్సీలువేశారని.. లక్షా 50 వేల మంది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని తెలిపారు. ఇందులో 9డీఎస్సీలు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేసినవే అనిచెప్పుకొచ్చారు.ఈ ప్రభుత్వం అధికారంలోకివచ్చాక తొలిసంతకం మెగాడీఎస్సీ వేశారని.. దానిలో భాగంగా టెట్ తరువాత డీఎస్సీ వెయాలని నిర్ణయించామన్నారు. డీఎస్సీకి త్వరలోనే నోటిఫికేషన్ 16 వేల పైచిలుకు పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించారు. నిరుద్యోగ యువత పోరాటం మూలంగానే 93 శాతం విజయాన్ని అందుకున్నామన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/11/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 742182
2nd Prize Rs.7000/- 24223
3rd Prize Rs.3500/-
02060 15523 17979 35421 38272
38370 46698 56713 63185 67197
4th Prize Rs.200/-
0061 0435 1156 4108 4258
6917 7609 7794 8408 9928
5th Prize Rs.100/-
0133 1348 2299 2461 4892
8500 8525 8830 9662 9699
6th Prize Rs.50/-
0005 1406 2542 4703 6665 8882
0068 1478 2587 4889 6946 8883
0236 1520 2853 4896 7000 8955
0258 1768 3142 5012 7037 8985
0266 1880 3163 5078 7112 9025
0387 1881 3325 5081 7218 9098
0535 1893 3422 5090 7317 9104
0595 2024 3440 5298 7441 9169
0613 2158 3959 5331 7638 9262
0654 2172 3991 5339 7708 9332
0851 2185 4066 5514 8047 9375
0881 2236 4237 5794 8110 9461
0996 2328 4301 5857 8393 9742
0998 2352 4568 6241 8412 9958
1000 2356 4592 6279 8589 9998
1200 2372 4619 6472 8601
1327 2423 4679 6554 8749

**SINGAM SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 766827
2nd Prize Rs.7000/- 20114
3rd Prize Rs.3500/-
01234 05286 24879 28374 63147
73055 93713 94520 96517 96959
4th Prize Rs.200/-
0215 2306 3892 4711 5150
5312 7888 8235 9645 9794
5th Prize Rs.100/-
0707 2290 2802 3373 4466
5534 5923 6862 7964 9752
6th Prize Rs.50/-
0116 1767 3658 4708 6606 8470
0608 1891 3738 4968 6738 8551
0776 1963 3900 5193 6764 8652
0790 1990 3959 5291 6822 8846
0864 2193 4011 5349 6981 8888
0910 2370 4049 5416 6999 8953
0918 2516 4050 5477 7010 8991
0932 2541 4110 5486 7291 9077
1040 2585 4111 5598 7298 9139
1120 2664 4148 5632 7495 9181
1130 2682 4154 5742 7521 9194
1242 2752 4221 5753 7896 9395
1300 2955 4308 5880 7908 9409
1350 2987 4373 5941 8078 9728
1391 3052 4442 6123 8182 9966
1489 3179 4578 6262 8282
1743 3584 4682 6526 8291

**ABBLE SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 192215
2nd Prize Rs.7000/- 33281
3rd Prize Rs.3500/-
03622 05812 07173 07930 70527
73145 73232 74857 81064 83590
4th Prize Rs.200/-
0423 1806 2021 2311 3658
5698 6208 6497 6628 8149
5th Prize Rs.100/-
0153 0439 0790 2632 3916
4904 5316 5710 6003 7394
6th Prize Rs.50/-
0132 2665 4576 5986 7708 8537
0375 2674 4644 6298 7824 8646
0461 2812 4710 6344 7882 8660
0802 2875 4873 6394 7896 8877
0863 2913 4948 6397 7950 8989
1209 2932 5001 6494 8018 9047
1308 3554 5033 6746 8138 9310
1447 3753 5070 6768 8185 9317
1548 3898 5154 6812 8231 9402
1645 3927 5199 6833 8248 9595
1856 3948 5256 6868 8334 9604
1965 3967 5293 6890 8368 9744
2040 4002 5421 7253 8387 9795
2179 4247 5488 7363 8447 9873
2192 4329 5790 7428 8456 9988
2220 4415 5806 7506 8507
2658 4565 5826 7622 8518

**NALLANERAM SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 268158
2nd Prize Rs.7000/- 94795
3rd Prize Rs.3500/-
00330 11010 22475 25478 34288
42405 52706 56268 83936 87947
4th Prize Rs.200/-
0901 1655 3182 3766 4026
4139 5700 6558 8044 8518
5th Prize Rs.100/-
0476 0945 1669 2115 3361
4908 5524 7930 9799 9869
6th Prize Rs.50/-
0136 1976 3989 5344 7278 8557
0238 1980 4029 5479 7409 8560
0285 2294 4155 5573 7484 8569
0588 2366 4230 5748 7653 8735
0626 2557 4291 5860 7748 8826
0686 2579 4408 6035 7756 8869
0737 2731 4540 6057 7847 8967
0838 2923 4691 6081 8187 8983
0884 3172 4760 6139 8195 9108
1087 3464 4792 6168 8203 9154
1140 3548 4859 6230 8207 9496
1341 3564 4972 6276 8214 9524
1535 3582 4982 6288 8348 9569
1566 3641 5086 6762 8456 9662
1601 3661 5186 6865 8463 9834
1689 3699 5230 6970 8526
1870 3700 5293 6989 8554

**KUIL SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 252614
2nd Prize Rs.7000/- 80180
3rd Prize Rs.3500/-
05103 08851 14786 15261 28962
47053 48656 56103 62508 75996
4th Prize Rs.200/-
0151 1526 1925 3854 5969
7343 7599 7843 9287 9697
5th Prize Rs.100/-
0354 2216 2400 2940 5314
5447 6763 6972 7840 8398
6th Prize Rs.50/-
0072 2097 3997 5074 6760 8194
0182 2108 4111 5182 6944 8233
0237 2151 4163 5202 6950 8549
0307 2162 4175 5354 6958 8558
0317 2345 4193 5481 7039 8679
0348 2436 4268 5501 7070 8759
0380 2856 4323 5746 7112 8782
0586 2994 4395 5830 7140 9126
0765 3132 4399 6048 7181 9187
0923 3217 4710 6107 7255 9304
1073 3245 4767 6158 7259 9364
1077 3247 4904 6223 7281 9436
1238 3328 4916 6353 7315 9441
1613 3646 4935 6423 7396 9683
1776 3657 5028 6508 7611 9687
1841 3662 5040 6627 7625
1972 3927 5056 6641 7645

**ROSA SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 771896
2nd Prize Rs.7000/- 01722
3rd Prize Rs.3500/-
40941 47854 48086 49993 51037
66874 81737 85893 94852 98722
4th Prize Rs.200/-
0887 1446 4215 4629 4777
4807 5161 7288 8076 8181
5th Prize Rs.100/-
0984 1443 2344 4026 4030
4895 6639 6642 7610 9307
6th Prize Rs.50/-
0222 1837 2777 4951 6227 7565
0278 1894 2973 5214 6327 7602
0420 2006 3119 5221 6382 7847
0433 2150 3141 5593 6407 8046
0613 2217 3318 5618 6479 8245
0697 2238 3666 5686 6578 8600
0728 2319 3678 5759 6596 8616
0848 2323 3777 5872 6677 8969
0915 2340 3827 5882 6709 9050
0922 2566 4121 5898 6749 9130
1003 2574 4141 5919 6800 9446
1030 2583 4230 5997 6833 9702
1337 2600 4350 6013 6990 9768
1525 2644 4645 6080 7013 9849
1598 2706 4682 6116 7199 9904
1666 2709 4715 6155 7204
1671 2774 4909 6176 7362

**KUMARAN SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 963752
2nd Prize Rs.7000/- 48293
3rd Prize Rs.3500/-
03784 38733 48429 67286 68933
72300 77388 83253 89083 93562
4th Prize Rs.200/-
0113 2112 2791 4862 5415
7262 7484 8239 9746 9799
5th Prize Rs.100/-
0461 0852 2392 3204 3762
4376 5028 6919 7426 7638
6th Prize Rs.50/-
0084 1886 3993 5793 7320 8794
0212 1919 4019 6006 7352 8822
0214 1997 4048 6159 7398 8875
0242 2158 4257 6324 7429 8970
0425 2322 4358 6404 7558 9172
0448 2382 4536 6406 7581 9189
0471 2412 4918 6444 7773 9190
0633 2429 4952 6516 7786 9247
0890 2475 5052 6587 7848 9450
0999 2679 5125 6674 7860 9551
1169 2723 5160 6699 7898 9562
1212 3003 5164 6898 8132 9666
1245 3186 5248 6925 8153 9832
1304 3701 5272 7067 8212 9880
1547 3708 5547 7107 8356 9922
1713 3935 5598 7290 8601
1862 3971 5763 7318 8623

**VISHNU SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 154523
2nd Prize Rs.7000/- 52641
3rd Prize Rs.3500/-
15589 15646 20803 30042 42255
51789 62029 72032 73696 82812
4th Prize Rs.200/-
0937 2212 2571 2667 4399
4408 5155 7710 8119 9413
5th Prize Rs.100/-
0321 2239 3723 4017 5115
6269 6384 6867 7034 9699
6th Prize Rs.50/-
0423 1956 3454 4322 6314 8554
0459 2045 3480 4404 6329 8597
0747 2077 3522 4505 6434 8868
0853 2105 3556 4531 6452 8919
0875 2341 3583 4544 6599 8953
0904 2383 3612 4599 6629 9046
0950 2491 3626 4844 7019 9067
1082 2520 3695 4983 7241 9104
1132 2822 3699 5307 7390 9127
1206 2884 3851 5532 7568 9151
1235 2890 3905 5574 7897 9341
1294 2947 3989 5623 7899 9536
1346 3076 4105 5819 7953 9683
1383 3136 4155 5980 8132 9844
1429 3336 4164 6026 8230 9932
1432 3341 4231 6027 8303
1786 3373 4244 6044 8500

**DEAR SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 682520
2nd Prize Rs.7000/- 33351
3rd Prize Rs.3500/-
03078 07601 16715 19139 24394
40379 70380 89109 92509 94330
4th Prize Rs.200/-
0830 1033 1650 1880 4634
4759 4965 6322 8513 9193
5th Prize Rs.100/-
0240 0611 3665 6200 6695
7285 7661 7778 9564 9671
6th Prize Rs.50/-
0034 1884 3465 5184 7012 8949
0061 2378 3545 5186 7024 9027
0192 2474 3554 5349 7063 9140
0304 2588 3915 5473 7088 9191
0439 2661 4099 5601 7206 9237
0453 2691 4297 5825 7299 9315
0477 2716 4306 5869 7418 9340
0659 2910 4318 6147 7428 9420
0663 3003 4468 6354 7598 9499
0679 3011 4490 6471 7776 9567
0777 3041 4822 6507 8227 9702
0794 3046 4865 6655 8473 9776
1026 3077 4890 6759 8820 9877
1102 3183 4925 6801 8862 9884
1209 3364 5107 6850 8900 9969
1546 3398 5142 6972 8903
1592 3435 5154 6979 8922

**THANGAM SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 416699
2nd Prize Rs.7000/- 44346
3rd Prize Rs.3500/-
06149 07294 09556 15446 30416
54214 63407 64611 76896 90053
4th Prize Rs.200/-
2251 3522 4050 5030 5071
6734 6840 7647 8301 9074
5th Prize Rs.100/-
3343 3351 5096 6023 6285
7658 7730 8229 9618 9724
6th Prize Rs.50/-
0247 2682 3880 5792 7521 8679
0383 2745 4182 6014 7555 8754
0398 2782 4217 6047 7563 8871
0826 3004 4270 6064 7878 8925
1467 3092 4407 6498 7917 8932
1536 3118 4559 6528 7920 8994
1596 3140 4628 6688 8096 9036
1750 3210 4657 6709 8182 9082
1787 3365 4720 6752 8203 9220
1891 3419 4932 6775 8211 9277
1921 3498 4998 6916 8275 9395
1971 3504 5178 6971 8277 9514
2110 3615 5225 7052 8324 9526
2240 3660 5243 7144 8399 9543
2610 3725 5563 7396 8575 9711
2631 3735 5589 7456 8628
2679 3831 5625 7509 8630

**SWARNALAXMI SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 574957
2nd Prize Rs.7000/- 96700
3rd Prize Rs.3500/-
17422 28230 39570 41617 52556
63463 74370 85426 85899 96222
4th Prize Rs.200/-
0111 0212 0648 3319 4635
6171 7308 7336 8012 9529
5th Prize Rs.100/-
1014 1168 1410 1508 1512
2007 3067 3765 4577 8432
6th Prize Rs.50/-
0161 1489 3314 4770 6501 7988
0468 1517 3522 4960 6543 8041
0563 1522 3546 5023 6583 8050
0678 1548 3610 5222 6704 8092
0727 1637 3635 5278 6814 8154
0737 1906 3762 5328 7007 8418
0757 2212 3804 5662 7172 8614
0820 2261 3972 5742 7187 9029
0961 2371 4022 5832 7293 9233
1004 2377 4038 5853 7431 9484
1093 2406 4222 5981 7486 9592
1133 2543 4248 6014 7528 9680
1158 2696 4360 6073 7684 9906
1278 2716 4408 6088 7703 9939
1306 2824 4415 6174 7748 9948
1430 2835 4555 6277 7790
1458 3215 4733 6448 7909

**LION SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 173746
2nd Prize Rs.7000/- 62366
3rd Prize Rs.3500/-
16397 27299 38490 38780 49382
51492 62257 73310 84575 95493
4th Prize Rs.200/-
0693 2040 2709 2809 2942
3001 3954 5929 7009 9456
5th Prize Rs.100/-
0193 2486 3007 3891 4158
7016 7141 7224 7437 8704
6th Prize Rs.50/-
0105 1681 3352 4753 6217 8082
0138 1764 3361 4870 6273 8083
0196 1795 3494 4961 6432 8256
0252 1796 3691 5021 6440 8355
0272 1855 3839 5140 6796 8357
0309 1997 3856 5187 6931 8388
0673 2236 3889 5234 7019 8406
0769 2244 3960 5239 7040 8422
0774 2517 3975 5259 7117 8437
0816 2568 3978 5344 7157 8654
0854 2625 3987 5418 7325 8745
0917 2772 3992 5495 7383 8767
0932 3053 4101 5563 7392 8915
0952 3152 4114 5845 7409 9087
1279 3219 4208 5963 7911 9812
1401 3289 4514 6073 8020
1596 3329 4614 6192 8059

# జార్ఖండ్ తొలివిడత

>> ముమ్మరంచేసారు. 950 పోలింగ్‌కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించారు. ఈ కేంద్రాల్లో పోలింగ్ సాయంత్రం నాలుగు గంటలకే ముగించారు. మొత్తం 638 మంది అభ్యర్థుల్లో 73 మంది మహిళలున్నారు. జెఎంఎం, ఆర్జేడి, సిపిఐఎంఎల్ కాంగ్రెస్‌పార్టీలతోపాటు బిజెపి, జెడియు, ఎల్జేడీ పాశ్వాన్ పార్టీలు పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఉద్రిక్తకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఉత్తర 24పరగణాలజిల్లా జగత్దాల్ ఏరియాలో గుర్తు తెలీని వ్యక్తులు టిఎంసి నాయకుడిని కాల్చిచంపారు. 12వ నెంబరు వార్డు టిఎంసి మాజీ అధ్యక్షుడుగా పోలీసులు గుర్తించారు. అలాగే భట్‌పోరాలో జరిగిన నాటుబాంబు దాడుల్లో టిఎంసి కార్యకర్త కూడా ఒకరు మరణించారు. టిఎంసి నేత అశోక్‌సాహును టీస్టాల్‌వద్ద నిలుచుని ఉండగా ఆగంతకులు పలురౌండ్లు కాల్పులు జరిపారు. తొలిరెండు బటన్లకు టేపు చుట్టి ఉన్నట్లు బిజెపి అభ్యర్థి దీపక్‌రాయ్ ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ ఉల్లంఘించారని ఆరోపించారు. ఉప ఎన్నికలపరంగా రాజస్థాన్‌లో 64శాతం నమోదయింది. కర్ణాటకలో 70శాతం, బెంగాల్, అస్సాంలలోకూడా 70శాతం పోలింగ్ నమోదయిందని ఎన్నికల సంఘం ప్రకటించింది. సాయంత్రం ఆరు గంటల సమయానికి కేరళలోని వాయనాడుస్థానంలో 64.27శాతంపోలింగ్‌నమోదయింది. గత ఎన్నికల్లో ఇక్కడ 72.92శాతం నమోదయింది. ఇక కాల్‌పెట్ట అసెంబ్లీ నియోజకవర్గంలో 65.01శాతం నమోదయింది. సుల్తాన్ బథేరిలో 62.10శాతం, మననతవాడిలో 63.48, తిరువంబాడిలో 66.5శాతం, ఎర్నాడులో 68.97శాతం, నీలంబూరులో61.46శాతం వండూరులో 64.01శాతంచొప్పున వాయనాడు పార్లమెంటు నియోజకవర్గంలో పోలింగ్‌నమోదయిందని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఇక మధ్యప్రదేశ్‌లోని రెండు నియోజక్వర్గాల్లో శివరాజ్‌సింగ్‌చౌహాన్ నియోజకవర్గంబుద్నిలో 72.37శాతం నమోదుకాగా విజయ్‌పూర్ నియోజకవర్గంలో 75.27శాతం నమోదయిందని మధ్యప్రదేశ్ అధికారులు వెల్లడించారు. ఇక ఛత్తీస్‌ఘర్‌లో అయితే రాయ్‌పూర్ పోలింగ్‌లో సాయంత్రం ఐదుగంటల సమయానికి 46.43శాతం మాత్రమే నమోదయింది. రాజస్థాన్‌లోని ఆరు నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్‌లోసగటున 65శాతం నమోదయింది.

# అల్లంతదూరంలోనే 'గోవిందుడు'!

>> వెల్లడించారు.

**అల్లంతదూరంనుండే భక్తులకు అనుమతి:**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు తమకు ఏదేని కష్టం వచ్చినా...ఆపద కలిగినా వెంటనే కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మొక్కుకుని ముడుపు కడతారు. తమకు తోచిన రీతిలో మొక్కులు చెల్లించుకుంటామని వేడుకుంటారు. ఆపదనుండి రక్షించి భక్తులకు ఊరటకలుగుతుంది. అంతటి మహిమాన్వితమైన ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రతి భక్తుడు 'ఆపదమొక్కులవాడ అనాథరక్షకా...వడ్డీకాసులవాడా గోవిందా' అంటూ రోడ్డుమార్గాన,కాలినడకన తిరుమల కొండకు చేరుకుంటున్నారు. ఈ సంఖ్య రోజురోజుకూ అనూహ్యంగా రెట్టింపవుతోంది. దశాబ్ధకాలం క్రిందట రోజుకు 50వేలనుండి 60వేలమంది వరకువచ్చే భక్తులసంఖ్య ఇటీవల కాలంలో లక్షకు చేరింది. సరాసరి రోజువారీగా 80వేలమంది వరకు మాత్రమే దేవుని దర్శనం మహాలఘులోనే చేసుకునేలా చూస్తున్నారు. అయితే ఈ సంఖ్యను మరింత పెంచి రోజుకు 90వేలమందిపైచిలుకు నుండి లక్షమంది వరకు భక్తులకు దర్శనం చేయించాలనే ఆలోచనఉంది. ఇదే విషయాన్ని ప్రస్తుత ఛైర్మన్ బిఆర్‌నాయుడు కూడా అధికారులతో చర్చించారు. ఆనందనిలయంలో ఎక్కడో కులశేఖరపడి సమీపంలో విశేష ఆభరాణాలతో అలంకృతుడై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళ విగ్రహరూపాన్ని దగ్గరగా దర్శించుకోవాలని ప్రతి భక్తుడు ఉవ్విళ్లూరుతుంటారు. అయితే ఈ అవకాశం ప్రస్తుతం విఐపి బ్రేక్ దర్శనాలు భక్తులకు, శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల భక్తులకు మాత్రమే వీలుపడుతుంది. ఆర్జితసేవలు, ఆన్‌లైన్ దర్శనాలు, టైమ్‌స్లాట్‌సర్వదర్శనం, దివ్యదర్శనం ఇలా రకరకాల దర్శనాల భక్తులు కిలోమీటర్ల క్యూలైన్లలో గంటల తరబడి పడిగాపులు కాచి వస్తున్నా కేవలం ఆలయంలోపల జయవిజయుల వరకే అనుమతించి అల్లంతదూరంనుండే ఇష్టదైవాన్ని దర్శించుకునేలా చేస్తున్నారు. దీనివల్ల చిన్నపిల్లలు, వృద్ధులు మరింత అసహనం, అసంతృప్తి వ్యక్తం చేస్తున్న సందర్భాలు అనేకం. తమను కులశేఖరపడివరకుగానీ, వీలుకాకుంటే రాములవారిమేడవరకు గానీ అనుమతించాలని విజ్ఞప్తులు చేస్తుంటారు. ఇవన్నీ అధికారులు మాత్రం పెరుగుతున్న భక్తుల రద్దీతో కొన్ని నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి ఉంది.

**నూతన బోర్డు నిర్ణయాలపైనే ఆశలు!:**

ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆదాయం పూర్తిగా తిరుమలకు వస్తున్న భక్తులు కానుకలుగా సమర్పిస్తున్న హుండీ ఆదాయంపైనే ఆధారపడుతుంది. ఇందుకు అనుగుణంగానే ఏటా వార్షిక బడ్జెట్‌ను కూడా టిటిడి అధికారులు రూపొందిస్తారు. ఈ ఏడాది 5,100కోట్ల రూపాయలుపైమాటనేగా బడ్జెట్‌ను రూపొందించారు. ఇందులో భక్తులు తమ మొక్కుబడులు కానుకల రూపంలో ఆదాయం సరాసరి 1,500కోట్లరూపాయలుపైగానే చేకూరుతుందని అంచనా. ఇక ప్రసాదాలు,ఇతరత్రా ఆదాయం కూడా భారీగానే చేకూరుతుంది. ప్రతినెలా 23లక్షల మంది వరకు భక్తులు దర్శనం చేసుకుంటున్నారు. మరీ భక్తులకోసం తీసుకోనున్న నిర్ణయాలు కొంతవరకు సంతోషం కలిగించేలా ఉంటాయనేది అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆలయ పవిత్రతను కాపాడుతూ భక్తులకు ఆనందమైన దర్శనం కల్పించడంపై ప్రణాళికలు ఎలా ఉంటాయనేది చూడాల్సిందే.

# జీతాలనుంచివసూలు

>> ఇవ్వాలని, తమకుతాము అక్రమనిర్మాణాలు కూల్చివేసుకునే అవకాశం ఇవ్వాలని, కూల్చివేతలను తప్పనిసరిగా విడియోగ్రఫీచేయాలని, ఈనిబంధనలు ఉల్లంఘిస్తే కోర్టుధిక్కారంగా భావిస్తామని, కూల్చివేస్తే ఆకార్యక్రమంలో పాల్గొన్న అధికారుల జీతాలనుంచి జరిమానాలు అందుకు పరిహారం వసూలుచేస్తామని న్యాయమూర్తులు స్పష్టంచేసారు. కూల్చివేత ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘించినట్లురుజువు అయితే ఆ ఆస్తిపునరుద్ధరణకు అయ్యే మొత్తం పరిహారాన్ని అధికారుల జీతంనుంచి వసూలుచేయాలని కూడా సుప్రీంబెంచ్ స్పష్టంచేసింది.

## వారం - వర్జ్యం

తేది : 14-11-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
త్రయోదశి ఉ.9.44
అశ్విని రా.12.32
వర్జ్యం : రా.8.59-10.24
దు.ఉ.10.07-10.52, 2) మ.2.39-3.24
శుభసమయం: ఉ.7.50-8.15, సా.6.00-7.00
రాహుకాలం – మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** సంతానానికి నూతన అవకాశాలు పొందుతారు. తండ్రి నుండి కీలక సమాచారం అందుతుంది.

**వృషభం:**కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. అకారణంగా వివాదాలు ఏర్పడతాయి.

**మిథునం:** రుణబాధలు ఎక్కువై చికాకులు పెడతాయి. వాహనాలు, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదు.

**కర్కాటకం:**ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆరోగ్యసమస్యల నుండి బయటపడతారు.

**సింహం:**స్థిరాస్తి వివాదాలు సోదరుల సాయంతో పరిష్కరించుకొంటారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**కన్య :** దూరప్రాంతాలనుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. ప్రముఖులతో పరిచయాలు.

**తుల :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన వస్తు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు:** కీలక నిర్ణయాలలో జాప్యం జరుగుతుంది. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మకరం:**మీ మాటకు తిరుగుఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు.

**కుంభం:** సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**మీనం :** సిరిసంపదలు అనుకూలిస్తాయి. రాజకీయ, పారిశ్రామిక రంగాలవారికి ప్రోత్సాహకరంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నూతన టిటిడి బోర్డు ప్రాధాన్యతలపైనే భక్తుల్లో ఆసక్తి !

## -18న తిరుమలలో తొలిసమావేశం



**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడిచిత్తూరుజిల్లా వాసిగా....ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ప్రియభక్తుడైన నూతన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు నేతృత్వంలో తొలిసమావేశం 18వతేదీ సోమవారం జరగనుంది. ఈ తొలిసమావేశంలో సామాన్యభక్తులకు సౌకర్యాలు, దర్శనం మరింత సులభతరం చేసే ప్రాధాన్యత అంశాలపై చర్చ ఉంటుందనేది భక్తుల్లో జోరుగా సాగుతున్న చర్చ. ఇదే విషయంపై టిటిడి వర్గాల్లోనూ ఆసక్తికరంగా మారింది. అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల మూడునామాల స్వామి దర్శనానికి ఇప్పుడు లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. సాధారణరోజుల్లోనే ఈ సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఇక వారాంతం ,ప్రత్యేక పర్వదినాల్లో అంతకంతకూ భక్తుల సంఖ్య రెట్టింపవుతుంది. ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రోజుకు 25వేల వరకు జారీచేస్తుండగా తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు 25వేలు, కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు 15వేలు, ఇదేగాక అన్ని ఆర్జితసేవలు కలిపి మరో 5వేలమంది వరకు భక్తులు తిరుమలేశుని దర్శనం చేసుకుంటున్నారు. ఇక సామాన్యభక్తులు ఎలాంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లులేని వాళ్ళు 30వేలమంది వరకు నేరుగా తిరుమలకు చేరుకుని వైకుంతమ్ 2 క్యాకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో నిరీక్షిస్తుంటారు. ఇప్పుడు పెరిగిన భక్తుల సంఖ్యకు తగ్గట్లు ఏడుకొండలస్వామి దర్శనం సులభతరం చేయాలనేది ప్రస్తుత తాజా కొలువుదీరిన ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మదిలోని ఆశయం. ఇప్పటికే ఆయన తనదైన శైలిలో ప్రమాణస్వీకారం తొలిరోజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సామాన్యభక్తులు గంటల తరబడి వేచివుండటమేగాక ఆలయంలోనికి చేరుకుంటే క్షణకాలంపాటు దర్శనంతో అసహనం చెందుతున్నారని, ఈ దర్శనం కనీసం 20సెకండ్ల నుండి 30సెకండ్లవరకు అయితే మహాలఘువిదానంలో సామాన్యభక్తుడు కొంత సంతృప్తి చెందుతారని అభిప్రాయం వెల్లడించారు. దేవుడ్ని మనసునిండా దర్శనం చేసుకోకుండా వెళ్తున్న భక్తులు అసంతృప్తి చెందకూడదని ఆయన తన భావాన్ని వెల్లడించారు. విఐపి దర్శనాలను గంటన్నరలోపే ఉండేలా చూస్తామని అన్నారు. మరీ సామాన్యభక్తుల దర్శనాలపై 18వతేదీ తొలిసమావేశంలోనే కీలకంగా చర్చించి మంచి విషయం వెల్లడిస్తారనేది సామాన్యభక్తులు ఆసక్తిగా ఉన్నారు. జీవితంలో ఒకసారైనా టిటిడి బోర్డు ఛైర్మన్‌గా సేవచేయాలనే రెండు దశాబ్ధాల కోరిక ఇప్పుడు నెరవేరిందని, సామాన్యభక్తుల సేవకే ప్రాధాన్యతనిస్తానని,దేవుని డబ్బు రూపాయి కూడా వాడుకోనని ఆయన ఇప్పటికే వెల్లడించిన విషయం విదితమే. మరీ రానున్న రోజుల్లో తిరుమలలో ఎలాంటి మార్పులు తీసుకువస్తారనేది మాత్రం భక్తులు చర్చించుకుంటున్నారు. ఇంకా డిసెంబర్ 31వతేదీ అర్ధరాత్రి 2025 నూతన ఆంగ్లసంవత్సరం ఆరంభం దర్శనాలు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. గత ఐదేళ్ళ టిటిడి ధర్మకర్తలమండలిలో కల్తీనెయ్యిఘటన, ఇంజనీరింగ్ నిధులు పక్కదారిపట్టించడం, దుబారా చేయడం వంటి వాటిపై ప్రభుత్వ విజిలెన్స్ సోదాలు, విచారణ, నివేదికల ఆధారంగా దృష్టి సారించి చర్చించే అవకాశం ఉంది.

## ఆపదమొక్కుల వాడి చెంత ఆప్ అధినేత కేజ్రీవాల్

**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సుదీర్ఘ విరామం తరువాత తొలిసారిగా బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం పద్మావతి విశ్రాంతి గృహం చేరుకున్న కేజ్రీవాల్‌కు టిటిడి రిసెప్షన్ ఓఎస్‌డి సత్రానాయక్ పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. గురువారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ కేజ్రీవాల్ తిరుమలకు రాలేదు. అయితే ఇప్పుడు ఆయన శ్రీవారి దర్శనార్థం రావడంతో కొంత ప్రత్యేకత సంతరించుకుంది.



కంగుంది గ్రామంలో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్

# కుప్పంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యం

- కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్

- ఘనంగా మొదలైన ప్రజాదర్బార్

- సమస్యలపై ఏకరువు పెట్టిన జనం!

**కుప్పం, నవంబర్ 13 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలో పేదరికం లేకుండా చేయడమే తమ లక్ష్యమని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. బుధవారం కంగుంది గ్రామంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ప్రజాదర్బార్ కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పిడి వికాస్ మర్మత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను నేరుగా కలసి వారి సమస్యలు అడిగి తెలుసుకుని గ్రామంలో క్షేత్రస్థాయిలో సమస్యలు చూసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమంను మన పంచాయతీ వద్దకే మన ప్రభుత్వం నినాదంతో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి ప్రజలు నేరుగా తమ సమస్యలు తెలియజేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. డిసెంబర్ 2025నాటికి నియోజకవర్గంలోని 89 పంచాయతీల్లోను ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ది కలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ యువ ఐఎఎస్ అధికారి అయిన ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ గ్రామీణస్థాయిలోనే సమస్యల పరిష్కారంకు చర్యలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో గ్రామాల అభివృద్ధికి గ్రామ వికాస పత్రాలు రూపొందించామని వాటి ద్వారా గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా ప్రజలు మంచినీటి సమస్య, రేషన్ కార్డులు, రెవెన్యూ సమస్యలపై ఏకరువు పెట్టారు. 117 వినతిపత్రాలు అందించారు. వీటి పరిష్కారానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కంగుంది దుర్గంను పరిశీలించారు. కార్యక్రమంలో కుప్పం ఆర్డీఒ శ్రీనివాసులు రాజు, తహశీల్దార్ చిట్టిబాబు, ఎంపిడిఒ సాయిలహరి, తెదేపా రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, రాజశేఖర్, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, సర్పంచ్ ధనశేఖర్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, నేతలు విసి మంజునాథ్,దివాకర్, తిరుపతి, మునాఫ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## వేకువ జామునే ఆగమోక్తంగా ఉగ్ర శ్రీనివాసమూర్తి ఊరేగింపు



**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం కైశికద్వాదశి పర్వ దినాన బుధవారం వేకువజామున ఆనంద నిలయంలో పంచబేరాలలో ఒకరైన ఉగ్రశ్రీనివాసమూర్తి, శ్రీదేవిభూదేవులతో కలసి ఆలయం వెలుపకు వచ్చారు. కైశికద్వాదశి పర్వదినంరోజు మాత్రమే సన్నిధిలో ఉండే ఈ ఉత్సవమూర్తులను ఆలయం వెలుపలకు తీసుకువచ్చి సాంప్రదాయంగా కైంకర్యాలు పూర్తిచేశారు. అనంతరం స్వామిఅమ్మవార్లను పల్లకీలో ఆలయ మాఢవీధుల్లో ఊరేగించారు. ఏడాదిలో ఒకరోజు మాత్రమే సూర్యోదయానికి ముందే స్వామివారి ఊరేగింపు జరుగుతుంది. ఆలయం వెలుపల నుండి మాఢవీధుల్లో ఊరేగింపుగా వచ్చిన ఉగ్రశ్రీనివాసమూర్తికి భక్తులు కర్పూర హారతులిచ్చి గోవిందనామస్మరణలతో వేడుకున్నారు. అనంతరం ఉదయం ఆలయంలో బంగారువాకిలిలో ఉత్సవమూర్తులు ఉగ్రశ్రీనివాసమూర్తి, అమ్మవార్లను వేంచేపు చేసి అర్చకులు పురాణపఠనంతో కైశికద్వాదశి ఆస్థానం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నజీయర్‌స్వామి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, సివిఎస్ఒ శ్రీధర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయపేష్కార్‌రామకృష్ణ, అర్చకులు,విజిఒలుఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర పాల్గొన్నారు.


## సౌకర్యవంతంగా నూతన కౌంటర్లు

- టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,నవంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని డబ్బున్న భక్తులు మరింత దగ్గరగా దేవదేవుడి దర్శనం చేసుకునేందుకు వెసలు బాటు కల్పిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం అమలుచేస్తున్న శ్రీవాణిట్రస్ట్ బ్రేక్ టిక్కెట్లను భక్తులు మరింతసులభంగా అందుకునే సౌకర్యం కల్పించారు. ఇదివరకు భక్తులు ఆఫ్‌లైన్‌లో ఈ టిక్కెట్లు ప్రతిరోజూ అందుకునేందుకు గోక ులం విశ్రాంతి భవనంలోని అదనపు ఇఒ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ల వద్దకు చేరుకోవడానికి అసౌకర్యంగా ఉండేది వర్షం వస్తే భక్తులు తడుస్తూ రావాల్సి వస్తోంది. దీన్ని గమనించిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి గోకులం విశ్రాంతి బవనం ఆవరణలోని సమావేశమందిరం వెనుకవైపు ప్రత్యేక విశాలభవనాన్ని నిర్మించారు. ఇందులో శ్రీవాణి దర్శన టిక్కెట్లు జారీచేసేందుకు ఐదు నూతన కౌంటర్లను బుధవారం ఉదయం అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ప్రారంభించారు. ఇక్కడ ప్రతిరోజూ 900 శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్నారు. నూతన కౌంటర్లు ప్రారంభంతో భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిక్కెట్లు పొందవచ్చని ఆయన తెలిపారు. ఇదివరకు ఒక్కోటిక్కెట్ కేటాయింపుకు నాలుగునిమిషాలు సమయంపట్టేదని, ఇకపై నిమిషంలోనే ఒక్కోటిక్కెట్ జారీచేయడం జరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, విజిఒ సురేంద్ర, ఎఇఒ కృష్ణయ్య, అదనపు ఇఒ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అదనపు ఇఒనే టిక్కెట్ జారీచేశారు.

## తిరుమలలో భారీ వర్షం



**తిరుమల,నవంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో మంగళవారం అర్ధరాత్రి నుండి తిరుమలలో భారీ వర్షం కురిసింది. గత రెండురోజులుగా చిరుజల్లులు కురిసినా మంగళవారం రాత్రి నుండి బుధవారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. ఆలయం ముందుభాగం పూర్తిగా జలమయంగా మారింది. బుధవారం వేకువజామున జరిగిన ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపులో కూడా వర్షం కురవడం విశేషం. బలమైన చలిగాలులు వీస్తున్నాయి.

# తిరుపతి ఐఐటి నుంచి లాంకో ఫ్యాక్టరీ వరకు 60అడుగుల రోడ్డు

## రెండు సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు కలెక్టర్ పరిశీలన



సబ్‌స్టేషన్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వరన్ తదితరులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడులో ఏర్పాటు చేసిన ఐఐటి విద్యాసంస్థల నుంచి భారీ పరిశ్రమ లాంకో వరకు 60అడుగుల రోడ్డును నిర్మించుటకు బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ పరిశీలించారు. శ్రీకాళహస్తిలో కేంద్ర విద్యాసంస్థలు,భారీ పరిశ్రమలు వస్తున్నాయి. వీటికి మంచినీటి సరఫరా అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందిం చుటకు ప్రభుత్వం ఆదేశిం చింది. దాంతో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ ఇతర శాఖల అధికారులతో పరుగులు తీస్తున్నారు. ఏర్పేడు మండల కేంద్రం నుంచి వెంకటగిరి రోడ్డు నుంచి మరో రోడ్డు శ్రీకాళహస్తి-తిరుపతి జాతీయ రహదారి సమీ పంలోని లాంకో ఫ్యాక్టరీ వరకు సుమారు 60అడుగుల రోడ్డును నిర్మించుటకు పరిశీ లించారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే ఐఐటికి సుమారు 10కిలో మీటర్ల ప్రయాణం దారి తగ్గిపోతుంది. ఐఐటి నుంచి లాంకో ఫ్యాక్టరీ వరకు ఒక ప్రతిపాదన, చిందేపల్లి నుంచి రాచగున్నేరి వరకు మరో ప్రతిపాదన తయారు చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు.

**రెండు సబ్‌స్టేషన్లు ఏర్పాటు:** క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ వెంకటేశ్వరన్ మీడియాతో మాట్లాడుతూ లాంకో ఫ్యాక్టరీ వారు ప్రభుత్వానికి విన్నవిస్తూ వెంకటగిరి రోడ్డు నుంచి లాంకో ఫ్యాక్టరీ వరకు 60అడుగుల వెడల్పు రోడ్డును ఏర్పాటు చేయాలని కోరినట్లు వివరించారు. ఈ మేరకు పరిశీలించామన్నారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు రోడ్డు ఏర్పాటుకు భూమిని కేటాయించాలని ట్రాన్స్‌కో కోరినట్లు వివరించారు. అందుకు వివిధ శాఖల అధికారులతో పరిశీలించామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు చేయుటకు అవరసరమైన భూమిని పరిశీలించామన్నారు. చిందేపల్లి నుంచి లాంకో వరకు ఉన్న రోడ్డు సక్రమంగా లేదని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రాత్రి వేళల్లో వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బంది ఉందని రైతులు జిల్లా క లెక్టర్‌కు వివరించారు. అయితే విద్యుత్‌శాఖ వారు ఇక్కడ దారి వెంబడి విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాచగున్నేరి వద్ద ఎస్‌ఇ,డిఇ,ఏఇలతో కలసి రాచగున్నేరి వద్ద ఉన్న 400-200-132 కెవి సబ్‌స్టేషన్‌ను పరిశీలించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ పరిశీలనల్లో ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్‌ఇ శ్రీనివాసులురావ్, లాంకోఫ్యాక్టరీ ఎక్టార్ దొరైరాజ్, ఏర్పేడు తహశీల్దార్ భార్గవి,పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, విద్యుత్ శాఖ ఎడి డిఇలు,ఎఇలు పాల్గొన్నారు.

## సజ్జల భార్గవ్‌రెడ్డి టీం డైరెక్షన్‌లోనే సోషల్ మీడియాలో పోస్టులు

- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**సచివాలయం,నవంబర్ 13,ప్రభాతవార్త :** గత ఐదేళ్ళపాటు ఇలాంటి వారంతా ఏపి డిజిటల్ కార్పొరేషన్‌లో ఉద్యోగులుగా చెలామణి అయ్యారు.ఐ డ్రీమ్ యూట్యూబ్ ఛానల్‌కు చెందిన వాసుదేవరెడ్డిని దీనికి ఛైర్మన్ చేసి రూ.3.50లక్షల జీతంగా ప్రభుత్వ సొమ్మును చెల్లించారు.సోషల్ మీడియాలో పనిచేసిన 12మందికి దీని నుంచే జీతాలు ఇచా ్చరు. వీరంతా చంద్రబాబు, పవన్, లోకేష్. విజ యమ్మ, షర్మిల,సునీతలపై వ్యక్తిత్వ హనన పోస్టులు చేశారు.ఇలా చేయాలని రాజ్యాంగంలో ఎక్కడైనా ఉందా? కేంద్ర ఎన్నికల కమీషన్ ఇలా చేయొచ్చా అని ఎక్కడైనా చెప్పిందా?ఇంత దారుణానికి పాల్పడిన గత ప్రభుత్వ రాజకీయ పార్టీ గుర్తింపు రద్దుచేయాలని కేంద్ర ఎన్నికల కమీషన్‌ను కోరుతున్నాను.ఏపి సైబర్ నెట్‌లో కూడా 600మంది పనిచేశారని చెబు తున్నారు.అసలు వీళ్ళంతా ఎక్కడ పని చేశారు.ఎక్కడ అటెండెన్స్ వేశారో చెప్పాలి.నేను దీనిపై లీగల్ అడ్వైజ్ కూడా తీసుకుంటున్నాను. దీనిపై కేంద్ర ఎన్నికల కమీషన్ కు పిటిషన్ కూడా వేయబోతున్నాను.తన ఐడితో సజ్జల భార్గవ్ పోస్టులు చేశాడని వర్రా రవీందర్‌రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడు.ఇప్పటికే దీనిపై విచారణ జరుగుతోంది.ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేసే నాయకుడు చంద్రబాబు కాదు...తప్పుచేసినవారిపై చట్టబద్దంగా, న్యాయబద్దంగా చర్యలు తీసుకోవడం జరుగు తుంది. గత ఐదేళ్ళలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. తప్పుచేసిన గత ప్రభుత్వ ఎంపిలు,మంత్రులు,ఎమ్మెల్యేలపై ఖచ్చితంగా చర్యలు ఉంటాయి.గత ప్రభుత్వ శాఖను ప్రక్షాళన చేయడం జరుగుతుంది,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సమాధానాలు బాధ కలిగించాయి.

## రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి పదవికి ఉండి శాసన సభ్యుడు రఘురామ కృష్ణరాజు పేరు ప్రతిపాదిస్తూ నామినేషన్లు



రఘురామ కృష్ణంరాజు తరపున ఉపసభాపతి పదవికి నామినేషన్లు దాఖలు చేస్తున్న దృశ్యం

**విజయవాడ,, నవంబరు 13,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి పదవికి ఉండి శాసన సభ్యులు కనుమూరు రఘురామ కృష్ణంరాజు పేరును ప్రతిపాదిస్తూ బుధవారం మూడు నామినేషన్ దాఖలు అయ్యాయి. ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఉప సభాపతి పదవికి వీరి పేరు ఖరారు కావడంతో ఎన్డీఏ కూటమి మూడు పార్టీలకు చెందిన పలువురు మంత్రుల నేతృత్వంలో శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర కు ఆయన తరపున నామినేషన్ పత్రాలను అందజేశారు. శాసన సభ్యులు కనుమూరు రఘురామ కృష్ణంరాజు పేరుని ప్రతిపాదిస్తూ ఎన్డీఏ కూటమిలోని మూడు పార్టీల తరుపున మూడు నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. టి.డి.పి. తరపున రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్, జనసేన తరపున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ మరియు బి.జె.పి. తరపున శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు వేరు వేరుగా సంతకాలు పెట్టి ఉప సభాపతి పదవికి ఉండి శాసన సభ్యులు కనుమూరు రఘురామ కృష్ణంరాజు పేరును ప్రతిపాదిస్తూ మూడు సెట్ల నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. ఉప సభాపతి పదవికి నేటి ఉదయం జారీచేసిన నోటిఫికేషన్ లో నేటి ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల్లోపు నామినేషన్ పత్రాలు దాఖలు చేయాలనే నిబంధల మేరకు సాయంత్రం 4.30 గంటల సమయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం జరిగింది. నేటి సాయంత్రం 5.00 గంటల కల్లా నామినేషన్లు దాఖలు చేసే గడువు ముగియడంతో, ఎవరూ ఈ పదవికి నామినేషన్ దాఖలు చేయలేదు.

## జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఆర్చరీలో ఎపికి బంగారు పతకాలు




జాతీయస్థాయి ఆర్చరీ పోటీలు ఓవరాల్ చాంఫియన్స్‌గా నిలిచిన బాలికలు

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఆర్చర్థీ లో ఆంధ్రప్రదేశ్ కు బంగారు పతకాలు బాలికల విభాగం లో ఆంధ్రప్రదేశ్ ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను గెలుచుకుంది.ఇందుకు కారణమైన విజేతలను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామ్ రాజు అభినందించారు. జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఆర్చర్థీలో ఆంధ్రప్రదేశ్ అండర్ - 17 బాలురు మరియు బాలికల విభాగంలో బంగారు పతకాలు సాధించినట్లు రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ జి.భానుమూర్తి రాజు గారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న 68వ జాతీయ స్కూల్ గేమ్స్ ఈ నెల 11 నుండి 12 వరకు గుజరాత్ రాష్ట్రం"నడియాడ్"లో జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను మరియు టీం కోచ్, మేనేజర్లను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ విజయ్ రామ రాజు ,తిలీ , గారు, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఆర్చర్థీ కాంపౌండ్ రౌండ్ బాలికల టీం విభాగం లో బంగారు పతక విజేతలు: 1) మాదల సూర్య హంసిని, 11 వ తరగతి భారతీయ విద్యా భవన్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా. 2) కర్రి సుష్మిత, వెస్ట్ బెర్రీ హై స్కూల్, 12 వ తరగతి పెదఅమిరమం, కాళ్ళ మండలం,పశ్చిమ గోదావరి జిల్లా. 3) రిషి కీర్తన కామినేని, 10 వ తరగతి నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరెన్సీ నగర్ విజయవాడ. 4) స్ఫూర్తి వేగేసిన, 10 వ తరగతి వెస్ట్ బెర్రీ హై స్కూల్, 12 వ తరగతి పెదఅమిరమం, కాళ్ళ మండలం ,పశ్చిమ గోదావరి జిల్లా.ఆర్చర్థీ కాంపౌండ్ రౌండ్ బాలికల 1 వ మరియు 2 వ 50 మీటర్లు విభాగం మరియు వ్యక్తిగత ఓవరాల్ విభాగం లో బంగారు పతక విజేత: మాదల సూర్య హంసిని, 11 వ తరగతి భారతీయ విద్యా భవన్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రం, భీమవరం పశ్చిమగోదావరి జిల్లా. ఆర్చర్థీ రికర్వ్ రౌండ్ బాలుర 2వ 60 మీటర్లు విభాగం మరియు ఓవరాల్ వ్యక్తిగత విభాగం లో బంగారు పతక విజేతగా కోదండపాణి ధర్మేష్ జత్య , 11 వ తరగతి డాక్టర్ సి ఆర్ ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కాలేజ్ సైదాపురం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా నిలిచారు.

## నేటి నుంచి శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 13,ప్రభాతవార్త** కేరళలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి పుణ్యక్షేత్రాన్ని సందర్శనార్థం వెళ్లే భక్తాదుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి కొట్టయాం వెళ్లే నెంబర్ 07133ప్రత్యేక రైలు ఈ నెల 14,21,28వ తేదీల్లో ప్రతి గురువారం మధ్యాహ్నం 3.40గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరి శుక్రవారం సాయంత్రం 6.50గంటలకు కొట్టాయాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయాం నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07134ప్రత్యేక రైలు ఈ నెల 15,22,29వ తేదీల్లో శుక్రవారం రాత్రి 8.30గంటలకు కొట్టయాం నుండి బయలుదేరి శనివారం రాత్రి 11.40గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. మార్గమద్యలో ఈ రైళ్లు జడ్చర్ల,షాద్‌నగర్, మహబూబ్‌నగర్,వనపర్తి రోడ్,గద్వాల,

కర్నూలు,డోన్, గుత్తి,తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట,రేణిగుంట, కాట్పాడి,జోలార్,పేట్,సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూర్, పొదనూరు,పాల్ఘాట్,త్రిశూర్,అలువ, ఎర్నాకులం స్టేషన్లలో నిలుస్తాయి.

## ఎపి సహా తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే మరికొన్ని రైళ్లకు అదనపు బోగీలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 13,ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి న్యూఢిల్లీ వెళ్లే నెంబర్ 20805 ఆంధ్రప్రదేశ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 15 నుంచి 30వరకు,న్యూఢిల్లీ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20806 ఆంధ్రప్రదేశ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 17నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు అదనంగా మరో సెకెండ్ ఏసి బోగీ నుంచి ఏర్పాటు చేశారు. భువనేశ్వర్ నుంచి

బెంగళూరు వెళ్లే నెంబర్ 18463 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు నేటి నుంచి(ఈ నెల 14నుంచి) 21వ తేదీ వరకు బెంగళూరు నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 18646ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 15 నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు అదనంగా మరో రెండు ఏసి 3వ తరగతి బోగీలను ఏర్పాటు చేశామన్నారు.

వార్త

నైతిక విలువలు దిగజార్చడంలో డబ్బుకు మించినది మరొకటి లేదు.

-ఆల్బర్ట్ కామూ

# అమలుకు నోచుకోని చట్టాలెందుకు?

'బర్లి ఒర్లి వారుపోతారు, వండుక తిని మనం పోదాం' అన్నట్టుగా బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలనకు చట్టాల మీద చట్టాలు తెస్తున్న కఠిన శిక్షలుతప్పవని ప్రకటనలు, హెచ్చరికలు చేస్తున్నా అవేమీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నాయి. ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన లక్షలాది మంది బాలల జీవితాలుకళ్లముందు బుగ్గిపాలవుతున్నాయి. పాలకుల మాటలు నీటిమూటలు అవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి పకడ్బందీగా సరికొత్త చట్టాన్ని తీసుకొచ్చామని నేతలు చెప్పుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒకమార్గంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా యేళ్ల తరబడి మగ్గుతున్న బాలకార్మికులను ఆ కూపం నుంచి బయటకు తీసుకువచ్చి వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నాయి. ఇది అధికారులందరికి తెలిసిన సత్యమే అయినా ప్రభుత్వాన్ని నమ్మించేందుకు కాగితాల మీద ఏవేవో రాసుకొని కాలం గడుపుతున్నారు. అందుకే చట్టాలు, శిక్షలు కాగితాలకే పరిమితం కావడంతో బాలకార్మిక వ్యవస్థ నిరాటంకంగా కొనసాగుతున్నది. మొన్న కరోనా విజృంభణ సమయంలో ఈ వ్యవస్థ ఏస్థాయిలో విస్తరించి ఉందో బయటపడింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు అలాగే ఆనాడు రాష్ట్రపతులందరూ బాలల పట్ల అత్యంత ప్రేమాదరణలు చూపినవారే. ఈ బాలలే భావి భారత పౌరులని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారే. ఆ దిశలో ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించారు. అంతెందుకు రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పధ్నాలుగు సంవత్సరాల వయసు లోపుగల పిల్లలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలకు వయసుకు మించిన భారం అప్పగించకూడదని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు గనుల వంటి ప్రదేశాల్లో బాలలను నియమించరాదని మరో చట్టాన్ని తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాల్లో చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోవడంతో బాలకార్మిక వ్యవస్థలో మార్పులు రాకపోగా మరింత పెరుగుతుండడంతో 1986లో పద మూడు వృత్తులకు సంబంధించి యాభైఏడు రకాల పనులను చిన్న పిల్లలతో చేయించకూడదని మరో చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టానికి విరుద్ధంగా బాలకార్మికులను పనిలోపెట్టుకుంటే అలాంటి వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ఆశించిన ఫలితాలు చేకూరలేదు. 1994లో ఈ విషయంపై ఆందోళన చెందిన కేంద్రప్రభుత్వం పటిష్టమైన చర్యలకు ఆదేశించింది. రెండువేల నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని ప్రకటించారు. అవి కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. రోజురోజుకు పెరిగిపోతున్న బాలకార్మికుల సంఖ్యను, పరిస్థితులను చూసి ఆందోళన చెందిన దేశ అత్యున్నత న్యాయస్థానం కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించింది. దీంతో కేంద్రప్రభుత్వం ఉన్న చట్టాలతో బాలకార్మికుల నిషేధాన్ని అమలుచేయడం సాధ్యంకాదని భావించి మరో కొత్తచట్టానికి రూపకల్పన చేశారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేస్తున్న లక్షలాది మంది బాలకార్మికుల భవిష్యత్‌కు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాలనే దిశగా నడుం బిగించింది. ఈ చట్టప్రకారం ఇళ్లల్లోనో, హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లు తదితర చోట్ల పనిచేసే బాలలందరికి విముక్తి కలిగించి ప్రత్యామ్నాయం చూపించాలని నిర్దేశించారు. ఇందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చట్టవిరుద్ధంగా బాలలను పనిలో నియమించుకున్నవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతోపాటు జైలు శిక్ష కూడా విధించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు.అయితే క్షేత్రస్థాయిలో అవసరం మేరకు సిబ్బంది లేకపోవడంతో ఆశించిన ఫలితాలు చేకూరలేదు. కొన్ని ప్రాంతాల్లో వెట్టి చాకిరిలో మగ్గిపోతున్న బాలకార్మికులను బయటకు తీసుకువచ్చినా ప్రత్యామ్నాయం చూపడంలో విఫలం కావడంతో తిరిగి వారు పాతబాటవైపే మొగ్గుచూపారు. చట్టాలు తేవడంతోనే ప్రయోజనం చేకూరదు. వాటిని త్రికరణ శుద్ధిగా అమలు చేసే సిబ్బంది అవసరం. అన్నిటికంటే ముఖ్యంగా ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు అంతటి లేత వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్న బిడ్డలను పదిరాళ్ల కోసం పరాయి పంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితే అన్నది నగ్నసత్యం. తల్లిదండ్రులకు దూరమై, వారి ప్రేమ, వాత్సల్యాలకోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో మాటల్లో వర్ణించలేం.అటు తల్లిదండ్రులకు, ఇటు తమకు ఇష్టం లేని వ్యవస్థలోకి పిల్లలు బలవంతంగా ప్రవేశిస్తున్నారు. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దరిద్రమే ఏకైకకారణం. ఆ కోణాల్లో ఆలోచిస్తే కొంతలోకొంత వరకైనా సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అంతేకానీ మూలాల్ని వదిలిచట్టాలు తెచ్చుకుంటూ ప్రకటనలు ఇచ్చుకోవడం అంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే.



జిజ్ఞాస, పట్టుదల ఉంటే చదువుకు అవయవలోపం ఆటంకం కాదు.

సెసర్



నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.

రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## శాసనసభను బహిష్కరించడం పిరికితనమే!

ప్రజాప్రతినిధిగా శాసనసభకుఎన్నికైనపులివెందుల శాసన సభ్యులు వైఎస్ జగన్‌ప్రతిపక్ష హోదా ఇవ్వనందున సభా సమావేశాలను బహిష్కరించడం, తనే కాకుండా వైకాపా తరపున గెలిచిన మిగిలిన పది మంది శాసనసభ్యులను సభకురాకుండా కట్టడి చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే! అయినా పదకొండు మందికి ప్రతిపక్ష హోదా ఇవ్వలేరుకదా, ఆ మిగిలిన పదిమంది సభ్యులను రాకుండా కట్టడి చేయడం ఎందుకు? వారు సభకు వచ్చి వారి నియోజకవర్గ సమస్యలను చెప్పాలి. ప్రభుత్వ విధానాలపై వారి అభిప్రాయాలుచెప్పాలి కదా? సమావేశాలకు రాలేనివారుప్రజాప్రతినిధిగా ఉండిప్రయోజనంఏముంది? సభాసమావేశాలను బహిష్కరించేకంటే రాజీనామా చేయడం ఉత్తమం. అటు కోర్టు వాయిదాలకు వెళ్ళరు,ఇటు శాసనసభ సమావేశాలకు హాజరు కారు?ఇలాంటి పోకడలు గతంలోఎప్పుడూ చూడలేదు.ఇలాప్రజాస్వామ్య వ్యవస్థలను అపహాస్యం చేయడం దురహంకారం అవుతుంది.

-జి. రామకృష్ణ, ముస్తాబాద్, కృష్ణా జిల్లా

## పాత బోయినపల్లి రోడ్లను అభివృద్ధి చేయాలి

తెలంగాణ రాష్ట్ర రాజధాని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పాత బోయినపల్లిలో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల వారు ఇక్కడ స్థిరనివాసం ఏర్పరుచుకుని వివిధ వ్యాపారాలు చిరువృత్తులు ఉద్యోగాలు చేసుకుంటూ జీవనోపాధి గడుపుతున్నారు వివిధ బ్యాంకుల కాలనీలతో పాటుగా 51కాలనీలతో దాదాపు లక్ష జనాభా కలిగి ఉన్నది. దేశంలోనే పెద్ద కూరగాయలమార్కెట్ మనోవికాస కేంద్రంఇక్కడనేఉన్నది. ప్రాంతంలోమూడుప్రధాన రహదారులున్నాయి.వాహనాల రద్దీకి అనుగుణంగాలేకపోవడంవలన అంతరాయం కలుగుతున్నది

-దండంరాజు రాంచందర్ రావు, పాత బోయినపల్లి

## కులగణన సరైనదే

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బిసి కులగణన కార్యక్రమంపై కొందరు వ్యతిరేకత వ్యక్తం చేయడాన్ని కేస్ట్ సెన్సస్‌కమిటీ తప్పుపట్టడం సరియైంది. దాని వల్ల మేలు తప్ప ఎవరికి నష్టంలేదు. ఏదైనా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం చేయుటకు పక్కా భోగట్టా తెలుస్తుంది. ఇది ఇతర రాష్ట్రాల్లో కూడా చేపడితే మంచిదే. కొన్ని ఇతర పార్టీలు కూడా దీనిపై సదాభిప్రాయం వ్యక్తం చేశారు.

-బొల్లోజు మెఘానాథం, విశాఖపట్నం

## భయపెడుతున్న రోడ్డు ప్రమాదాలు!

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య భయంగొలిపే స్థాయిలో పెరిగిపోతోంది. ఏ వార్తాపత్రికలను తిరగేసినా భయంకరమైన రోడ్డు ప్రమాదాల్లో పదుల సంఖ్యలో మృత్యువాతకు గురైన అభాగ్యుల ఫోటోలు ప్రతిరోజూ పత్రికలలో దర్శనమిస్తాయి. వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయాయి. రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారుకావడం,ట్రాఫిక్ నిబంధనలను కనీసంగా కూడా పాటించకపోవడం, మితిమీరిన వేగం, కాలం చెల్లిన వాహనాలు, పరిమితికి మించిన లోడ్ పరుగులు తీసే లారీలు, ట్యాంకర్లు రోడ్డు ప్రమాణాలకు నేపథ్యంగా నిలుస్తున్నాయన్నది వాస్తవం. దీనికి తోడు ఇటీవల కాలంలో ఖిసెల్ రైడింగ్ విపరీతంగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు దీన్ని తీవ్రమైన నేరంగా పరిగణించి కఠినంగా వ్యవహరించాలి.

-సింగు లక్ష్మినారాయణ, కొత్తపల్లి, కరీంనగర్ జిల్లా

## మంచి ప్రభుత్వమా! చేతకాని ప్రభుత్వమా?

గత వైకాపా పాలనలో జరిగిన అక్రమాలు, అరాచకాలపై చర్యలు తీసుకోవడంలో రాష్ట్రప్రభుత్వ యంత్రాంగం సరిగా, చురుకుగా పనిచేయడంలేదు. పోలీసులు అయితే నిందితులకు పూర్తిగా సహకరించడం,రాచమర్యాదలు చేస్తున్నవార్తలు చూస్తున్నాం! ఇంకా చెప్పాలంటే పాలకులు, పాలనా యంత్రాంగం, పోలీసు అధికారులే నిందితులకు వెసులుబాటు కల్గిస్తున్న వైనాలు స్పష్టంగా కనబడుతున్నాయి. ఉదాహరణకు ముంబాయి సినీ నటి జత్వాని కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురు ఐపిఎస్ అధికారులను అరెస్ట్ చేయడం కానీ, కనీసం విచారణ కూడా చేయడం లేదు.వారికి తొత్తులుగా పనిచేసిన క్రింది స్థాయి అధికారులను కీలకస్థానాల్లో నియమించడం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది.ఇంత జరుగుతున్నా రెడ్ బుక్ అంటూ ప్రగల్భాలు పలకటం సిగ్గుచేటు!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## గోతులమయంగా రేగొండ రోడ్డు

హన్మకొండ జిల్లా పరకాల నుండి రేగొండకి వెళ్లే రహదారి గోతులమయంగా మారి నిత్యం ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ వున్నారు. ముఖ్యంగా చెన్నా పూర్ నుండి భారీ గోతులు వున్నాయి.రాత్రి వేళ అనేక వాహనాలు చీకటిలో రోడ్డు ఏర్పడక ఎగిరి పల్టీలు కొట్టిన సందర్భాలు వున్నాయి. అధికారులు స్పందించి ఈ రోడ్డు ను మరమ్మత్తు చేయాలి..

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బాలలందరికీ విద్య ఉత్త మాటేనా?

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్24 నుండి29వరకూ బడి బయట ఉన్న పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలుచేశారు. ఆ తర్వాత యేటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తూనేఉన్నారు. అయినా ఆశించినస్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి, నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసిఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువుపట్ల అవగాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సౌకర్యంతోకూడిన ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.**

రామ కిష్టయ్య సంగన భట్ల

నిరక్షరాస్యత నిర్మూలనే ధ్యేయంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా దేశంలో బాలలందరికీ విద్య గగన కుసుమమే అవుతోంది. సార్వత్రిక విద్యా వ్యాప్తికి ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విద్యాగంధం లేక బాలకార్మికులుగానే ఉండిపోతున్నారు. బాలల మరణాన్నుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాలరీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్జ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడిపడి సంక్షేమ పథకాలు నోచుకోక, తల్లిదండ్రుల పేద స్థితిలో చిన్నారులకు భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నా, వారికి విముక్తి కలిగించాల్సిన అధికారులు లేకపోవడం బాధాకరం. యజమానులుచెప్పిందే చట్టంగా, వారు వేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మిక శాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడంలేదు. 14సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలనిభారత రాజ్యాంగంలోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరిపోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో బాల కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లలచేత పని చేయించుకునే యాజమాన్యాలుతగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీ



యం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజ్యాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించుకోవడం అపరాధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాలలోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని,శక్తికి మించిన పనులలో నియమించరాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులుగానే మిగిలిపోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మికుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా.దీంతో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు.పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10 వరకూ, 2003 సంవత్సరం నవంబర్24 నుండి29వరకూ బడి బయట ఉన్న పిల్లలందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత యేటా ఆ కార్యక్రమాన్ని చేపడుతూనే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి, నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసిఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవగాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సౌకర్యం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి. ●

# వెనుకబడిన వర్గాలకు ప్రయోజనం కలిగించని జిఒ29

పుల్లెంల గణేష్

భారతదేశ చరిత్రలో ఎవరు చేయని విధంగా దాదాపు 50 ఏళ్ల పైబడి పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నదే నీళ్లు,నిధులు,నియామకాలు అనే మౌలిక అంశాలపై, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని దశాబ్ద కాలం గడుస్తున్నా కోరుకున్న తెలంగాణ నిర్మాణాన్ని అను కున్న విధంగా తీర్చిదిద్దుకోవడంలో ఇంకా సఫలం కాలేదు. నేడు తెలంగాణ ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి నియామ కాలు చేపట్టే విషయంలో సామాజిక అసమానతలను పాటి స్తున్నట్టుగా స్పష్టంగా అర్థమవుతున్నది. అది ఎలాఅంటే గ్రూప్-1 నియామకాలు చేపట్టడానికి జారీ చేసిన జీవో.29 ద్వారా నిరూపణ కాబడుతున్నది.తెలంగాణ రాష్ట్రాన్నిసాధిం చుకున్నాక నేటివరకు ఒక్కసారి మాత్రమే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో విడుదలైన నోటిఫికేషన్‌కి మాత్రమే గ్రూప్-1 నియామకాలు జరిగాయి తప్ప, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో గ్రూప్-1 నోటిఫికేషన్ వేసి నియామకాలు చేపట్టిన దాఖలాలు నేటివరకు లేవు. గతంలో తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం చివరి దశలో 500పోస్టులతో గ్రూప్-1 నోటిఫికే షన్ వేయడం జరిగింది. ఒకసారి పేపర్ లీకేజీ, రెండోసారి పరీక్ష నిర్వహణ సమయంలో అభ్యర్థుల నుండి బయోమె ట్రిక్ తీసుకోని కారణంగా రెండుసార్లు ప్రిలిమినరీ పరీక్షరద్దు కావడం జరిగింది. కానీ 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాక కెసిఆర్ హయాంలో వేసిన గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దుచేసి, 500 పోస్టులకి మరో 63 కలిపి మొత్తంగా 563పోస్టులతో నూతనగ్రూప్-1 నోటిఫికే షన్ ఫిబ్రవరిలో వేయడం జరిగింది. దానికి సంబంధించిన ప్రిలిమ్స్‌పరీక్షలని జూన్‌లో నిర్వహించడం జరిగింది.ఈ నెల అక్టోబర్ 21 నుండి 27వరకు మెయిన్స్ పరీక్షలు జరగను న్నాయి. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేసిన గ్రూప్-1 నోటిఫికేషన్ విచిత్రం ఏంటంటే ఆ 563 పోస్టులను నింపడానికి జీవో-29 తీసుకురావడం జరిగింది. ఈ జీవో మూలంగా బీసీ ఎస్సీఎస్టీ నిరుద్యోగులకి రాజ్యాంగబద్ధంగా రావాల్సిన రిజర్వేషన్ల వాటా రాకుండా, పైపెచ్చు ఓసి అభ్యర్థులకి రిజర్వ్ చేయబడుతున్నాయి.కానీ అదే కెసిఆర్ ప్రభుత్వ హయంలో వేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కి అనుబంధంగా తీసుకువచ్చిన జీవో 55 ప్రకారం నియామకాలు చేబడితే ఏవర్గాలకు అన్యాయం జరగదు. దాని ద్వారా అగ్రకులాలకి అణగారిన నిరుద్యోగులకు రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన సమన్యాయం జరుగుతుంది. కానీ కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 2024 పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భారత రాజ్యాంగాన్ని పట్టు కొని రిజర్వేషన్లను బిజెపి ప్రభుత్వం రద్దు చేయబోతున్నదని ప్రచారంచేసి ఓట్లు, సీట్లు పెంచుకొని లబ్ధిపొంది, నేడు అదే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అణగారిన నిరుద్యోగులని జీవో.29తో బలి తీసుకుంటున్నట్టుగా స్పష్టంగా నిరూపణ కాపాడుతున్నది. నేటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నా ఎస్సీలు నా ఎస్టీలు నా బీసీలు నా మైనార్టీ సోదరులని ఎనలేని ప్రేమను చూపిస్తున్నట్టుగా సవతి ప్రేమను చూయించి, నేడు అధికారాన్ని చేజికించుకున్న తర్వాత అదే అణగారిన సమాజానికి వ్యతిరేకంగా, రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకంగా జీవో.29 జారీ చేయడం రేవంత్ రెడ్డికి తగునా. ఒక రాష్ట్రప్రభుత్వ నాయకు డుగా ముఖ్యమంత్రినే అసమానతలు పెంచి పోషించే విధంగా జీవోలు జారీ చేయడం దేశ చరిత్రలో నేటి వరకు ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా చేసి లేదు. ఇక జీవో.29ని రద్దు చేసి, జీవో 55 ప్రకారమే నియామకాలు చేపట్టాలని గ్రూప్-1 అభ్యర్థులు ఎందుకు భారీపోరాటలు, ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు చేస్తున్నారనే అంశాలని లోతుగా పరిశీలిస్తే, నాటి కెసిఆర్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో.55 ప్రకారం గ్రూప్-1 నియా మకాలు చేపడితే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన మొత్తం గ్రూప్-1 563 పోస్టులకి మెయిన్స్ రాయడానికి31,382 మంది అర్హత సాధించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం జారీచేసిన జీవో.29 ప్రకారం 1:50 ప్రకారం ఈపోస్టులకి అభ్యర్థులకి 10 రావాలి కాబట్టి 1:50 తో 2800 అభ్యర్థులు పోటీపడుతూ 56పోస్టులు దక్కుతాయి. ఎస్సీ అభ్యర్థులకు 15రిజర్వేషన్ ప్రకారం 1:50 కింద 4200 అభ్యర్థులు పోటీపడుతూ 84 పోస్టులు దక్కనున్నాయి. ఎస్టీ అభ్యర్థుల కు 10 రిజర్వేషన్ ప్రకారం 1:50 కింద 2800 అభ్యర్థులు పోటీపడుతూ 56 పోస్టులు దక్కనున్నాయి. బిసి మైనార్టీల కు 29వాటా ప్రకారం 1:50కింద 8150 అభ్యర్థులు పోటీ పడుతూ 163 పోస్టులు దక్కనున్నాయి. జనరల్ అభ్యర్థులకు 1:50 ప్రకారం 10,200 మంది పోటీపడుతూ 204పోస్టులు దక్కనున్నాయి.అంటే జీవో.55 ప్రకారం ఆ563 పోస్టులు భర్తీచేస్తే మెయిన్స్ పరీక్షకి రేవంత్ రెడ్డిప్రభుత్వం చెబుతున్న 1:50 ప్రకారమే28,150 మంది మెయిన్స్ రాయడానికి అర్హులు. అదే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 29ప్రకారం పోస్టులు భర్తీచేస్తే 1:50 ప్రకారం 15,150 మంది అభ్యర్థులు పోటీపడుతూ 303పోస్టులు ఎస్సీ,ఎస్టీ బీసీ అభ్యర్థులకు దక్కనున్నాయి. ఉదాహరణకి జనరల్‌లో కూడా 25 రిజర్వేషన్ అభ్యర్థులను తీసుకున్నట్లయితే ఎస్సీ ఎస్టీ బీసీలు 2550 మందితో సహజంగా రావలసిన రిజర్వేషన్ కోటాకింద బీసీఎస్సీఎస్టీ 17,700 మంది అభ్యర్థులు గ్రూప్-1మెయిన్స్ పరీక్ష రాయడానికి అర్హత సాధించేవారు. కానీ జీవో.29 ప్రకారం మొత్తం 563 పోస్టులకి 1:50 ప్రకారం మొత్తంగా మెయిన్స్‌పరీక్ష రాయడానికి 28,150 మంది ఎంపిక కావాలి కానీ బీసీ ఎస్సీఎస్టీల పోస్టులకి అదనంగా 3232 అభ్యర్థులని ఎంపికచేశారు. అందువల్లనే 31,382 మెయిన్స్‌రాయడానికి అర్హత సాధించారు. ఓసి అభ్యర్థులు 16,232అభ్యర్థులు మెయిన్స్‌రాయడానికి అర్హత సాధించారు. బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 15,150 మంది అభ్యర్థులు మెయిన్స్ రాయడానికి అర్హత సాధించారు. ఓసి అభ్యర్థులు 10,450 మంది మెయిన్స్ రాయడానికి అర్హత సాధించాలి కానీ 16,232 మంది ఎంపికయ్యారు. అంటే అదనంగా 5,780మంది ఓసి అభ్యర్థులు ఎంపికయ్యారు. కానీ అదే బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థుల విషయానికి వస్తే 17,700మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలురాయడానికి ఎంపిక కావాలి కానీ 15,150 మంది ఎంపిక అయ్యారు. అంటే 2,550మంది బీసీఎస్సీఎస్టీలు అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయకుండా అర్హత కోల్పోయారు. ●

# యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా ప్రజల పోరాటం!

బొల్లిముంత సాంబశివరావు

కర్నూలు జిల్లా కప్పట్రాల్ల అడవుల్లో యురేనియం తవ్వకాలు చేపట్టరాదని 12 గ్రామాల ప్రజలు ఐక్యంగా ఆందోళన చేస్తున్నారు. తవ్వకాలు వద్దేవద్దు, మాప్రాణాలతో చెలగాటం ఆడవద్దు, సేవ్కప్పట్రాల్ల, సేవ్నల్లైసీమలు అంటూ ప్రజల ఆందోళన పోరాటం ప్రారంభమైంది. కర్నూలు జిల్లా దేవరకొండమండలంలో 468.25 హెక్టార్ల ఫారెస్టు భూములున్నాయి. కౌలుట్లయ్యమలగా పిలిచే ఈఅటవీ ప్రాంతం ఆదోనిరేంజ్పత్తికొండ సెక్షన్‌పరిధిలోకి వస్తుంది. ఈఅటవీ ప్రాంతంలో 20 వేలమంది ప్రజలు జీవిస్తున్నారు.30 వేల ఎకరాల్లో వ్యవసాయభూములున్నాయి. దేశంలో మొదట యురేనియం నిక్షేపాలు మేఘాలయ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని దట్టమైన అడవుల్లో ఉన్నట్లు గుర్తించారు. 1950లో యురేనియం గనులుఏర్పాటు చేశారు. 1967లోజాదూగూడలో గనిప్రారంభించారు. యురేనియం ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరిగే ప్రక్రియలో యురేనియం శుద్ధి అవుతుంది. శుద్ధి అయిన యురేనియంతో అణుబాంబులు తయారు చేస్తారు. అణుబాంబులపై ఆంక్షల ఒప్పందం వలన భారతదేశంవాటి తయారీ విరమించింది. శుద్ధి అయిన యురేనియంను బోరు బావుల్లోకి పంపిస్తున్నారు. 2002లో చంద్రబాబు అనుమతితో జరిగిన సర్వేలో కడపజిల్లా తుమ్మలపల్లి, గుంటూరు జిల్లాలోని కోపూరులో 2,300ఎకరాల్లో యురేనియం నిల్వలున్నట్లు కనుగొన్నారు. తుమ్మలపల్లిలో లక్షా,40 టన్నులు, కోపూరులో 2500 టన్నులు బయటకుతీశారు. 2004లో రాజశేఖరరెడ్డి కూడా యురేనియం తవ్వకాలకు అనుమతి ఇచ్చారు. 2017లో మరలాచంద్రబాబు అనుమతితోనే ప్రజలనుమభ్యపెట్టి కప్పట్రాల్ల రిజర్వు ఫారెస్టు పరిధిలో యురేనియం పరిశోధనలకు 9చోట్ల బోర్ల తవ్వకాలు జరిపారు. వైసీపీ పాలనలో యురేనియం నిల్వలనిర్ధారణకోసం6.80 హెక్టార్ల అటవీ భూమిలో 68 బోర్వాల్స్ డ్రిల్లింగ్చేయటానికి అటామిక్మినరల్డైరెక్టరేట్ ఆఫ్ ఎక్స్ప్లోరేషన్ అండ్రీసెర్చ్(ఏఎండి) ప్రాంతీయ డైరెక్టరు కేంద్రమంత్రిత్వశాఖ 2022-23 లోఅనుమతి ఇచ్చింది. నల్లమలఅటవీ ప్రాంతంలో కూడా యురేనియం తవ్వకాలకు కేంద్రం అనుమతించింది. యురేనియం తవ్వకాలు జరిగినప్పుడు దాని ధూళి 80కిలోమీటర్ల వరకు వ్యాపిస్తుంది. ధూళిపడిన ప్రాంతమంతా విషపూరితం అవుతుంది. పిల్లల మరణాలు జాతీయ సగటును మించిపోతాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ పిల్లలు పుట్టకపోవటం, రుతుక్రమం సరిగారాకపోవటం, చర్మవ్యాధులు వంటి సమస్యలు సంభవిస్తాయి. వ్యవసాయ భూములు కూడా ధూళి ప్రభావానికి లోనౌతాయి. 1896లో హెన్రీ బెకరలే రేడియోధార్మిక శక్తి 92వమూలకాన్ని కనిపెట్టాడు. ఒక చదరపు యురేనియం 500 కేజీల బరువు ఉంటుంది. న్యూక్లియర్ ఎనర్జీ ద్వారా అమెరికా అణుబాంబులుతయారు చేసింది. రెండవప్రపంచ యుద్ధసమయంలో జపాన్లో హిరోషిమా, నాగసాకిలపై అమెరికా అణుబాంబులు వేసి లక్షలాది మందిప్రాణాలు హరించింది. సామ్రాజ్యవాదులు యురేనియాన్నిఅణుబాంబుల తయారీకి ఉపయోగించి ప్రపంచ



దేశాలను బెదిరిస్తున్నది. యురేనియంతో అణు విద్యుత్కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి తేలికగాను, ఎక్కువగా చేయవచ్చని భారత పాలకులు యురేనియం తవ్వకాలకు అనుమతిస్తున్నట్లు చెప్పటం ప్రజలను మోసం చేయటమే. అణు విద్యుత్కేంద్రాలు చాలా ప్రమాదం. రష్యాలో చెర్నోబిల్, జపాన్లోని ఫుకుషీమాలో యురేనియం విద్యుత్కేంద్రాలు పేలిపోవటంతో వేలాదిమంది మరణించటమే కాకుండా నేటికి ప్రజలఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నట్లు అనేక నివేదికలు తెలియచేస్తున్నాయి. అణువిద్యుత్కేంద్రాలు ఏర్పాటు చేసిన తర్వాత వాటిని మూసివేయటంలో కూడా అనేక ప్రమాదాలున్నాయి. రష్యాతోసహా అనేకదేశాలు వాటిని మూసివేయటం, ఇతరదేశాలకు అమ్మటం చేస్తుంటే, భారతదేశ పాలకులు మాత్రం అణువిద్యుత్కేంద్రాలు ఏర్పాటు చేస్తామంటున్నారు. విద్యుత్ ఉత్పత్తికి అణురియాక్టర్లే అవసరంలేదు. గ్యాస్, జల, పవన్, బొగ్గువిద్యుత్కేంద్రాల ఏర్పాటు ద్వారా దేశంలో కరెంట్ ఉత్పత్తికి అపారవనరులున్నాయి. విద్యుత్ పేరుతో ప్రజల ప్రాణాలను, పంటపొలాలను యురేనియం తవ్వకాలకు బలిపెట్టాల్సిన అవసరంలేదు. ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వని దేశ పాలకులు యురేనియం తవ్వకాలను జరపటమేకాకుండా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. తన యురేనియం వినియోగంలో భారతదేశం 80కజకిస్థాన్నుంచి దిగుమతి చేసుకుంటున్నది.ఇప్పటి వరకు 9వేల టన్నుల యురేనియం సరఫరాచేసింది.2020-24 వరకు యురేనియం సరఫరా కోసం మోడీప్రభుత్వం కజకిస్థాన్‌తో ఒప్పందం చేసుకుంది. 2015-16లో రష్యా కెనడాల నుండి 600 టన్నుల యురేనియం దిగుమతి జరిగింది. దేశంలో ప్రస్తుతం7 అణురియాక్టర్ల నిర్మాణంలో ఉన్నాయి. వాటి అవసరాల కోసమే యురేనియం దిగుమతి.అణుశక్తిని ఉత్పత్తి చేయటానికి అనేక దేశాల పోటీ మధ్య యురేనియంకు డిమాండ్ పెరిగింది. యురేనియం తవ్వకాలకోసం బహుళజాతి కంపెనీలు పేదరికంలో ఉన్న ఆఫ్రికా దేశాల ప్రజలను బలిచేస్తున్నాయి. ఈదేశాల్లో యురేనియం బయటకు తీయటానికి అక్కడి ప్రభుత్వాలకు ఆర్థికంగా ఎరచూపటంతో అనుమతిస్తున్నాయి. కడప జిల్లా పులివెందుల లోని వేముల మండలం తుమ్మలపల్లె, కేర్తేకొట్టాల, మబ్బుచింతలపల్లె,భూమయ్యగారి పల్లెల్లో 2002లో యురేనియం తవ్వకాలు కేంద్రప్రభుత్వం చేపట్టింది. యురేనియం తవ్వకాల వల్ల వెదజల్లే ధూళివల్ల పంటపొలాలు విషపూరితంగా మారాయి. అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడ్డాయి. ప్రజల జీవితాలు కల్లోల భరితంగా మారాయి. దీన్నిగమనించిన కర్నూలు జిల్లాకప్పట్రాల్ల తదితర గ్రామప్రజలు, ఆపరిస్థితులు తమకు రాగూడదనే నిర్ణయానికివచ్చారు.యురేనియం తవ్వకాలను అడ్డుకోవటానికి సంఘటితంగా నిలబడ్డారు. బోర్యంత్రాలను అడ్డుకుంటామని ప్రకటించారు.అందుకోసం ఆందోళనను తీవ్రతరం చేశారు. అధికారులు గ్రామాల్లోకి వస్తే పురుగుమందుల డబ్బాలు, పెట్రోల్ సీసాలతో అడ్డు కుంటామని రాస్తారోకోలు ప్రారంభించటంతో ఉద్రిక్తత నెలకొంది. అధికారులు గ్రామసమావేశాలకు బయలుదేరి మధ్యలోనే వెనుతిరిగారు. అభివృద్ధిచెందిన పెట్టుబడిదారీ దేశాలు యురేనియం గనులను, అణురియాక్టర్లను మూసివేస్తున్నాయి. ఇతర దేశాలకు విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటున్నాయి.ప్రమాదకరమైన అణురియాక్టర్లను భారతదేశం రష్యా నుంచిదిగుమతి చేసుకుంది. అణువిద్యుత్కేంద్రాల విస్తరణ చేయచూస్తున్నది. యురేనియం తవ్వకాలతో ప్రజల ప్రాణాలకు, వ్యవసాయ భూములకు ముప్పుతెస్తున్నది. ఈ యురేనియం తవ్వకాల ప్రయత్నాలను విరమించాలి. ●



# మస్క్, వివేక్ రామస్వామిలకు ప్రత్యేక బాధ్యతలు

## 'డోజ్' ప్రభుత్వ శాఖలో వీరికి కీలక విధులు

**వాషింగ్టన్, నవంబరు 13:** అమెరికా కొత్త అధ్యక్షుడుగా రెండోసారి ఎన్నికయిన డొనాల్డ్ ట్రంప్ తనకు ఎన్నికల్లో సంపూర్ణ మద్దతునిచ్చి పనిచేసిన టెస్లా అధినేత ఎలాన్‌మస్క్, మాజీ అధ్యక్ష అభ్యర్థి వివేక్‌రామస్వామిలు తాను కొత్తగా ఏర్పాటుచేయబోయే ప్రభుత్వ సామర్థ్యం పెంపుశాఖను పర్యవేక్షిస్తారని అన్నారు. ఇందుకు ప్రభుత్వం 'డోజ్' అనే కొత్తపేరును కూడా పెట్టారు. మస్క్ ఫేవరేట్ క్రిప్టోకరెన్సీ డోజి కాయిన్ నుంచి ఈ పేరును తీసుకున్నట్లుగా ఉంది. ప్రభుత్వం బయటనుంచి వీరిద్దరూ కూడా తనకు సలహాలు, మార్గనిర్దేశనంచేస్తారన్నారు. ఆఫీస్ ఆఫ్‌మేనేజ్‌మెంట్ బడ్జెట్ నిర్వహణ వంటి అంశాలతోపాటు భారీ ఎత్తున నిర్మాణాత్మక సంస్కరణల్లో కూడా తనకు సహకరిస్తారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూడా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే ప్రక్రియను కూడా వీరే చూస్తారన్నారు. తన ఈ నిర్ణయం ప్రభుత్వ వ్యవస్థలకు షాక్ తగలవచ్చుని కూడా ఆయన అన్నారు. ఫెడరల్ ఎడ్వయిజరీ చట్టం పరిధిలో వీరుపర్యవేక్షించే శాఖ ఏర్పాటవుతుందని ఈ చట్టంలోని నిబంధనలు డోజ్ ఎలా పనిచేయాలని, ఎలా సలహాలివ్వాలన్నదికూడా చెపుతుందన్నారు. ప్రస్తుతం ట్రంప్ అంచనాల ప్రకారం బిలియనీర్ మస్క్, వివేక్‌రామస్వామిలు అధికార యంత్రాంగం ప్రక్షాళన, మితిమీరిన నిబంధనల కోత, అనవసర ఖర్చుతగ్గింపు, ఫెడరల్ ఏజెన్సీల పునర్నిర్మాణం వంటి వాటిని పర్యవేక్షిస్తారు. వీరిద్దరూ నాపాలనకు మార్గం సులువుచేస్తారని ట్రంప్ అన్నారు. అలాగే నేషనల్ ఇంటెలిజెన్స్ మాజీ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్‌నున సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ డైరెక్టర్‌గా నియమిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అమెరికన్ల అందరి రాజ్యాంగ హక్కులకోసం నిర్భయమైన పోరాటయోధుడిగా రాట్‌క్లిఫ్ నిలుస్తారని భావిస్తున్నట్లుట్రంప్ వ్యాఖ్యానించారు.

ఆర్కన్సాస్ మాజీ గవర్నర్ మైక్ హుక్ అబీని ఇజ్రాయెల్ రాయబారిగా ఎంపికచేసారు. రక్షణ శాఖ కార్యదర్శి బాధ్యతలను ఫాక్స్‌న్యూస్‌లో హోస్ట్‌గా కొనసాగుతున్న పీట్ హెగ్సెత్‌కు అప్పగించామన్నారు. వివేక్‌రామస్వామి తన ఎన్నికలప్రచారాన్ని జనవరిలోనే నిలిపివేసి ట్రంప్‌కు మద్దతుగా నిలిచారు. అలాగే బిలియనీర్ మస్క్‌సైతం ప్రత్యక్షంగా ఎన్నికల ప్రచారంచేసి ట్రంప్‌కు మద్దతుగా నిలిచారు. అమెరికాలోప్రభుత్వ ఉద్యోగులు సహజంగానే వారి ఆస్తులు, ఆదాయవనరులనున ముందుగానే ప్రకటించాల్సి ఉంటుంది.

అలాగే వారికి ఉన్న వివిధ ఖాతాలు కూడా ప్రభుత్వానికి తెలియజేయాల్సి ఉంటుంది. అయితేమస్క్ రామస్వామిలను ఫెడరల్ వర్కర్లుగా పరిగణించనందున వారు వీటిని బహిర్గతంచేయాల్సిన అవసరం కూడా లేదు. నైతిక పరిమితులపరిధిలోని వీరు రారని రిపబ్లికన్లు చెపుతున్నారు.



# వయనాడ్‌ను పర్యాటకకేంద్రంగా మారుస్తాం

## కరప్పూజవద్ద పొడవైన జిప్‌లైన్ సవారీచేసిన రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, నవంబరు 13:** వయనాడ్ ఉప ఎన్నికలో సోదరిని గెలిపించేందుకు విస్తృత ప్రచారానికి వచ్చిన ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ కేరళలోని అత్యంత పొడవైన జిప్‌లైన్‌పై సవారీచేసారు. కొండచరియలు విరిగిపడి ప్రకృతి విలయానికి గురయిన వయనాడ్‌లో పర్యాటకరంగం వృద్ధికి తనవంతు కృషిచేస్తానంటూ ఈజిప్‌లైన్‌ను రైడ్‌చేసారు. ఈ జిప్‌లైన్ కరపూజా డ్యామ్ ప్రాంతం వద్ద ఉంది. ఇక్కడ కొందరు స్థానికులతో తాను మరింత చేరువయ్యాయనని, ఇటీవలి సవాళ్లలో వారు తమను ఎప్పుడూ కూడా వారు వీడి వెళ్లలేదన్నారు. అతిపెద్ద జైంట్ స్వింగ్‌ను కూడా అక్కడ ఏర్పాటుచేసారని, డ్రాప్ టవర్, థ్రిల్లింగ్ జిప్‌లైన్ వంటివి ఈప్రాంతంలో పర్యాటకులను ఎక్కువ ఆకర్షిస్తాయని రాహుల్‌అన్నారు. తాను స్వయంగా జిప్‌లైన్ సవారిచేసానని, ఈ జిప్‌లైన్‌రైడ్ ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తుందని ఆయన అన్నారు. ప్రకృతి భీభత్సం జరిగినా వయనాడ్‌లో పర్యాటకరంగం అభివృద్ధికి ఎన్నో వనరులున్నాయని ఎట్టి పరిస్థితుల్లోను పర్యాటకానికి విఘాతం కలుగనీయబోమని ఆయన అన్నారు. జిప్‌లైన్ ఛాలెంజ్‌చేస్తూ ఆయన తన సోదరి ప్రియాంకను కూడా ఆహ్వానించారు. ఇప్పటికే తన ఎన్నికల ప్రచారంలో వయనాడ్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని తన సోదరిని సవాల్‌చేసారు. వయనాడ్ ఉప ఎన్నికలో అనేక చోట్ల ఈ ప్రకృతివిలయం బాధితుల కుటుంబాలు ఎందరో క్యూల్లో నిలుచుని ఓట్లువేసేందుకు రావడం కనిపించింది.

వారి ఇరుగు పొరుగువారు, సన్నిహిత మిత్రులుఎందరో స్వచ్ఛందంగా పోలింగ్‌కు వచ్చారని, ఈ ప్రకృతి విలయం బాధితులకోసం ప్రత్యేక వాహనాలను కూడా ఏర్పాటుచేసారు. వారు తాత్కాలికంగా నివసిస్తున్న ప్రాంతాల నుంచి పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటువేసి మళ్లీ తిరిగి వెళ్లేందుకు ఈవాహనాలను ఏర్పాటు చేసారు.



# లంచాలకు వాయిదాలే!

## యుపిలో విజిలెన్స్‌కు చిక్కిన మైనార్టీశాఖ ఉద్యోగి

**బరేలి, నవంబరు 13:** ప్రభుత్వ అధికారులు లంచం తీసుకోవడం షరామామూలుగానే ఉత్తరాదిలో పరిగణిస్తారు. అడిగినంత ఇవ్వకపోతే పనులు జరగవంటూ ఖరాఖండిగా చెపుతారు. ఒక ప్రభుత్వ అధికారిఅయితే వాయిదాల పద్ధతిలో లంచాలు వసూలు చేస్తున్నట్లు అవినీతినిరోధక శాఖ అధికారుల దృష్టికి వచ్చింది. అడిగినంత ఇచ్చుకోలేనని వ్యక్తి చెప్పడంతో వాయిదాలపద్ధతిలో ఇవ్వాలని ఐడియా ఇచ్చాడు. దీనితో మొదటివిడత వాయిదా సొమ్ము తీసుకుంటుండగా విజిలెన్స్ అధికారులకు అడ్డంగా బుక్కయ్యాడు. ఉత్తర ప్రదేశ్‌లోని బరేలిలో ఈ సంఘటన జరిగింది. బరేలిలోని మదర్సా మంజురియా అక్తరుల్ ఉలూమ్‌కు చెందిన ఆరిఫ్ రాజ్‌పురానుంచి వసుంధర గ్రామానికి మదర్సాను తరలించేందుకు మైనార్టీ సంక్షేమశాఖకు దరఖాస్తుచేసాడు. వక్ఫ్‌సీనియర్ అసిస్టెంట్ మహ్మద్ ఆసిఫ్ ఆఫైల్‌ను ఆరునెలలు పెండింగ్‌లోపెట్టాడు. ఫైల్ ఉన్నతాధికారులకు పంపించాలంటే తనకు లక్ష రూపాయలు లంచం కావాలన్నాడు. ఒకేసారి అంత సొమ్ము ఇచ్చుకోలేనని ఆరిఫ్ చెప్పడంతో ఆ ఉద్యోగి ఆసిఫ్ వాయిదాల్లో ఇవ్వాలని డిమాండ్‌చేసాడు. ఆరిఫ్ ఇక గత్యంతరంలేక విజిలెన్స్ అధికారులను ఆశ్రయించి తన గోడును వెళ్లగక్కాడు. ఈనేపథ్యంలో అధికారి ఆసిఫ్‌ను బరేలిలోని వికాస్‌భవన్‌లో ఉన్న మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో ట్రాప్‌చేసేందుకు ప్లాన్‌చేసారు. తొలివాయిదా లంచంకింద 18వేలు తీసుకుంటుండగా ఆ అధికారిని నేరుగా పట్టుకున్నారు. ఆతడిని అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిస్తే కోర్టు రిమాండ్ విధించింది.

# జమ్ముకాశ్మీర్‌లో 119 మంది విదేశీ ఉగ్రవాదులు

## నిఘా ఏజెన్సీల నివేదికలు



**శ్రీనగర్, నవంబరు 13:** జమ్ముకాశ్మీర్‌లో విదేశీ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఉగ్రవాదుల కార్యకలాపాలతో పాటు రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించే పద్ధతుల్లో సైతం మార్పులు కనిపిస్తున్నాయి. సరిహద్దుల్లోకి చొరబడటంమాని అంతర్గత ప్రాంతాల్లో దాక్కుని దాడులకు తెగబడుతున్నారు. ఉగ్రవాదులకు స్థాని కంగా తక్కువమంది మాత్రమే సహకరిస్తున్నట్లుసైన్యం అంచనావేస్తోంది. ప్రస్తుతం జమ్ముకాశ్మీర్‌లో 119 మంది ఉగ్రవాదులు క్రియాశీలకంగా ఉన్నారని నిఘా ఏజెన్సీలు వెల్లడించాయి. ఇందులో 79 మంది పీర్‌పంజాల్‌లో ఉన్నారు. 18 మంది స్థానికులు 61 మంది పాకిస్థానీ ఉగ్రవాదులున్నట్లు అంచనా. పీర్‌పంజాల్‌కు దక్షిణాన 40మంది ఉగ్రవాదులు చురుకుగా ఉన్నారు. ఇందులో 34 మంది పాకిస్థానీలు కాగా ఆరుగురు స్థానిక ఉగ్రవాదులున్నారు. నిఘా ఏజెన్సీల సమాచారం మేరకు ప్రస్తుత ఏడాది ఇప్పటివరకూ 25 ఉగ్రవాద సంఘటనలు రికార్డు అయ్యాయి. ఈ ఘటనలో24 మంది జవాన్లు అమరులయ్యారు. గత ఏడాది కూడా 27 మంది జవాన్లు అమరులయ్యారు. ఈ ఏడాది 61 మంది ఉగ్రవాదులు హతం కాగా వీరిలో అంటీరియల్‌లో 45 మందినియంత్రణ రేఖవద్ద 16 మంది మృతిచెందినట్లు నిఘా ఏజెన్సీలు వెల్లడించాయి. వాస్తవాధీన రేఖవద్ద కూడా మరో 16మంది మృతిచెందితే మొత్తంగా వీరిలో 21 మంది పాక్ ఉగ్రవాదులున్నట్లు నిఘా వేగులు చెపుతున్నారు. ఇక ఉత్తరకమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎంవి సుచీంద్రకుమార్ వైట్‌నైడ్ కార్ప్స్‌ని సందర్శించారు. సైనిక సన్నద్ధతను సమీక్షించారు.

అప్రమత్తంగా ఉంటూ ఉగ్రవాదులకోసం ఆపరేషన్ ముమ్మరంచేయాలనిభద్రతా బలగాలను ఆదేశించారు. ఉగ్రవాదులాచూకీకోసం సైన్యం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. యాంటీటెర్రర్ కార్యకలాపాల్లో వృత్తి నైపుణ్యం, అప్రమత్తత పాటించాలని ఉత్తర మాండ్ చీఫ్ ఆర్మీని కోరారు.

# శరద్‌పవార్ ఫొటోలు, వీడియోలు ఎన్నికల ప్రచారంలో వినియోగించొద్దు

## ఎన్సీపి చీఫ్ అజిత్ పవార్‌ను ఆదేశించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబరు 13:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఎన్సీపి చీఫ్ అజిత్ పవార్‌కు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. ఎన్సీపి వ్యవస్థాపకుడైన శరద్‌పవార్ ఫొటోలు, వీడియోలు ఎన్నికల ప్రచారంలో వినియోగించవద్దని ఆదేశించింది. అలాగే సొంతకాళ్లపై నిల్చోవడం నేర్చుకోవాలని చురకలు వేసింది. గతేడాది ఎన్సీపి నుంచి చీలిపోయి మెజారిటీ ఎమ్మెల్యేలతో కలిసి బిజెపి, షిండే సర్కార్‌కు మద్దతు పలికిన అజిత్ పవార్ డిప్యూటీ సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆయన వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలు మంత్రులయ్యారు. దాంతో పార్టీ రెండుగా చీలిపోగా అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపిగా ఎన్నికల సంఘం గుర్తించిన సంగతి తెలిసిందే. అసెంబ్లీలో ఎక్కువ మంది ఎమ్మెల్యేలు కలిగిన అజిత్ వర్గమే పార్టీ చిహ్నాం. ఎన్నికల గుర్తును దక్కించుకుంది. అయితే ప్రస్తుతం జరుగుతోన్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీనియర్‌పవార్ దృశ్యాలను వాడుతున్నారని ఆరోపిస్తూ ఆయన మద్దతుదారులు సుప్రీంను ఆశ్రయించారు. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది.

# పోలింగ్‌కేంద్రంలో ఎస్డీఎంను కొట్టిన స్వతంత్ర అభ్యర్థి



**జైపూర్, నవంబరు 13:** ఎన్నికల వేళ రాజస్థాన్‌లోని పోలింగ్ కేంద్రంలో స్వతంత్ర అభ్యర్థి నరేష్‌మీనా ఒక సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్‌పై చేయిచేసుకోవడం సంచలనం కలిగించింది. డియోలి ఉనియారా నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న నరేష్‌మీనా పోలింగ్‌కేంద్రంవద్దనే ఎస్‌డిఎంను బయటికి తీసుకుని వచ్చి ఆతడిని పట్టుకుని మరి కొడుతుండటం విడియోలు వైరల్ అయ్యాయి. సమ్రవత పోలింగ్‌కేంద్రం వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. మీనా పోలింగ్‌కేంద్రంలోనికి వెళుతుండగా పోలీసులు ఆయన్ను అడ్డుకునేలోపే ఎస్‌డిఎం అమిత్‌చౌదరి ఆయనకు ప్రోటోకాల్ నిబంధనలు వివరిస్తున్న సమయంలోనే మీనా ఆయనపై చేయిచేసుకున్నారు. మాజీ కాంగ్రెస్ నాయకుడయిన మీనా ఇటీవలే రెబెల్‌గా పోటీచేస్తుండటంతో పార్టీ సస్పెండ్‌చేసింది. అదే నియోజకవర్గానికి పోటీగా కాంగ్రెస్ అభ్యర్థి కస్తోర్‌చంద్‌మీనాను పోటీకి దించింది. అయితే నరేష్‌మీనా భారత్ ఆదివాసిపార్టీ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకిదిగారు. ఆ కేంద్రంలో పోలింగ్ విధులకు నియమితుడయిన ఎస్డీఎం ముగ్గురిని ఓటుహక్కుకను అనుమతించాడు. అక్కడినుంచే వివాదానికి దారితీసింది. మొత్తం పోలీస్ ఫోర్స్ మమ్మల్ని చుట్టుముట్టిందని ఇలాంటి ఓటింగ్‌ను ప్రజలు తనకు అనుకూలంగా ఓట్లువేసి వారికి బుద్ధిచెప్పాలంటే ఎక్స్‌లో పోస్టులుపెట్టారు.

డియోలి ఉనియారా స్థానానికి ఉప ఎన్నిక పోలింగ్ అనివార్యం అయింది. కాంగ్రెస్ నాయకుడు హరీష్ చంద్రమీనా 2018,2023 ఎన్నికల్లో గెలిచి లోక్‌సభకు వెళ్లడంతో ఆయన స్థానం భర్తీకి ఉప ఎన్నికను నిర్వహిస్తున్నారు. రాజస్థాన్‌లో ఏడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలజరుగుతున్నాయి.

డియోలి ఉనియారా స్థానంలో అత్యంతభద్రత మధ్య పోలింగ్ ప్రారంభం అయింది. తొమ్మిదివేలమంది సిబ్బందిని నియమించారు. 1914 పోలింగ్‌కేంద్రాల్లో క్యూలు కట్టిన ఓటర్లు ఓటుహక్కువినియోగించుకున్నారు. 69 మంది అభ్యర్థులు నియోజకవర్గంలో ఒకరికి ఒకరు గట్టిపోటీ ఇచ్చుకుంటున్నారు. ఈనెల 23వ తేదీ ఓట్లలెక్కింపు జరిగి అదే రోజు ఫలితాలు వెల్లడి అవుతాయి.

# ముఖ్యమంత్రి షిండే బ్యాగేజి తనిఖీచేసిన ఎన్నికల అధికారులు

**ముంబయి, నవంబరు 13:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లో మొత్తం బ్యాగేజిని ఎన్నికల అధికారులు తనిఖీలుచేసారు. మా లగేజితోపాటు హెలికాప్టర్, ప్రైవేటు జెట్ కార్లు అన్నింటినీ తనిఖీచేసారని, నిష్పాక్షికంగా జరిపితే మాకు అభ్యంతరం లేదని, సీఎం షిండే, డిప్యూటి సిఎంలను కూడా అలాగే తనిఖీలుచేయాలని థాకరే విమర్శల దాడిచేసిన సంగతి తెలిసిందే. అజిత్‌పవార్;దేవేంద్ర ఫడ్నవిస్‌లు ఇప్పటికే 25 కోట్లు చేరవేసారని సేన యుబిటినేత సంజయ్ రౌత్ ఆరోపణలుతో ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఈ తనిఖీలు నిర్వహిస్తామని చెప్పిన కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు మహారాష్ట్రముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే బ్యాగేజిని కూడా తనిఖీలుచేసారు. అలాగే మహారాష్ట్ర బిజెపి ఎక్స్‌లో ఫొటోలు పోస్టుచేసింది. వీటిలో



డిప్యూటి సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ బ్యాగ్‌లను కూడా తనిఖీచేస్తున్నట్లు కనిపించింది. అలాగే హెలికాప్టర్ ఎక్కుతున్న సమయంలో డిప్యూటి సిఎం అజిత్‌పవార్ బ్యాగేజిని కూడా ఎన్నికల అధికారులు తనిఖీలుచేసారు. ఇక తాజాగా బుధవారం మధ్యాహ్నం పాల్‌ఘర్ జిల్లాలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే బ్యాగేజిని కూడా తనిఖీలచేసారు.

# 'కోచింగ్ సెంటర్లు తప్పుడు ప్రకటనలు చేయకూడదు'

**న్యూఢిల్లీ, నవంబరు 13:** వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణనిచ్చే కోచింగ్ సెంటర్లు తప్పుడు ప్రకటనలు చేయకూడదని కేంద్రం హెచ్చరించింది. కోచింగ్ కేంద్రాలు చేసే 100 శాతం జాబ్ గ్యారెంటీ, 100 శాతం సెలెక్షన్ వంటి తప్పుడు ప్రకటనలను నియంత్రించేందుకు కేంద్రం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ విషయంలో కేంద్ర వినియోగదారుల భద్రత సంస్థకు అనేక ఫిర్యాదులు వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. తమ సక్సెస్ రేటు, సివిల్స్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు తీసుకున్న కోర్సులు మొదలైన విషయాల గురించి కోచింగ్ సెంటర్లు ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల నుంచి కొంత సమాచారాన్ని దాస్తుండడం మేము గమనించాము. అందువల్ల వాటి నిర్వాహకుల కోసం పలు మార్గదర్శకాలు రూపొం దించాము అని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే వెల్లడించారు.



కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే ప్రకటనలనేవి వినియోగదారుల హక్కులను దెబ్బతీయకూడదని ఆమె అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటికి ఇప్పటికే జరిమానాలు విధించామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం రూపొందించిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారికి వినియోగదారుల రక్షణ చట్టం కింద పెద్ద మొత్తంలో జరిమానా విధిసామని అధికారులు పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్లు అందించే కోర్సులు, వాటి వ్యవధికి సంబంధించి తప్పుడు ప్రకటనలు చేయకూడదు. అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనతర్వాత వారిరాత పూర్వక అనుమతి లేకుండా కోచింగ్ సెంటర్‌లు అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఉపయోగించ కూడదు. కోర్సుల గురించి ముఖ్యమైన సమా చారాన్ని బహిర్గతం చేయాలి. చాలా మంది యూపిఎస్సీ అభ్యర్థులు సొంతంగా చదువుకొని ప్రిలిమ్స్, మెయిన్స్ క్లియర్‌చేసి, కేవలం ఇంటర్వ్యూలకు మాత్రమే కోచింగ్ తీసుకుంటారు. అటువంటి విషయాలను కోచింగ్ సెంటర్లు బహిరంగంగా తెలియజేయాలి. ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులు తమ వద్ద ఏ కోర్సులో శిక్షణ తీసుకున్నారో తెలియజేయాలి. చట్టబద్ధంగా అనుమతి తీసుకున్న భవనాల్లో మాత్రమే కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అభ్యర్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, భద్రత కల్పించాలి.



# హిందీ సహా భారతీయ భాషల్లో అందుబాటులోకి వైద్య విద్య

**లక్నో, నవంబరు 13:** త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటులోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని రాబోయే అయిదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకుపైగా ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు బడుగు బలహీన వర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. బీహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగాదర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. బీహార్‌లో నితీష్‌కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు.

# రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రమాదకర కుట్రలు

## జార్ఖండ్‌ప్రచారంలో ప్రధానిమోడీ

**దేవ్‌ఘర్, నవంబరు 13:** రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ప్రమాదకర ఉద్దేశ్యాలు బయటపడుతున్నాయని ప్రధాని మోడీ ఆరోపించారు. జార్ఖండ్ ఎన్నికలప్రచారంలో ప్రసంగించిన ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లపై కాంగ్రెస్‌పార్టీ కుట్రలుచేస్తోందన్నారు. ఎస్సీ,ఎస్టీ, ఒబిసి కులాల రిజర్వేషన్లను లాగేసుకోవాలని కాంగ్రెస్ పార్టీచూస్తోందని ఆరోపించారు. సారత్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో పదేపదే రిజర్వేషన్ విధానాలను వ్యతిరేకిస్తోందని కాంగ్రెస్ యువరాజయితే ఇప్పటికే రాజర్వేషన్లు ఎత్తివేస్తామని ప్రకటించేసారని గుర్తుచేసారు.

కాంగ్రెస్ పార్టీ సుప్రీం లీడర్ తండ్రి రాజీవ్‌గాంధీ సైతం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారని అందువల్లనే ఆయన ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చవిచూసారన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకూ కూడా కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంలో సరైనమెజార్టీ సాధించ లేకపోయిందని రిజర్వేషన్ల రద్దు అంశంపై ఇప్ప టికీ ఆ పార్టీ మేలుకోలేక పోతోందని జాలి పడ్డారు. ఇప్పటికీ రాష్ట్రాల్లోకూడా ఎస్సీఎస్టీ ఒబిసి జనాభాయే ఎక్కువ అనికాంగ్రెస్ అందువల్లనే అక్కడ తుడిచిపెట్టుకుపోతున్నదని అన్నారు. ఎస్సీ,ఎస్టీ ఒబిసి కులాలను విభజిం చేందుకు కాంగ్రెస్‌కుట్రచేస్తోందని ఎన్నికలపై వారి ప్రభావాన్ని తుడిచిపెట్టేందుకు ప్రణాళికలు రచిస్తోందని అన్నారు. మీకళ్లల్లో దుమ్ముకొట్టేం దుకు ప్రయత్నిస్తోందని, మీ సమిష్టిశక్తిని నిర్వీర్యం చేసేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోందని అన్నారు. ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని, మేలుకోవాలని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రాంతీయ పార్టీలపై మోడీ మరింతగా ధ్వజమెత్తారు. జార్ఖండ్ ముక్తిమోర్చా, కాంగ్రెస్, రాష్ట్రీయజనతాదళ్ పార్టీలు కేవలం వారి సొంత కుటుంబాల శ్రేయస్సు కోసం మాత్రమే పనిచేసాయని రాష్ట్రంపై శ్రద్ధలేదని అన్నారు. జెఎంఎం అయినా, కాంగ్రెస్ అయినా,ఆర్జేడి అయినా కూడా వారి కుటుంబశ్రేయస్సే వారికి ముఖ్యమన్నారు. అయితే బిజెపి అయినా తానయినా కూడా మీ కుటుంబశ్రేయస్సే ముఖ్యమని భావిస్తామని అన్నారు. జార్ఖండ్‌లో ఉన్న వనరులను ఈ రెండుపార్టీలు దోపిడీచేస్తున్నాయన్నారు.

జెఎంఎం కాంగ్రెస్ మీజలాలను తరలించాయని, మీ అడవులను దోచేసాయని, మీ భూమిని తసనకరించాయని, మీ ఇసుక, మట్టి, మీ బొగ్గును సైతం చోరీచేసేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిజన పుత్రికలను అవమానిస్తున్నారని, ఒక గిరిజన పుత్రికను రాష్ట్రపతిని చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తే కాంగ్రెస్ పార్టీఆమెను ఓడించాలని శతవిధాలా ప్రయత్నించిందని, ఇప్పటికీ కూడా వారు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అవమానిస్తూనే ఉన్నారని గుర్తుచేసారు. జార్ఖండ్‌లోని విదేశీయుల చొరబాట్లను పూర్తిగా కట్టడిచేస్తామన్నారు. సంతాల్ వంటిప్రాంతాల్లో ఈచొరబాట్లు మరింతగా పెరిగాయని, జెఎంఎం నేతలు వాటిని ప్రోతనసహిస్తున్నారన్నారు. రోటీ, బేటీ, మాటిల పరిరక్షణ బిజెపి కర్తవ్యం అని అన్నారు.

# కేన్సర్ వైద్యునిపై రోగి సహాయకుడి దాడి

**చెన్నై, నవంబరు 13:** తమిళనాడుప్రభుత్వ డాక్టర్‌పై ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన ఒక మహిళకుమారుడు కత్తితో దాడిచేసాడు. ఈ దాడిలో డాక్టరుకు ఏడు కత్తిపోట్లు తగిలాయి. యువకుడి తల్లికి ఇదే డాక్టర్ కేన్సర్ చికిత్సను అందిస్తున్నారు. తల్లితరపున సహాయకుడిగా ఆసుపత్రికి వచ్చిన ఈ యువకుడు ఆంకాలజిస్టు అయిన వైద్యునిపై దాడిచేసాడు.

వైద్యుడు కూడా గుండెజబ్బు ఉన్న మనిషి కావడంతో ఛాతి ఎగువ భాగంలో తీవ్ర గాయాలకు లోనయ్యాడు. ప్రస్తుతం ఆతడు ఐసియులో చికిత్సపొందుతున్నాడు. ఆయన పరిస్థితి ప్రస్తుతం స్థిరంగానే ఉందని ఆరోగ్యమంత్రి మా సుబ్రహ్మణియన్ చెప్పారు. సీనియర్ డాక్టర్ ఒకరు మాట్లాడుతూ తన సహచరునికి పేస్‌మేకర్ అమర్చారని ఆయన తలవెనుకవైపున ఇపుడు కత్తిగాటుపడిందని పొత్తికడుపులో కూడా కత్తిపోట్లు ఉన్నట్లు తెలిపారు. ఔట్‌పేషెంట్ విభాగంలో ఈ సంఘటన జరిగింది. పోలీసులు వెంటనే అప్రమత్తం అయి ఆతడిని అరెస్టు చేసారు.

కలైనార్ సెంటెనరీ ఆసుపత్రిలోని ఒపిడి విభాగంలోజరిగిన సంఘటనపై వైద్యులందరూ తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. చికిత్సలో వైద్యుడు తన తల్లికి సరైన మందులు ఇవ్వలేదన్న అనుమానంతో ఆ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. 26 ఏళ్ల ఈయువకుడుదాడి తర్వాత తప్పించుకోడానికి ప్రయత్నించాడు. అయితే అక్కడే ఉన్న సిబ్బంది ఆతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ వెంటనే విచారణకు ఆదేశించారు. వైద్యునికి తక్షణ సాయం అందిస్తామని చెప్పారు. మరోసారి ఈ దాడులు జరక్కుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యులసేవలు కొనియాడదగినవని వారి భద్రత కూడా మా కర్తవ్యమని స్టాలిన్ పేర్కొన్నారు. ఈసంఘటనతో ఆసుపత్రిలోని వైద్యులు నిరసన ప్రదర్శనను ప్రారంభించారు.

నాన్ ఎమెర్జన్సీ సేవలన్నింటినీ సస్పెండ్‌చేసారు. భద్రతా లోపాలవల్లనే ఈ దాడి జరిగిందని, పోలీసులన్నా, చట్టాలన్న భయం లేకపోవడంవల్లనే వైద్యులపై దాడులు జరుగుతున్నాయని, ఆసుపత్రుల్లో భద్రతను మరింత పటిష్టంచేయాలని తమిళనాడు ప్రభుత్వ వైద్యుల సంఘం సభ్యుడు డా.ఆంటో ఉరేష్ అన్నారు.

# రేషన్ మాఫియాపై ఉక్కుపాదం

## - కూటమి అధికారంలోకి వచ్చాక 1010 కేసులు నమోదు
## - శాసనమండలిలో మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి, నవంబర్ 13, ప్రభాత'వార్త' :** బియ్యం అక్రమ రవాణా చేస్తున్న రేషన్ మాఫియాపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శాసనమండలి సమావేశాల్లో బుధవారం ఆయన ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకోసం అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమరవాణా చేస్తున్న వారిపై కూటమి అధికారంలోకి వచ్చాక 1010 కేసులు నమోదు చేశామని వెల్లడించారు. విచారణ అనంతరం అక్రమార్కుల అరెస్టులు చేస్తామని హెచ్చరించారు. ఈ అక్రమరవాణాలో ఎండియూ ఆపరేటర్ ప్రమేయం వుందన్నారు. కాకినాడలో 13 రైస్‌మిల్లులపై గతంలో తనికీలునిర్వహించి క్రిమినల్ కేసులు నమోదు చేశామని, అక్రమ రవాణా అడ్డుకోటానికి చెక్‌పోస్టులు కూడా ఏర్పాటు చేశామన్నారు. సంస్కరణలో భాగంగా జాయింట్‌కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీస్, రెవెన్యూ, సివిల్‌సప్లై అధికారులను కలిసి ఎన్‌ఓసి సర్టిఫికెట్ వుంటేనే పోర్ట్ అధికారులు బియ్యం ఎగుమతికి అనుతిస్తారన్నారు. రాష్ట్రంలో ఒకకోటి 48 లక్షల మంది రేషన్ కార్డుదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రతికుటుంబాన్ని ఆదుకోవాలనే ఆలోచనతో ఉచిత బియ్యాన్ని అందిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం రు.43ల 40 పైసలకు కొనుగోలుచేసి పేద ప్రజలకందిస్తున్న బియ్యాన్ని అక్రమ రవాణా చేయకుండా ప్రజలు కూడా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా రైస్‌మిల్లులన్నింటిపై జరుగుతున్న తనిఖీల్లో భాగంగా ఇటీవల కృష్ణా, గుంటూరు గోదావరి, పల్నాడుజిల్లాల్లో తానే స్వయంగా తనిఖీలు చేశామన్నారు. కాకినాడలో ఈసి చట్టం 1955 సెక్షన్ 67ఎ కింద మొత్తం 13కేసులు నమోదుచేశామన్నారు. అలాగే 51427110 మెట్రిక్ టన్నుల బియ్యంనిల్వలను స్వాధీనం చేసుకున్నామన్నారు. కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో, హైకోర్టు ఆదేశాల మేరకు నాన్‌పిడిఎస్ రైస్ 26488 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని 83కోట్ల 77లక్షల రూపాయల బ్యాంక్ గ్యారంటీతో విడుదల చేశామన్నారు. పిడిఎస్ రైస్ అక్రమ మళ్లింపులో కొంతమంది ఎండియు ఆపరేటర్ల ప్రమేయముందని, స్పష్టం చేశారు. అందులో భాగంగా కాకినాడు జాయింట్ కలెక్టర్ ఎనిమిదిమంది ఎండియు ఆపరేటర్లకు జరిమానా విధించారని, ఒక ఎండియు ఆపరేటర్‌ను తొలగించారన్నారు.

## రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రితో తాడిపత్రి ఎమ్మెల్యే భేటి

### - పెండేకల్లు కింద కాల్వలు పూర్తి చేయాలని మంత్రికి వినతి



మంత్రి రామానాయుడుని సచివాలయంలో కలిసిన ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి బుధవారం సచివాలయంలో రాష్ట్ర నీటి పాదరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిను ప్రత్యేకంగా కలసి తాడిపత్రి నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోమని కోరారు. ఈ మేర కు పూర్తి వివరాలతో మంత్రికి లేఖలు అందజేశారు. అదేవిధంగా పెండేకల్లు రిజర్వాయర్ దిగువ ఉన్నటి వంటి పూర్తి కానీ సాగునీటి కాలువలను త్వరితగతిన పూర్తి చేసేవిధంగా చూడాలని కోరారు. ఈ కాలువలు పూర్తి అయితే పెండేకల్లు మొదలుకొని తాడిపత్రి మండలం బోడాయి పల్లి గ్రామం వరకు సాగునీరు అందించవచ్చునని మంత్రికి ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి వివరించారు. ఇందుకు మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందిస్తూ వాటికి ఉన్న అడ్డంకులు తొలిగించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే తాడిపత్రి మున్సిపల్ జెసి ప్రభాకర్‌రెడ్డి బుధవారం సౌత్ కెనాల్‌కి నీరు వచ్చే తుంపెర సెట్టర్లు వద్ద టిడిపి నాయకులు, అనుచరులతో కలిసి పర్యటించి అక్కడ నీటి ప్రవాహానికి అడ్డుగా ఉ న్నటి వంటి ముళ్ల పొదలు పరిశీలించి పూడిక తీత తీసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సౌత్ కెనాల్ వల్ల పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతల పల్లి బొప్పేపల్లి, చెరువులకు సాగునీరు అందించ వచ్చని జెసి ప్రభాకర్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు.

## జోలెపట్టి హెచ్‌ఎంసి కాలువ మరమ్మతు పనులు చేపడతా

### టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** జోల బట్టి రైతుల వద్దకు వెళ్లి నిధులు సమీకరించి హెచ్‌ఎంసి కాలువ మరమ్మత్తు పనులు చేపడుతానని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. చిన్నచిన్న పనులకు కూడా ప్రభుత్వంపై ఆధారపడకుండా రైతులు, గ్రామ ప్రజలు ఎక్కడికి అక్కడ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మరమ్మత్తు పనులు చేసుకోవాల్సిన అవసరం ఎ ంతైనా ఉందని అందరూ ప్రభుత్వం అంటే ఎలా అని ఆయన రైతులను ప్రశ్నించారు. అనంతపురంజిల్లా నార్పల మండలం తుంపెర గ్రామం వద్ద హెచ్‌ఎల్‌సి కాలువ డీప్ కట్‌ను బుధవారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. సెట్టర్స్ సరిగా లేకపోవడం, కాలువలు గండి పడటాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తాడిపత్రి ముని ్స పల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సాగు,తాగునీరు లేకుంటే జీవనాధారం కష్టం అవుతుందన్నారు. రాబోవు కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువతకు ప్రధానంగా వ్యవసాయంమే ఆధారం అవుతుంది. భూములను అభివృద్ధి చేసుకుని సాగు కాలువలను మరమ్మత్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన రైతులకు సూచించారు. పుట్లూరు నుంచి తుంపెర గ్రామం వరకు ప్రతి రైతు వద్దకు వెళ్లి జోలపట్టి నిధులు సమీకరించి హెచ్‌ఎల్‌సి కాలువ మరమ్మత్తులు చేపడుతాం అన్నారు. మరమ్మత్తులు చేసి చివరి ఆయకట్టు వరకు హెచ్‌ఎల్‌సి నీరు తీసుకెళ్దాం అన్నారు. ఇందుకోసం ప్రతి రైతు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పంజాబ్ రాష్ట్రంలో రైతులు కాలువ మరమ్మత్తులు ఎలా చేపడుతారో రైతులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ కన్నుమూత



రాంపిళ్ల నరసాయమ్మ

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** బ్రిటిష్ వారి పరిపాలనకు వ్యతిరేకంగా వారిని దేశం నుంచి తరిమికొట్టాలనే దృఢ సంకల్పంతో బాంబులు సైతం తయారుచేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ బుధవారం ఉదయం కన్నుమూశారు. ఆమె వయసు 95 సంవత్సరాలు. ఆమె భర్త స్వర్గీయ రాంపిళ్ళ సూర్య నారాయణ కూడా ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు. నరసాయమ్మకి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె పెద్ద కుమారులు హనుమత్ పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ. రెండవ కుమారులైన రాంపిళ్ల జయ ప్రకాష్ స్వాతంత్ర సమర యోధుల వారసుల సంఘం జాతీయ కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు .ఇక మూడవ కుమారుడు గౌరీ శివశంకర్ కొత్తపేటలోని ప్రముఖ దేవాలయమైన పంచముఖ ఆంజనేయ స్వామి వంశపారంపర్య ధర్మకర్తగా ఉన్నారు. కుమార్తె తమ్మిన గౌరీ బాయి వ్యాపార రంగంలో సేవలు అందిస్తున్నారు. స్వాతంత్ర పోరాట సమయంలో సాయుధ పోరాటం ద్వారా తెల్లదొరలను ఎదుర్కోవాలనే లక్ష్యంతో తన భర్త సర్దార్ రాంపిళ్ళ సూర్యనారాయణ తో కలిసి ఆయన అర్ధాంగిగా విజయవాడ పాల ఫ్యాక్టరీ వద్ద ఎదురుగా ఉన్న కొండపై నరసాయమ్మ బాంబులు తయారు చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన బ్రిటిష్ ప్రభుత్వం నరసాయమ్మ సూర్యనారాయణ దంపతులపై బెజవాడ బాంబు కుట్ర కేసు పెట్టి అరెస్టు చేయడం జరిగింది. కొన్ని నెలలపాటు బ్రిటిష్ వారు నరసాయమ్మను జైలులో నిర్బంధించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో నాటి సమరయోధులతో కలిసి పెద్ద ఎత్తున పండుగ చేసుకున్న ఉదంతంలో నరసాయమ్మ పాల్గొన్నారు. అలాగే స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా గోవా దీవుల విముక్తి పోరాటంలో తన భర్త సూర్యనారాయణ తో కలిపి నరసాయమ్మ కూడా జైలు జీవితం గడిపారు. అప్పుడు జైలులో ఉన్న సమయంలో ఆమె రాంపిళ్ళ జయప్రకాష్ కు జన్మనిచ్చారు. అటుపై దేశ అభ్యున్నతికి గాంధీ మార్గమే ఉత్తమమని తలంచి గాంధీ దేవాలయాన్ని స్థాపించారు. గాంధీ దీక్షలను ప్రచారం చేశారు.

## శబరికి వచ్చే అయ్యప్ప భక్తులు మార్గదర్శకాలు పాటించాలి

### ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పి.ఎస్. ప్రశాంత్

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైనపంబా నదిని కలుషితం చేయకుండా శబరికి వచ్చే అయ్యప్ప భక్తులు కొన్ని మార్గదర్శకాలను పాటించాలని, సన్నిధానంలో స్వామి దర్శనానికి ఆన్ లైన్ లో టైమ్ స్లాట్ కేటాయించే సదుపాయాన్ని వినియోగించుకోవాలని ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు ఒక ప్రకటనలో వివరించింది. మండల మకరవిళక్కు 202425 సందర్భంగా దేవస్థానం ప్రధాన తంత్రీ జారీ చేసిన నియమ నిబంధనలను బోర్డు అన్ని రాష్ట్రాలకు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని అయ్యప్ప భక్తులకు ఒక ప్రకటన ద్వారా తెలియచేసింది. ప్రతిరోజూ సన్నిధానం చేరే భక్తుల సంఖ్య దాదాపు 70 వేల నుంచి 80 వేల వరకు ఉంటుందని అయితే, ఎంట్రీ పాయింట్ (ప్రవేశ ద్వారం) నుంచి కేవలం పది వేల మందికి మాత్రమే సన్నిధానం చేరే అవకాశం ఉన్నందున, భక్తులు ఆన్ లైన్ ద్వారా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని దేవస్థానం పేర్కొంది. భక్తులు ఆన్ లైన్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయాన్ని ఎంచుకోవచ్చని దేవస్థానం తెలిపింది. పంబ ఎంట్రీ పాయింట్ వద్ద బుకింగ్ సౌకర్యాన్ని వినియోగించుకునే భక్తులు ఆధార్ కార్డు తీసుకుని రావాలని, విదేశీ భక్తులైతే తమ పాస్ పోర్టు కాపీలను వెంట తీసుకుని రావాల్సి ందిగా పేర్కొంది. పవిత్రమైన పంబా జలాల్లో పర్యావరణాన్ని కాపాడటం కోసం ప్లాస్టిక్ ఇరుముడు కట్లను వినియోగించవద్దని దేవస్థానం తంత్రీ పేర్కొన్నారు. సన్నిధానం పవిత్రతను కాపాడుతూ ప్లాస్టిక్ వినియోగ రహిత వాతావరణాన్ని భక్తులు పాటించాలని తంత్రీ కోరారు. భక్తులు తమ దీక్షా వస్త్రాలను పంబా నదిలోకి విసిరి వేయరాదని, పంబా పవిత్రతను కాపాడుతూ, నదీ జలాలను పరిశుద్ధంగా ఉంచాలని దేవస్థానం కోరింది. భక్తుల సంఖ్య అధికంగా ఉండే దృష్ట్యా అందరికీ అయ్యప్ప దర్శనం జరిగేలా, ఏ ఒక్క భక్తుడు అయ్యప్ప దర్శనం చేసుకోలేకపోయాననే మాట రాకూడదనే దిశలో చర్యలు తీసుకుంటున్నామని, సహకరించాలని బోర్డు అధ్యక్షుడు పి.ఎస్. ప్రశాంత్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



వర్మకు నోటీసులు ఇస్తున్న పోలీసులు

## చంద్రబాబు, పవన్, లోకేశ్ పై సోషల్ మీడియా పోస్టులు పెట్టిన రాంగోపాల్ వర్మ

### వర్మకు స్వయంగా నోటీసులు అందించిన పోలీసులు

**విజయవాడ,నవంబరు 13,ప్రభాత వార్తప్రతినిధి:** సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ప్రకాశం జిల్లా పోలీసులు నోటీసులు జారీ చేశారు. నేడు హైదరాబాద్ వెళ్లిన ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసులు... హైదరాబాదులోని రామ్ గోపాల్ వర్మ నివాసంలో నోటీసులు అందించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ పై అభ్యంతరకర పోస్టులు పెట్టారంటూ వర్మపై టీడీపీ మద్దిపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రామలింగం ఫిర్యాదు చేశారు. దాంతో ఆయనపై మూడ్రోజుల కింద మద్దిపాడు పోలీస్ స్టేషన్ లో ఐటీ చట్టం కింద కేసు నమోదైంది. ఈ క్రమంలో, నవంబరు 19న మద్దిపాడు పీఎస్ లో విచారణకు రావాలంటూ పోలీసులు ఇవాళ నోటీసులు అందించారు. వర్మ స్వయంగా నోటీసులు అందుకున్నారు.



## అమర రాజాకు 12 బంగారు పతకాలు

**రేణిగుంట, నవంబరు 13 ప్రభాతవార్త:** రేణిగుంట మండలం కరకంబాడి అమర రాజా సంస్థకు అంతర్జాతీయ స్థాయిలో శ్రీలంక దేశం కొలంబోలో క్వాలిటీ కంట్రోల్ పోటీల్లో 12 బంగారు పతకాలు లభించాయి. దాదాపు ప్రపంచ వ్యాప్తంగా 14 దేశాల నుంచి 800 టీములు 5 వేల మంది సభ్యులు పోటీల్లో పాల్గొన్నాయి. పోటీల్లో పాల్గొన్న అమర రాజా టీం సభ్యులు అమరరాజా సంస్థ ఉద్యోగుల భద్రత కోసం చేపడుతున్న చర్యలు, ఉత్పత్తుల సమయంలో ఉద్యోగులకు కల్పిస్తున్న భద్రత తదితర అంశాలను చక్కగా వివరించారు. కాలుష్య రహిత విధానంతో ఉత్పత్తులు ఎలా దిగుమతి చేయాలో అద్భుతంగా ప్రసంగించారు. పతకాలు రావడానికి కృషి చేసిన అమర రాజా సంస్థ సభ్యులకు, ఉద్యోగులకు, కార్మికులకు, అమర రాజా సంస్థల పౌండర్ చైర్మన్ గల్లా రామచంద్రనాయుడు, చైర్మన్ గల్లా జయదేవ్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ హర్షవర్ధన్ గౌరినేని, చీఫ్ ఆపరేషన్ మేనేజర్ నరసింహనాయుడు, అమర రాజా సంస్థల యాజమాన్య ప్రతినిధులు, వివిధ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీలు అభినందిస్తూ ప్రతి విజయం తమ సంస్థ పని సంస్కృతి అయిందని అమర రాజాకే నిదర్శనమని తెలిపారు.

## టిడిపి హయాంలో 1.5లక్షల టీచర్ పోస్టులు భర్తీ

### మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,నవంబర్ 13,ప్రభాతవార్త :** ప్రజాదర్బార్‌లో డిఎస్సీ ్స 1998కా ్వలిఫైడ్ అభ్యర్థులు నన్ను కలిశారు.1998డిఎస్సీ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న 4,534పోస్టుల్లో 3939పోస్టులు భర్ ీ_చేశారు. ఇంకా 595పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది,ఇంకా ఎక్కువ ఉన్నాయని సభ్యులు చెబుతున్నారు.పరశీలించి న్యాయం చేస్తామని రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు.1998డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు పోస్టింగ్స్ విషయమై బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ ఎంటిఎస్ కింద నియమితులైన అభ్యర్థులకు నిబంధల ప్రకారం ఎటువంటి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఉండవు,వారికి రిటైర్‌మెంట్ వయస్సు 60సంవత్సరాలు సభ్యులు లేవనెత్తిన సమస్యపై ముఖ్యమంత్రితో చర్చించి ని ర్ణయం తీసుకుంటాం.గతంలో టిడిపి ఎప్పుడు అధికారంలో ఉన్నా విద్యను బాధ్యతగానే చేపట్టింది.గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 11డిఎస్సీలు, నిర్వహించి 1.5లక్షల టీచర్ పోస్టులు భర్ ీ_చేశం.అందులో 9డిఎస్సీలు చంద్రబాబు హాయాంలోనే నిర్వహించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం మెగా డిఎస్సీ ఫైలుపైనే పెట్టారు.అభ్యర్థుల విన్నపాల మేర తొలుత టెట్ నిర్వహించారు.త్వరలోనే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ళలో ఒక్కటీచర్ పోస్టు కూడా భర్తీచేయలేదు.గతంలో ఎన్నడూ లేనివిధంగా కూటమి కి ప్రజలు 93శాతం సీట్లు ఇచ్చారు.నిరుద్యోగులంతా మనవైపు ఆశగా ఎదురు చూస్తున్నారు.

ముఖ్యమంత్రి నన్ను ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్‌గా నియమించారు.ఇచ్చిన హామీ మేరకు ఐదేళ్ళలో 20లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళికాబద్ధంగ ముందుకెళతాం. గతంలో డిఎస్సీపై పడిన కేసులను స్టడీ చేసి,లీగల్ లిటిగేషన్ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించాం,. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరలో బెస్ట్ డిఎస్సీ నోటిపికేషన్ ఇస్తాం.వచ్చే ఏడాదికి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులన్నీ భర్తీచేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## రాష్ట్ర డిప్యూటీ స్పీకర్‌ను అభినందించిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు



రఘురామకృష్ణమరాజును సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా నియమితులై ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజును బుధవారం అమరావతిలో ఉమ్మడి అనంతపురం జిల్లా శాసనసభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వంపై గతంలో రఘురామకృష్ణమరాజు ఎంపిగా పలు విమర్శలు గుప్పించి ఫైర్ రబాండ్‌గా గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే. ఎన్నికల ముందే వైసీపీ నుంచి టిడిపిలోకి చేరి ఉ ండి నియోజకవర్గంలో నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మంత్రి సత్యకుమార్ యాదవ్, తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యుడైన మడకశిర ఎ మ్మెల్యే ఎంఎస్.రాజు, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం తదితరులు డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైన రఘురామకృష్ణంరాజుకు పట్టు శాలువా, బొకేతో అభినందించారు.

## ఉద్యోగ భద్రత కల్పించండి ఔట్‌సోర్సింగ్ గురుకుల టీచర్ల వేడుకోలు

**విజయవాడ, నవంబర్ 13, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్‌సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. బుధవారం విజయవాడ ధర్నా చౌక్‌లో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతు నిర్వహించిన కార్యక్రమంలో ఏపిటిడబు ్యఆర్ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ నేత జె మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదనవ్యక్తం చేశారు.

ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్‌సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 లేదా 2015 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్‌సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు, పలువురు గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

## వేదమంత్ర పఠనంతో ప్రత్యేక పూజలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 13, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు బుధవారం నిర్వహించారు. కైకశ ద్వాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. సహస్ర దీపాలంకరణ సేవలో విజయవాడ డిసిపి గౌతమి శాలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షిణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఇక బిల్వార్చన సేవను ఈనెల 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

## ప్రశ్నోత్తర సమావేశం నిర్దిష్ట వ్యవధికి పరిమితమైంది, దీర్ఘ ప్రసంగాలకు కాదు :అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**విజయవాడ నవంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రశ్నోత్తర సమావేశం నిర్దిష్ట వ్యవధికి పరిమితమైందని ఏపీ అసెంబ్లీ స్పీకరు అయ్యన్న పాత్రుడు స్పష్టం చేసారు.ముందు రాసిచ్చిన ప్రశ్నలకు మంత్రులు క్లుప్తంగా సూటిగా బదులిస్తారన్నారు.ఒన అంశంపై ప్రశ్నించడమంటే ప్రసంగాలు చేయడం కాదని,విషయాన్ని మరిచి మరో దిశకు పోవడం సరికాదన్నారు.ఎంఎల్‌ఏలు అడిగిన ప్రతి ప్రశ్నకు అవునయితే అవును,కాదంటే కాదు,సమస్యల పరిష్కరంపై మంత్రులు లిఖిత పూర్వకంగా బదులిస్తారన్నారు.ఈ విషయాన్ని ఎంఎల్‌ఏలు గ్రహించాలన్నారు.జీరో అవర్ సమయం ఇవ్వాలన్నారు.ఇక ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం రెండవ రోజున ఉదయం 9 గంటలకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి,.ప్రభుత్వం అసెంబ్లీలో మూడు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఏపీ పంచాయితీ రాజ్ బిల్లు-2024ను అసెంబ్లీలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తరపున మంత్రి పొంగూరు నారాయణ ప్రవేశపెట్టారు. ఏపీ మున్సిపల్ బిల్లు-2024 ను మంత్రి నారాయణనే అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల బిల్లు -2024ను అసెంబ్లీలో మంత్రి



పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు.అవర్‌తో అసెంబ్లీ ప్రారంభం అయింది. ఇవాళ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు సమయం జరిగింది.. చింతలపూడి ఎత్తిపోతల పథకం, వీధికుక్కల బెడద గ్రామవార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు ,విశాఖలో మెట్రోరైల్ నిర్మాణం ఇరిగేషన్ కాలువల ఆధునీకరణ రాష్ట్రంలో జాతీయ విద్యాసంస్థలు ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీల భర్తీ గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, డీఎస్సీ -1998 అంశాలపై ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి.వీధి కుక్కల బెడదపై శాసనసభ్యులు మందరపు విజయ్‌కుమార్,బత్తుల బలరాయకృష్ణ ప్రశ్నించారు.శాసనసభ్యులు కూనరవికుమార్, మిరియాల శిరీషాదేవి,రెడ్డప్పగారి మాధవి,తంగిరాల సౌమ్య, నీలవాల విజయశ్రీ, గౌరు చరితా రెడ్డిలు మహిళా రక్షణ కార్యదర్శుల సేవలను సరిగ్గా వినియోగించడానికి ప్రభుత్వం చేపట్టే చర్యల గురించి ప్రశ్నించారు.సచివాలయాల్లోని మహిళా పోలీస్ జాబ్ చార్ట్ పై అసెంబ్లీలో చర్చకు వచ్చింది. మహిళా పోలీసులకు పోలీసు శాఖతో సంబంధం ఉందా అని ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రశ్నించారు. వారు పనిచేసేది ఎంపీడీవో కానీ సెలవు ఇవ్వాల్సింది లోకల్ సీఐ అని ఆ గందరగోళాన్ని నివారించాలని కోరారు. సరైన శిక్షణ కూడా లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా పోలీసులను ఉమెన్ వెల్ఫేర్ శాఖలో కొనసాగించాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. సభ సూచనలను తీసుకుని పోలీసు శాఖతో చర్చించి మహిళా పోలీసుల కొత్త జాబ్ చార్ట్ ఇస్తామని హోం మంత్రి అనిత వివరించారు. రాష్ట్రంలో మహిళ,పిల్లలపై మానభంగాలు, హత్యలు, దాడులు పెరిగిన విషయం వాస్తవమా అని ఎంఎల్‌ఏలె దాసరి సుధ, తాటిపర్తి చంద్రశేఖర్, బి,విరుపాక్షి ప్రశ్నించారు. కాంప్రమొబిలి ప్లాన్, విశాఖ మెట్రో రైలు గురించి పల్లా శ్రీనివాసరావు,పీజీవీఆర్ నాయుడు,వెలగపూడి రామకృష్ణ ప్రశ్నించారు ఎర్రకాలువకు వరదల్లో కలిగిన నష్టంపై తాడేపల్లి గూడెం ఎంఎల్‌ఏ బాలిశెట్టి శ్రీనివాస్ ప్రశ్నించారు.

# ప్రత్యర్థి యూనియన్ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టండి



## సమీక్షా సమావేశంలో ఎన్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య

**గుంతకల్లు రైల్వే,నవంబరు 13,ప్రభాతవార్త:** గత ఆరు దశాబ్దాలుగా రైల్వే కార్మికుల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా బాధ్యతా యుతమైన పాత్రను ఎన్ఎఫ్ఐఆర్,దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ లు పోషించాయని ఈ కార్మిక సంఘాల జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య ప్రకటించారు. ప్రతిపక్షం రైల్వే కార్మికుల కోసం పనిచేసామని తాము ఏమి చేసామో వాటిని చెబుతూ కార్మికులకు చెబుతూ వివరించాలని ఆయన తమ యంత్రాంగాన్ని సూచించారు. ఎన్ఎఫ్ఐఆర్,దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ చేసిన కృషిని తద్వారా కార్మికులకు కలిగిన ప్రయోజనాలను కార్మికులకు విపులంగా వివరించి,ప్రత్యర్థి యూనియన్ అసత్య ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని మర్రి రాఘవయ్య అన్నారు. రైల్వే కార్మిక సంఘాల ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంతకల్లుకు విచ్చేసిన ఆయన స్థానిక రైల్వే ఇన్స్‌టిట్యూట్,డీజిల్ షెడ్‌లలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశాలలో జోనల్ అదనపు ప్రధాన కార్యదర్శి భరణి భాను ప్రసాద్,గుంతకల్లు డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు బాబు,ప్రభాకర్,డివిజనల్ సహాయ కుళ్లాయప్ప,డిప్యూటీ డివిజనల్ కార్యదర్శులు డి.ఎన్.రెడ్డి,మల్లికార్జునలతో కలిసి డివిజన్ పరిధిలోని 25బ్రాంచిల అధ్యక్ష,కార్యదర్శులు ప్రతినిధులతో సమావేశమై వారి వారి బ్రాంచిల పనితీరును అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రత్యర్థి కార్మిక యూనియన్ ఎన్నికల్లో గెలుపొందేందుకు ఎన్నెన్నో ఎత్తుగడలను,అసత్య ప్రచారాలను,ఆగడాలను,కుట్రలను పన్నుతుందని వీటిని సమర్థవంతంగా ఎదుర్కొని,ఎండగట్టి తిప్పికొట్టాలని వారు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో డివిజనల్ కేంద్రంలోని వివిధ బ్రాంచిల అధ్యక్ష,కార్యదర్శులు,ప్రతినిధులు ఎన్ బాలకృష్ణ,జహీర్ అక్రమ,రాబిన్ థామస్,షేక్ సుభానుల్లా,టి రాజ్‌కుమార్ జోసెఫ్,లింగన్న, అమృతరాజ్,గోపి మణికుమార్,ప్రకాష్‌బాబు,కె మల్లికార్జున,శ్రీరాం కుమార్‌తో పాటు డివిజన్ పరిధిలోని బ్రాంచిలకు చెందిన ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి ఎత్తిపోతల ద్వారా 2.15 లక్షల ఎకరాలకు నీరు

## - జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ నవంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** 2014-19లో గత టీడీపీ పాలనతో రూ.3038 కోట్లు ఖర్చుపెట్టి పెట్టి 40 పనులు పూర్తి చేశామని 2019-24 వైసీపీ పాలనలో కేవలం రూ.760 కోట్లు ఖర్చుపెట్టి 5 శాతం పనులు మాత్రమే చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు అసెంబ్లీ వేదికగా తెలిపారు. పట్టిసీమ, పురుషోత్తమ పట్నం , చింతలపూడి ఎత్తిపోతల పథకాలపై తమ అనుచరులతో ఎన్జీటీలో వైసీపీ కేసులు వేయించిందని చెప్పారు. 2021 డిసెంబర్‌లో వైసీపీ అధికారంలో ఉండగానే చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు ఎన్జీటీ రూ.73 కోట్ల పెనాల్టీ విధించిందని వెల్లడించారు. 3 నెలల్లో అనుమతులు తీసుకోవాలని చెప్పినా, పట్టించుకోకపోవడంతో 3 సంవత్సరాలు ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయన్నారు. భూసేకరణకు సంబంధించి సంబంధిత కలెక్టర్లు, ఆర్ అండ్ ఆర్ అధికారులతో 8 సార్లు సమీక్షలు చేశానని మంత్రి పేర్కొన్నారు. ఇంకా 934 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందని 4 రకాలుగా ఈ భూసేకరణను 3 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. రూ.2500 కోట్లతో మొదటి దశలో పనులు పూర్తి చేసి 3 లక్షల ఎకరాలకు సాగు నీరు, తాగు నీరు అందించేలా పనులు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారన్నారు. జల్లేరు రిజర్వాయర్‌ను వదులుకున్నాం పక్కన పెట్టాం అని చెప్పి ఇప్పుడు మా ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. 4 జిల్లాల్లో 11 నియోజకవర్గాల్లో 4.80 లక్షల ఎకరాలకు సాగు నీరు, 25 లక్షల మందికి తాగు నీరు అందుతుందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల ద్వారా నాగార్జున సాగర్ కింద ఉన్న 2.15 లక్షల ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. ఆ నీటిని శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా రాయలసీమకు ఉపయోగించుకోవచ్చని మంత్రి నిమ్మల



రామానాయుడు స్పష్టం చేశారు. ఎర్ర కాలువ ఆధునీకరణ పనులపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. 2014 లో గత టీడీపీ పాలనలో 6 వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న ఎర్ర కాలువను 20, 250 క్యూసెక్కులకు పెంచుతూ రూ.143 కోట్లు కేటాయించి ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు.

2018 లో భారీ వర్షాలకు ఎర్రకాలువ సామర్థ్యానికి మించి వరద రావడంతో గండ్లు పడ్డాయన్నారు. 2014-19 వరకు రూ.52 కోట్ల రూపాయలు పనులు చేశామని వెల్లడించారు. 2019-24 వైసీపీ పాలనలో ఎర్రకాలువ ఆధునీకరణకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు.

ఈ ఏడాది జులై లో వచ్చిన వర్షాలకు 98 ప్రాంతాల్లో ఎర్రకాలువకు గండ్లు పడ్డాయని తెలిపారు. నిధుల సమస్య ఉన్నా ఎర్రకాలువ ఆధునీకరణ పనులపై ప్రత్యేక దృష్టి పెడతామని మంత్రి స్పష్టం చేశారు.

# నెహ్రూ నాయకత్వంలో పడిన అడుగులే దేశాన్ని ఉన్నతస్థాయిలో నిలిపాయి

## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** పిల్లలకు సరైన విద్య, శిక్షణ, సంరక్షణ ఉంటే దేశానికి మూలస్తంభాలుగా నిలుస్తారని భావించిఆ దిశగా కార్యాచరణను అమలు చేసిన దార్శనికుడు జవహర్‌లాల్ నెహ్రూ అని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పిల్లలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి నెహ్రూ మదిలో మెదిలిన ఆలోచనలే దేశగతిని మార్చే విద్యా సంస్థలుగా నేడు సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. గురువారం భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన ఈ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. భారతదేశ ప్రప్రథమ ప్రధానిగా నెహ్రూ నాయ కత్వంలో పడిన తొలి అడుగులే నేడు మన దేశాన్ని ప్రపంచంలో ఉన్నత స్థాయిలో నిలిపాయన్నారు. పొరుగు దేశాలతో నెహ్రూ ఆచరించిన వ్యూహాత్మక, స్నేహపూర్వక విదేశాంగ విధానమే తర్వాతి పాలకులకు మార్గనిర్దేశనం చేస్తున్నదని తెలిపారు. భవిష్యత్ తరాలకు మన దేశ చరిత్ర, వారసత్వం, సంస్కృతి, తత్వాలను తెలిపే ఉద్దేశ్యంతో నెహ్రూ రాసిన 'ది డిస్కవరీ ఆఫ్ ఇండియా' పిల్లలను అత్యుత్తమంగా తీర్చిదిద్దే ప్రామాణిక గ్రంథమన్నారు. నెహ్రూ ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొక్కవోని సంకల్పంతో పనిచేస్తున్నదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# నాగర్‌కర్నూల్‌లో రక్షణ, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను స్థాపించాలి

## రక్షణ మంత్రిత్వ శాఖను కోరిన ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** దేశంలోనే అత్యంత వెనుకబడిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా నాగర్‌కర్నూల్‌లో ఆర్మీ సెలెక్షన్ సెంటర్, ఎన్‌సిసి ట్రైనింగ్ సెంటర్, ఆక్సిలరీ డిఫెన్స్ ప్రొడక్షన్ సెంటర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని ఎంపి మల్లు రవి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాగర్‌కర్నూల్ లోక్‌సభ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో ఢిల్లీలో సమావేశమయ్యారు. నాగర్‌కర్నూల్ ప్రాంతం ఆర్థిక, సామాజిక సమస్యలతో ఇక్కడి యువత దేశంలో పనుల కోసం వలసవెళ్ళుతారని వారికి సరైన ఉపాధి కల్పించి దేశ సంపద సృష్టిలో భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత ఎదుర్కొంటున్న ఉపాధి, నైపుణ్యాభివృద్ధి లోటు సమస్యలకు సరైన పరిష్కారం కల్పించడానికి వారికి నైపుణ్యం పెంచేదిశగా చర్యలు తీసుకోవాలని అని డాక్టర్ మల్లు రవి పేర్కొన్నారు. నైపుణ్య కేంద్రాల స్థాపన వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగు తుందని ఆయన ఆశాభావం వక్తంచేశారు. యువ తలో నైపుణ్యాలు పెంపొందితే వారి జీవన ప్రమాణాలు కూడా మెరుగయ్యే అవకాశం ఉం టుందని ఆయన అన్నారు. యువత చెడుమార్గం పట్ట కుండా దేశనిర్మాణంలో యువ తను భాగస్వా మ్యం చేసేందుకు దోహదం చేస్తుందని ఆయన వివరించారు. ఇది ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి కూడా అనుగుణంగా ఉంటుందని రాజ్ నాథ్ సింగ్‌కు చెప్పారు. ఈ కేంద్రాల ఏర్పాటుతో నాగర్‌కర్నూల్ ప్రాంతం సామాజిక ఆర్థికస్థాయి పెంపొందటమే కాకుండా యువతను శక్తివంతం చేస్తుందని, దేశ పురోగతికి సహకరించ గలదని డాక్టర్ మల్లు రవి పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలకు కేంద్ర రక్షణమంత్రి సానుకూలంగా స్పందించారని మల్లు రవి తెలిపారు.



# ఫార్మా కంపెనీపై కెటిఆర్ వ్యాఖ్యలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

## పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ సవాల్

**పరిగి నవంబరు 13, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గం లగచర్లలో ఏర్పాటు చేయబోతున్న ఫార్మా కంపెనీ పట్ల వ్యాఖ్యలు చేసిన కేటీఆర్‌పై పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. కొడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ఫార్మా కంపెనీని ఏర్పాటు చేస్తున్నారని, కేటీఆర్ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించేవిధంగా సీఎం రేవంత్‌రెడ్డి అల్లుడు కొరకే కంపెనీ ఏర్పాటు చేస్తున్నారనే అవాస్తవాలు పలుకుతున్నారని, పారిశ్రామికవాడను ఏర్పాటు చేసి కాలుష్యం లేని కంపెనీలకే అవకాశాలు అందించేలా సీఎం ప్రణాళిక రూపొందించారని అన్నారు. తద్వారా 50పైగా ట్రైనింగ్ సెంటర్లు, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు ఫార్మాసిటీని ఏర్పాటు చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బిఆర్ఎస్ నాయకులు అధికారులపై దాడి చేసేలా కుట్ర పన్నారని ఎమ్మెల్యే టిఆర్ఆర్ ప్రకటనలో తెలిపారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు నిరూపిస్తే పరిగి ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తానని లేదా సిరిసిల్ల ఎమ్మెల్యేగా కేటీఆర్ రాజీనామా చేయాలని సవాల్ చేశారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి లగచర్లలోని మండల యూత్ ప్రెసిడెంట్ అయిన సురేష్‌తో 40 సార్లు ఫోన్‌కాల్‌లో ఏం మాట్లాడారో బయటపెట్టాలని, అధికారులపై దాడి కేసులో ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే తెలిపారు.

# నేడు హైడ్రా కార్యకలాపాలపై సిపిఐ సదస్సు

## పేద, మధ్యతరగతికి ప్రత్యామ్నాయం చూపాలి

### పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళన కోసం ప్రారంభించిన హైడ్రా కార్యకలాపాలపై భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) నేడు(గురువారం) సెమినార్‌ను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో హైడ్రా కార్యకలాపాలు మూసీనది ప్రక్షాళన పేద, మధ్య తరగతికి ప్రత్యామ్నాయం అనే అంశంపై సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నేడు ఉదయం 10.00 గంటలకు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సెమినార్‌ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటనలో తెలిపారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథులుగా సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ జనసమితి(టీజేఎస్) అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రాం, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, సీనియర్ పాత్రికేయులు, ఆంధ్రజ్యోతి మాజీ సంపాదకులు కె. శ్రీనివాస్ హాజరవుతున్నారని తెలిపారు. హైడ్రా కార్యకలాపాల మూలంగా మూసీ ప్రక్షాళన ప్రభావిత బాధితులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, శ్రేణులు, శ్రేయోభి లాషులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను చెప్పాలని కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.

# మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులు

## డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తున్న షాపులకు నోటీసులు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణవ్యాప్తంగా డ్రగ్ కంట్రోల్ అధికారులు మెడికల్ షాపులపై కొరడా ఝుళిపించారు. బుధవారం ఉదయం మెరుపు దాడులు నిర్వహించారు. మెడిసిన్స్ ఎక్కువ ధరకు అమ్ముతున్నారనే ఫిర్యాదులతో తనిఖీలు నిర్వహించిన అధికారులు నిబంధనలు ఉల్లంఘించిన మెడికల్ షాపులకు నోటీసులు జారీ చేశారు. అలాగే, అసలు లైసెన్స్ లేకుండానే మెడికల్ షాపులు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు కఠినచర్యలకు ఉపక్రమించారు. కామారెడ్డి, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలలో తనిఖీలు నిర్వహించిన డ్రగ్ కంట్రోల్ అధికారులు అనుమతులు లేని డ్రగ్స్‌ను ఆయుర్వేద రూపంలో రోగులకు మెడికల్‌షాప్ యజమానులు విక్రయిస్తున్న వైనాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా అధికారులు షాకింగ్ విషయాలను కనుగొన్నారు. హైబీపీ కోసం నార్కోటిక్ టాబ్లెట్స్, కిడ్నీ స్టోన్స్ కోసం ధవ సిరప్, దయాబెటిస్ కోసం డికో టాబ్లెట్స్ లాంటి స్టెరాయిడ్స్‌ను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాప్‌ల నిర్వాహకులు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 21639 చోట్ల అధికారులు తనిఖీలు నిర్వహించారు.

346 మెడికల్ షాప్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లపై అధికారులు యాక్షన్ తీసుకున్నారు. సూర్యాపేటలోని ఎర్రపహాడ్‌లో ఇల్లీగల్‌గా నడిపిస్తున్న మెడికల్ షాప్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారుల సీజ్ చేశారు. అలాగే, భూదాన్ పోచంపల్లిలోని పోచంపల్లి దేశ్ ముఖ్‌లో ఆర్ఎంపి వద్ద 30 రకాల నకిలీ మం దులను సీజ్ చేశారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో నకిలీ మెడిసిన్స్ తయారుచేసే, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇటీవల వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ సంబంధిత అధికారులను ఆదేశించారు. మెడికల్ షాప్స్‌తో పాటు ఫార్మా ఇండస్ట్రీస్ డ్రగ్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ మెడికల్ హాల్స్‌లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిం చాలని సూచించారు. అవసరమైతే అదనపు డ్రగ్ ఇన్స్‌పెక్టర్లను నియమించుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు. మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అధికారులు విస్తృతంగా దాడులు చేప ట్టారు. ఈ దాడుల్లో అనేక షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. మరికొన్ని ప్రాంతాల్లో కూడా దాడులు కొనసాగుతాయని చెప్పారు. అనుమతులు లేని డ్రగ్స్‌ను విక్రయిస్తున్న వారిపై కఠినచర్యలు తప్పవని ఈ సందర్భంగా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్ నాయకులకు అరబ్‌దేశాల తరహా శిక్షలు వేయాలి

## రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఈరవత్రి అనిల్

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నాయకులకు అరబ్ దేశాలను పోలిన శిక్షలు వేయాలని తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సొమ్ము దుర్వినియోగం చేశారని, బాప్ ఏక్ నెంబర్, బేటా దస్‌నంబర్‌హై అన్నట్లు కేసీఆర్, కేటీఆర్ గతంలో వ్యవహరించారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రకటనలను చూపెట్టి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనలు అంటూ బిఆర్ఎస్ అబద్ధాలు చెప్తోందని ఆయన ఆరోపించారు. అబద్ధాలు మాట్లాడడానికి కేటీఆర్‌కు సిగ్గుండాలి, ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వ మని ఆయన గతాన్ని గుర్తుచేశారు. తెలంగాణ ఖాజానాను దోపిడీ చేసి పెద్దఎత్తున సంప దలను పోగు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. అబద్ధానికి ప్యాంటు, షర్ట్ తొడిగి ఇది ఎవరని చాట్ జీపీటీని అడిగితే బీఆర్ఎస్ నాయ కులైన కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులే అని సమాధానం వస్తుందని ఆయన అన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాల కొరత లేకుండా చూడాలి



## మంత్రి పొన్నం ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణవ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రవాణా శాఖకు సంబంధించిన లారీలు ఇతర వాహనాలు ఇబ్బది లేకుండా చూడాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఈమేరకు లారీలు ఇతర వాహనాలు ఇబ్బంది లేకుండా స్థానిక జిల్లా రవాణా అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్‌రాజ్‌ను మంత్రి పొన్నం ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాల కొరత లేకుండా రవాణా శాఖ తీసుకుంటున్న చర్యలపై మంత్రి అధికారులతో చర్చించారు.

జిల్లా కలెక్టర్లు, స్థానిక రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలనీ సూచించారు. ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదనీ,

అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతుల సమస్యలు తెలుసుకోవాలనీ, అవసరమైన చోట ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులను గత ప్రభుత్వం ఎన్నో రకాల ఇబ్బందులకు గురి చేసిందనీ, ఈసారి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ఆదేశించారు.

# ఆరు ఎయిర్‌బ్యాగ్‌ల భద్రతతో కొత్త మారుతిసుజుకి డిజైర్

## '3డి' ట్రినిటీ రియర్‌లాంప్ సిగ్నేచర్-360 హెచ్‌డివ్యూ కెమెరా ప్రత్యేకతలు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ డీలరు షోరూం లో భారతదేశపు ప్రముఖ మారుతీ సుజుకి రూపొందించిన ఆరు ఏయిర్ బ్యాగుల భద్రతతో కూడిన అత్యంత అధునాతన "ది ఆల్ న్యూ డిజైర్" మొదటి కారును ఆవిష్కరించి, వినియోగదారులకు విడుదల చేసింది.హైదరాబాద్ లోని నానక్‌రామ్‌గూడా షోరూమ్‌లో బుధవారం ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సమక్షంలో "ది ఆల్ న్యూ డిజైర్"ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ జీఎం కృష్ణ కె, ఎంజీఎం ఆంజనేయులుఎల్ టి డి, ఇతర వరుణ్ మోటార్స్ సిబ్బంది పాల్గొన్నారు.ఆల్‌న్యూ డిజైర్‌ను పరిచయం చేస్తూ, డిజైన్, ఖరీదైన ఇంటీరియర్స్‌తో డిజైర్ నేటి ప్రతిష్టాత్మక మరియు విజయవంతమైన వ్యక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉంది. అధునాతన జెడ్ సిరీస్ ఇంజన్ దీనిని భారతదేశపు అత్యంత ఇంధన సమర్థవంతమైన సెడాన్‌గా చేస్తుంది.మిరుమిట్లు గొలిపే న్యూడిజైర్ కీలకమైన లక్షణాలను కలిగి ఉంది:ప్రోగ్రెస్సివ్ డిజైన్: మిరుమిట్లు గొలిపే న్యూ డిజైర్ డైనమిక్, ప్రోగ్రెసివ్ డిజైన్‌ను కలిగి ఉంది, ఇది స్పష్టమైన రహదారి ఉనికిని తెలియజేస్తుంది. సొగసైన సిల్హౌట్ దాని విజువల్ అప్పీల్‌ని పెంచడమే కాకుండా విశేషమైన ఏరోడైనమిక్ ఎఫిషియన్సీకి దోహదపడుతుంది. డిజైర్‌లో లభించే మరో సెగ్మెంట్‌మొదటి ఫీచర్ 360 హెచ్ డి వ్యూ కెమెరా ఉంది . రియల్ టైమ్ వెహికల్ ట్రాకింగ్ మరియు రిమోట్ ఫంక్షనాలిటీని అందిస్తుంది. డిజైర్ మెరుగైన భద్రత మరియు అదనపు సౌలభ్యం కోసం టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ ని కూడా అంది స్తుం ది.సె గ్మెంట్ లీడింగ్ 22.86 సె.మి (9") స్మార్ట్‌ప్లే ప్రో+ ఇన్ఫో టైన్‌మెంట్ సిస్టమ్ అతుకులు లేని కనెక్టివిటీని అందిస్తోంది. అద నంగా ఇందులో క్రూయిస్ కంట్రోల్, యుఎస్ బి ఫాస్ట్ ఛార్జర్, 10.66 సె.మి (4.2") కలర్డ్ ఎంఐడి, వెనుక ఎసి వెంట్స్, రియర్ ఆర్మ్‌రెస్ట్, ఆటోమేటిక్ ఎయిర్ కండిషనింగ్ మరియు కీలెస్ ఎంట్రీ ఉన్నాయి, డిజైర్‌లోని ప్రతి ప్రయాణం ప్రీమియం, సౌకర్యవంతంగా, సౌకర్యవంతంగా ఉండేలా చూస్తుంది.కట్టింగ్ఎడ్జ్ భద్రత: 5 స్టార్ జి ఎన్ సిపి సేఫ్టీ రేటింగ్‌తో సరికొత్త మారుతి సుజుకి డిజైర్ అధునాతన

5వ తరం హియర్ టెక్ ప్లాట్‌ఫారమ్‌లో ఇంజినీరింగ్ చేయబడింది. మరియు మెరుగైన స్ట్రక్చర్ కోసం బాడీ షెల్‌లో హై టెన్సిల్ స్టీల్ మరియు అల్ట్రా హై టెన్సిల్ స్టీల్ వాడకంతో రీన్‌ఫోర్స్డ్ ఛాసిస్‌ను పొందుపరిచింది. సురక్షితమైన మరియు బలమైన డ్రైవింగ్ అనుభవం.ప్రామాణిక భద్రతా ఫీచర్లు 6ఎయిర్ బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్1 ( ఎస్‌పి), హిల్ హోల్డ్ అసిస్ట్, ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ (ఇబిడి)తో కూడిన యాంటీలాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఎబిఎస్) మరియు బ్రేక్ అసిస్ట్, 3పాయింట్ సీట్ బెల్ట్ రిమైండర్‌లు ఆల్‌న్యూస్కి సుజ్న్యూస్కిని బలోపేతం చేస్తాయి. భద్రతకు నిబద్ధత ప్రయాణీకుల రక్షణ.



గోవులను స్వాధీనం చేసుకున్న దృశ్యం

# గోవుల అక్రమరవాణాపై టాస్క్‌ఫోర్స్ దాడి

## ఐదు డిసిఎంల పట్టివేత

### 300 గోవులు గోశాలకు తరలింపు

**మిర్యాలగూడ, నవంబరు 13, ప్రభాతవార్త:** గోవులను అక్రమంగా వధశాలకు తరలిస్తున్న వారిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్కా సమాచారంతో బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని పలు చోట్ల ఐదు డిసిఎంలను అదుపులోకి తీసుకొని సుమారు 300 గోవులను రక్షించి సురక్షితంగా గోశాలకు తరలించారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ సమీపంలోని హనుమాన్ జంక్షన్ నుండి ఐదు డిసిఎంలలో 299 గోవులను అక్రమార్కులు ఐదు డిసిఎంలలో హైద్రాబాద్‌కు తరలించకపోతున్నారు. వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద సిబ్బంది కళ్లు గప్పి తెలంగాణలోకి ప్రవేశించారన్న పక్కా సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు జిల్లా ఎస్‌పి అదేశాలతో టాస్క్‌ఫోర్స్ బృందం, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ఒక వాహనాన్ని, ఈదులగూడ వద్ద రెండు వాహనాలను,మాడ్గులపల్లి వద్ద రెండు వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అందులో తరలిస్తున్న పశువులను సురక్షితంగా ధర్మపురం, యాదగిరిగుట్ట, శంషాబాద్, మాడ్గులపల్లి ప్రాంతాల్లోని రిజిస్టర్ గోశాలకు తరలించినట్లు డిఎస్‌పి తెలిపారు. ఈ దందాకు సంబంధించి డ్రైవర్, యాజమానులు వన్‌టౌన్ పరిధిలో భూక్య లింగ, ఎండి జాఫర్, మాడ్గుల పల్లి వద్ద రమావత్ మోహన్, నేనావత్ రఘు, నేనావత్ శ్రీనునాయక్, వట్టే రఘు, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో జుబేర్, జుక్రింద, ఎండి అక్బర్ తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ రవాణాకు సహకరించే వాహన యాజమానులపై కూడా చర్యలు తప్ప వని, ఇలాంటి దందాలకు వాళ్లు సహకరించకుండా దూరంగా ఉండాలన్నారు.

# కులగణన పేరుతో వ్యక్తిగత వివరాల సేకరణ తగదు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చేపడుతున్న కుల గణన సర్వే పేరుతో వ్యక్తిగత వివరాల సేకరణ తగదని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. దేశ జనాభా లెక్కలలో కులగణన చేర్చాలనే చర్చ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహిస్తుందన్నారు. ఈ సర్వే పత్రంలో కులంతో పాటు ఆస్తులు, రాజకీయ, వ్యవసాయ భూములకు సంబంధించిన వ్యక్తిగత వివరాలతో కూడిన ప్రశ్నలున్నాయని తమ్మినేని గుర్తు చేశారు. అటువంటి వివరాలను ఇవ్వడానికి ప్రజలు పలు అనుమానాలు, వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారని... అటువంటి ప్రశ్నలను మినహాయిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యక్తిగత ప్రశ్నలకు సంబంధించిన వివరాలు వెల్లడిరచడానికి ప్రజలు విముఖత వ్యక్తం చేస్తు న్నారన్నారు. కొన్ని చోట్ల ఎదురుతిరుగుతున్నట్లు, దాడులు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని తమ్మినేని ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డులు తొలగించడానికి, సంక్షేమ పథకాలు రద్దు చేయడానికే సర్వే చేస్తున్నారని ప్రజల్లో సందేహాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. కొన్ని చోట్ల అయితే సర్వే చేస్తున్న వారిని వేధింపులకు గురి చేస్తున్నారని.. సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను అనుమానించే సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో పై అంశాలపై ప్రభుత్వం స్పందించి, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని

# ఇంటర్ బోర్డు కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణఆదిత్య

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 13 మంది ఐఏఎస్ అధికారుల బదలీల్లో భాగంగా ఇంటర్‌బోర్డు కార్యదర్శి, ఇంటర్ విద్య డైరెక్టర్‌గా కృష్ణ ఆదిత్యను బదలీ చేశారు. బదలీపై వచ్చిన కృష్ణ ఆదిత్య బుధవారం ఇంటర్ విద్య డైరక్టర్‌గా,

ఇంటర్ బోర్డు కార్యదర్శిగా బాధ్యతలు స్వీక రించారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జ్‌గా సాంకేతిక, కళాశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న శ్రీదేవసేన ఇన్‌ఛార్జ్‌గా కొనసాగారు. 2014 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి కృష్ణ ఆదిత్య. కార్మిక శాఖ డైరక్టర్‌గా కొనసాగుతున్న ఆయనను ఇంటర్ బోర్డు కార్యదర్శిగా బదలీపై వచ్చారు.

# బిఆర్ఎస్ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 13, ప్రభాతవార్త:** కల్వకుంట్ల కుటుంబ సభ్యులు క్రిమినల్ మైండ్‌తో రాజకీయాలు చేస్తారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు.

బుధవారం అసెంబ్లీ ఆవర ణలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లు బరితెగించిన అధికార పక్షాన్ని చూశామని, నిరసనలు చేస్తే అరెస్టులు, హౌస్ అరెస్టులు చేసేదని, నాడు అప్రకటిత ఎమర్జెన్సీగా ఉండేదని ఇప్పుడు అవే మూకలు బరితెగించిన ప్రతిపక్షాన్ని చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే కుటుంబసభ్యులకు మాజీమంత్రి కెటిఆర్ పరామర్శ

**హైదరాబాద్ (పంజగుట్ట), నవంబరు 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం పట్నం నరేందర్ రెడ్డి నివాసానికి చేరుకని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మాజీ శాసనసభ్యుడు అయిన పట్నం నరేందర్‌రెడ్డి ఫిలింనగర్‌లో నివాసముంటున్నాడు. బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు. నరేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడంతో కేటీఆర్ ఆయన నివాసానికి చేకుని మీడియాతో మాట్లాడారు. కొడంగల్ నియోజకవర్గంలో రైతులకు అండగా ఉన్నందుకు పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేశారన్నారు. పోలీసులు మఫ్టీలో వచ్చి అరెస్ట్ చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. ఏ అర్హత లేకున్నా రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి లగుచర్ల గ్రామం వెళ్ళి గ్రామస్తులను బెదిరిస్తున్నారన్నారు.రైతులను అరెస్ట్ చేసి కొట్టారని, రాష్ట్రంలో పోలీసులు ప్రభుత్వ జీతం తీసుకుంటున్న పోలీసులు ఉన్నారా లేక రేవంత్‌రెడ్డికి ప్రైవేటు సైన్యంలా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి అల్లుడి కోసం పేదల భూములు గుంజుకుంటున్నారని ఆయన విమర్శించారు. రేవంత్‌రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోతుందన్నారు.

# 'జీబ్రా' గ్లిప్పింగ్ ట్రైలర్

టాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. జీబ్రా మూవీ నవంబర్ 22న థియేటర్లలోకి రానుంది. ఈరోజు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేశారు.




జీబ్రా మెగా ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కొన్ని ఫంక్షన్స్‌కి రావడం ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. ప్రేమతో పిలిస్తే వస్తాను. నాకు ప్రేమ కావాలి, అభిమానం కావాలి. ఇక్కడ ఆ ప్రేమ అభిమానం మెండుగా లభిస్తుంది. ఇక్కడున్న ప్రతి ఒక్కరూ అంత ప్రేమ అభిమానం కురిపిస్తుంటే అది ఆస్వాదించడానికి నేను వచ్చినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. పెద్ద సినిమాలు ఆడినంత మాత్రాన అది ఇండస్ట్రీ కాదు, ఇక్కడ అన్ని సినిమాలు ఆడాలి, షూటింగ్‌లు జరుపుకోవాలని, ఉపాధి కల్పించాలి, ప్రతి ఒక్కరూ కళకళలాడాలి, అప్పుడే పరిశ్రమ సజావుగా కొనసాగుతూ ఉంటుందనే నాలాంటి వాళ్లకు ఒక చిన్న బెరుకు వచ్చింది అన్నారు. హీరో సత్య దేవ్ మాట్లాడుతూ, అన్నయ్య(మెగాస్టార్ చిరంజీవి) ఎదురుగా ఉన్నప్పుడు నా నోట మాట రావడం లేదు. నాలుగు రోజులుగా చాలా ప్రిపేర్ అయ్యాను. కానీ ఆయన్ని చూసిన తర్వాత నాకు మాటలు రావడం లేదు. బిగ్గెస్ట్ ఫిల్మ్ ఇన్ మై కెరియర్. చాలా బిగ్ కాన్వాస్‌తో ఈ సినిమా నిర్మించారు. ఈ సినిమాకి అన్నయ్య వచ్చి మమ్మల్ని బ్లెస్ చేయడం నేను ఎప్పటికీ మర్చిపోలేను అన్నారు. డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మన బాస్, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ గాడ్ ఫాదర్, మనందరి హనుమంతుడు, మెగాస్టార్ చిరంజీవికి నమస్కారం. ఒక టీం కష్టపడి వర్క్ చేస్తే ఆ టీంని అభినందించడంలో, ప్రోత్సహించడంలో చిరంజీవి ఎప్పుడు ముందుంటారు అన్నారు. కన్నడ స్టార్ డాలీ ధనంజయ మాట్లాడుతూ, స్నేహ జీవి చిరంజీవికి హృదయపూర్వక నమస్కారాలు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా సినీ పరిశ్రమలకు వచ్చాను. అంచెలంచెలుగా ఈ స్థాయి వరకు వచ్చాను. ఏదైనా ఒక వైఫల్యం అన్నారు. నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ, ముందుగా మా బాస్ చిరంజీవికి నమస్కారం. సత్య దేవ్, డాలీ ఇద్దరూ హైలీ టాలెంటెడ్. ఇద్దరు కలిసి చేసిన సినిమా అద్భుతంగా ఉంటుందని నమ్మకం ఉంది అన్నారు. డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ మాట్లాడుతూ, చిరంజీవి జగదీక వీరుడు అతిలోకసుందరి, రుద్రవీణ ఈ రెండు సినిమాలన్నీ డిఫరెంట్ ఏజెస్‌లో చూశాను. ఈ రెండు సినిమాలు కూడా నాకు డిఫరెంట్‌గా ఇంపాక్ట్ చేశాయి అన్నారు. నిర్మాత ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవికి ధన్యవాదాలు. ఈ సినిమా కథ నచ్చే ఎంతో ఇష్టంగా చేయడం జరిగింది. ఈశ్వర్, మా హీరోలు అందరూ సపోర్ట్ చేశారు. కంటెంట్ చాలా అద్భుతంగా వచ్చింది అన్నారు. నిర్మాత దినేష్ సుందరం మాట్లాడుతూ, చిరంజీవి అన్ని సినిమాలన్నీ సపోర్ట్ చేస్తారు. చిరంజీవి వరల్డ్‌లోనే బిగ్ స్టార్. ఈ వేడుకకి ఆ దేవుడే చిరంజీవిని పంపించారని మేము అనుకుంటున్నాం. ఈ వేడుకకు వచ్చిన ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. తెలుగు ఆడియన్స్ మంచి కంటెంట్ ఉన్న సినిమాల్ని ఎప్పుడూ సపోర్ట్ చేస్తారు అన్నారు. నిర్మాత బాలసుందరం మాట్లాడుతూ, మెగాస్టార్‌కి థాంక్యూ సోమచ్. మెగా స్టార్ వలన మా హిట్ సినిమా బిగ్గర్ హిట్ సినిమా అవుతుంది. ఈశ్వర్ ఈ కథ చెప్పినప్పుడే ఇమ్మీడియేట్‌గా చేయాలని ఫిక్స్ అయ్యాం అన్నారు.

# మంచు మనోజ్ 'భైరవం' ఫస్ట్ లుక్

దర్శకుడు విజయ్ కనకమేడల డైరెక్ట్ చేస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ భైరవం బిగ్గెస్ట్ స్టార్ కాస్ట్‌తో స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ ఫస్ట్ లుక్ పోస్టర్స్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడ సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ హై బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం నుంచి గజపతి వర్మగా రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ఫస్ట్ లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు, ఇది సోషల్ మీడియా, ఫిల్మ్ సర్కిల్‌లలో సంచలనం సృష్టించింది. ఈ చిత్రం రాకింగ్ స్టార్ మనోజ్ మంచు బిగ్ స్క్రీన్ పై పవర్ ఫుల్ రిటర్న్‌ని సూచిస్తోంది. పోస్టర్‌లో, రాకింగ్ స్టార్ మనోజ్ మంచు గజపతి వర్మగా ఫెరోషియస్, రగ్గడ్ అవతార్‌లో కనిపించారు. పవర్ ఫుల్, ఇంటెన్స్ లుక్, బోల్డ్ ఫిజిక్, కమాండింగ్ స్క్రీన్ ప్రజెన్స్‌తో అదరగొట్టారు. ఈ పోస్టర్ క్యూరియాసిటీని రేకెత్తిస్తోంది. స్టైలింగ్ రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ఇంతకు ముందు చూడని పాత్రలో కనిపించబోతున్నారు. ప్రతి రివీల్‌తో భైరవం చుట్టూ ఉన్న ఉత్సాహం పెరుగుతోంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ లుక్ పోస్టర్లు భారీ అంచనాలను నెలకొల్పాయి. ఇప్పుడు, రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పోస్టర్‌తో, అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి. ప్రతి పాత్ర లేయర్డ్, రివర్టింగ్ స్టోరీలైన్‌ని సూచిస్తూ ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ ఇయర్ బిగినింగ్‌లో మనోజ్ మంచు మిరాయ్ టీజర్‌తో సంచలనం సృష్టించారు, మిరాయ్‌లో ది బ్లాక్ స్వోర్డ్‌గా అదరగొట్టారు. భైరవం గజపతి వర్మ పాత్రలో అతనిని తెలుగు సినిమాలో తన రూట్స్‌లోకి తీసుకువస్తుంది. ఈపాత్ర రాకింగ్ స్టార్ మనోజ్ మంచు డెడికేషన్‌ని ప్రజెంట్ చేయడానికి సిద్ధంగా వుంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పటికే భారీ అంచనాలను సెట్ చేసింది. మనోజ్ మంచు బోల్డ్ విజువల్, గ్రిటీ ఫీల్ డ్రామా, ఇంటెన్సిటీతో నిండిన కథను సూచిస్తుంది. భైరవంతో, రాకింగ్ స్టార్ మనోజ్ మంచు తన మార్క్ క్రియేట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. ఫస్ట్ లుక్ ప్రేక్షకులకు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని ప్రామిస్ చేస్తోంది. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ హరి కె వేదాంతం, మ్యూజిక్ కంపోజర్ శ్రీ చరణ్ పాకాల, ఎడిటర్ ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాశారు. నటీనటులు: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్

సాంకేతిక సిబ్బంది: స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విజయ్ కనకమేడల, సమర్పణ: డా. జయంతిలాల్ గడ (పెన్ స్టూడియోస్), సినిమాటోగ్రాఫర్: హరి కె వేదాంతం

ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, ఎడిటర్: చోటా కె ప్రసాద్, సంగీతం: శ్రీ చరణ్ పాకాల, డైలాగ్స్: సత్యర్షి, తూమ్ వెంకట్

సాహిత్యం: భాస్కర భట్ల, కాసర్ల శ్యామ్, చైతన్య ప్రసాద్, బాలాజీ, తిరుపతి

ఫైట్ మాస్టర్: రామకృష్ణ, నటరాజ్ మాడిగొండ

పబ్లిసిటీ డిజైనర్: సుధీర్

పీఆర్వో: వంశీశేఖర్.



# 15న 'కుబేర' ఫస్ట్ గ్లింప్స్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, నేషనల్ అవార్డ్‌విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియన్ మూవీ కుబేర ఫస్ట్ గ్లింప్స్ ఈ నెల 15న విడుదల కానుంది. తాజాగా విడుదలైన పోస్టర్ నాగార్జునను మెలాంకోలిక్ లైట్‌లో ప్రజెంట్ చేస్తూ, క్యారెక్టర్ ఎమోషనల్ డెప్త్‌పై అందరిలో ఆసక్తిని పెంచింది. క్యూరియాసిటీ క్రియేట్ చేసిన పోస్టర్‌లో నాగార్జున ఖరీదైన సోఫాలో కూర్చుని ఆలోచిస్తున్నట్లు కనిపించారు.



అతని చుట్టూ సంపద ఉన్నప్పటికీ, అతనికళ్ళలోని ఎమోషన్ ఒక కాంప్లికేట్ లైఫ్‌ని చూపిస్తున్నాయి. కుబేర నుంచి ఇప్పటికే విడుదలైన ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న క్యారెక్టర్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్‌లిమిటెడ్‌తో కలిసి ఎస్‌విసిఎల్ ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తున్న కుబేర సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో గ్రిప్పింగ్ యాక్షన్ థ్రిల్లర్. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో జిమ్ సర్భ్ కీలకపాత్ర పోషిస్తున్నారు. కుబేర షూటింగ్ పూర్తి కావొస్తోంది. పాటల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ ఇప్పటికే జరుగుతోంది. ఫస్ట్ గ్లింప్స్‌తో పూర్తి స్వింగ్‌లో ప్రమోషన్స్‌ని బిగెన్ చేయడానికి టీమ్ సిద్ధమవుతోంది. కుబేర తమిళం, తెలుగు, హిందీ భాషల్లో మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది.

# 'ఎన్‌బికె109' టైటిల్ టీజర్

కొన్నేళ్లుగా అపజయమెరుగకుండా వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, తన 109వ చిత్రం ఎన్‌బికె109 కోసం బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లితో చేతులు కలిపారు. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. నందమూరి అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదుచూస్తున్న ఈ చిత్ర టైటిల్ టీజర్‌కి ముహూర్తం ఖరారైంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకొని, ఎన్‌బికె109పై అంచనాలను రెట్టింపు చేశాయి. పోస్టర్లు, రెండు భారీ యాక్షన్ గ్లింప్స్‌లు అందరినీ కట్టిపడేశాయి. ముఖ్యంగా బాలకృష్ణను మునుపెన్నడూ చూడని కొత్త అవతారంలో దర్శకుడు బాబీ చూపిస్తున్న తీరుకి అందరూ ఫిదా అయ్యారు. టైటిల్‌తో పాటు, ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని విషయాలు తెలుసుకోవాలని అభిమానులు, సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈకార్తీక పూర్ణిమకి వారి నిరీక్షణకు తెరపడనుంది. తాజాగా టైటిల్ టీజర్ విడుదల తేదీని నిర్మాతలు ప్రకటించారు. కార్తీక పూర్ణిమ శుభ సందర్భంగా, నవంబర్ 15న ఎన్‌బికె109 టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. విభిన్న దుస్తులు ధరించి, ప్రత్యేకంగా రూపొందించిన ఆయుధాలను చేతబట్టిన బాలకృష్ణ లుక్ ఎంతో శక్తివంతంగా ఉంది. నెత్తురంటిన గొడ్డలిని పట్టుకొని, పొడవాటి జుట్టు, గుబురు గడ్డంతో బాలకృష్ణ నిల్చొని ఉన్న రూపం మరో స్థాయిలో ఉంది. ఈ ఒక్క పోస్టర్ సినిమాపై అంచనాలను ఎన్నో రెట్లు పెంచేలా ఉంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరా బాధ్యతలు నిర్వ హిస్తున్న ఈ చిత్రానికి సంచలన స్వరకర్త ఎస్.థమన్ సంగీతం అందిస్తున్నారు. కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా, ఎడిటర్‌గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నా రు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.



# 'రాబిన్‌హుడ్' టీజర్ విడుదల

హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యున్నత స్థాయి ప్రొడక్షన్, టెక్నికల్ వాల్యూస్‌తో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. మేకర్స్ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. రాబిన్‌హుడ్ టీజర్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న రాబిన్‌హుడ్ టీజర్ నవంబర్ 14న రిలీజ్ కానుంది. ఈ చిత్రాన్ని నవీన్ యెర్నేని, వై రవి శంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. సాయి శ్రీరామ్ డీవోపీగా పని చేస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. ఎంటర్ టైనింగ్ అడ్వంచర్ రాబిన్‌హుడ్ క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 20న గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదల కానుంది. నటీనటులు: నితిన్, శ్రీలీల, రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వెంకీ కుడుముల, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, సీఈవో: చెర్రీ, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీవోపీ: సాయి శ్రీరామ్, ఆర్ట్ డైరెక్టర్: రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరి తుమ్మల, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ బళ్లపల్లి, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, పబ్లిసిటీ డిజైనర్: గోపి ప్రసన్న పీఆర్వో: వంశీ శేఖర్.





సమంత నయా లుక్

# మాస్ కమర్షియల్ 'మట్కా'

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ ఖిమట్కాఖి. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్‌తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్‌కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న మట్కా నవంబర్ 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కరుణకుమార్ విలేకరులసమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**మట్కా కథకి ఆద్యం ఎక్కడ పడింది?**

మట్కా కథకి ఆద్యం ఒక ఫ్యామిలీ మ్యారేజ్ ఫంక్షన్‌లో పడింది. మా అత్తగారిది వైజాగ్. ఓమ్యారేజ్ ఫంక్షన్‌కి వెళ్లినప్పుడు ఫ్యామిలీ అంతా కూర్చుని పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నాం. మా వైఫ్ తరఫున బంధువుల్లో ఒక అతను పంటర్‌గా పని చేశాడు. ఏజెంట్స్ లా అన్నమాట. అప్పుడు ఫస్ట్ టైం ఈ మట్కా గేమ్ గురించి విన్నాను. ఆ మాటల సందర్భంలో వైజాగ్ లో నైట్ క్లబ్బులు, క్యాబరీలు ఉండేవని తెలుసుకున్నాను. నేనెప్పుడూ వైజాగ్ వెళ్ళినా జగదాంబతో ఆగిపోయావడిని. వైజాగ్ వన్ టౌన్ గురించి, అక్కడ కల్చర్ తెలుసుకున్నప్పుడు చాలా ఆసక్తికరంగా అనిపించింది. అక్కడి నుంచి అసలు ఈ గేమ్ ఎవరిది అనేది పరిశోధించడం మొదలుపెట్టాను.

**ఇందులో మీ మార్క్ చెప్పడానికి స్కోప్ దొరికిందా?**

మన దగ్గర అద్భుతమైన కథలు, సాహిత్యం వుంది. మనం తీసినన్నీ గొప్ప సినిమాలు ఎవరూ తీయలేదు. మాలపిల్ల అనే సినిమా అందరికంటే ముందు మనం తీశాం. గొప్ప సాహిత్యం, కథలు, కల్చర్ వున్న తెలుగు నేల మనది. తమిళం, మలయాళం కంటే సూపర్ రూటెడ్ కథలు మనదగ్గర వున్నాయి.

**మట్కా కథని చాలా పెద్ద కాన్వాస్‌లో చైల్డ్ వుడ్ నుంచి చెప్పడానికి కారణం?**

ఇది ఒక మనిషి లైఫ్ జర్నీ. వాసు బర్మా నుంచి వైజాగ్‌కి ఒక శరణార్థిగా వస్తాడు. వైజాగ్ లో ఉన్న పెద్ద పెద్ద పవర్ఫుల్ పర్సన్స్ అంతా బయట నుంచి వచ్చిన వాళ్లే. అప్పటి వైజాగ్ వెనుక ఉన్న క్రైమ్, గ్లామర్, కాస్మోపాలిటన్ కల్చర్ ఇవన్నీ కథలో భాగమే.



డైరెక్టర్ కరుణకుమార్

**మట్కా గురించి ఇప్పుడు జనరేషన్స్‌కి చాలామందికి తెలియదు కదా..అది తెలియజేసేలా మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

సినిమా చూడండి. 100 మీకు క్లియర్‌గా అర్థం అయిపోతుంది. ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని ఆ సీన్లన్నీ తీయడం జరిగింది. మట్కా ఎలా వచ్చింది.. దాన్ని ఎలా కొనసాగించారు? ఇవన్నీ చాలా క్లియర్‌గా మీకు అర్థం అవుతాయి.

**వాసు క్యారెక్టర్‌లో వరుణ్ తేజ్ ఎలాంటి పెర్ఫార్మెన్స్ ఇచ్చారు?**

ఇప్పుడే సినిమాని లాక్ చేసుకుని వచ్చాను. ఇది వరుణ్ తేజ్ గారి వన్ ఆఫ్ ది ఫైనెస్ట్ పెర్ఫార్మెన్స్. 20యేళ్ల తర్వాత కూడా మట్కానే ప్రస్తావిస్తారు. వరుణ్ గారు చాలా కూల్ పర్సన్. చాలా డెడికేషన్ తో వర్క్ చేశారు.

**మట్కా కోసం రతన్ ఖత్రి జీవితాన్ని ఎంతలా తీసుకున్నారు?**

ఇందులో రతన్ ఖత్రి జీవితాన్ని తీసుకోలేదు. ఆయన కథని ఆల్రెడీ ఒక వెబ్ సిరీస్‌గా తీరుస్తున్నారు. అది వెబ్ సిరిస్ గానే తీయాలి. సినిమాకి వర్కౌట్ అవ్వదు. ఇందులో ఒకటే సిమిలారిటీ ఏంటంటే.. రతన్ ఖత్రి పాకిస్తాన్ నుంచి ముంబై వచ్చారు. ఇందులో వాసు బర్మా నుంచి వైజాగ్ వస్తాడు.

**ఎన్ని రోజులు షూటింగ్ చేశారు? అనుకున్న బడ్జెట్ లోనే తీశారా?**

79 రోజులు షూటింగ్ చేశాం. ఇప్పటి వరకు నేను అన్ని సినిమాల్ని అనుకున్న బడ్జెట్‌లోనే పూర్తి చేశాను. ఈ సినిమాను కూడా అనుకున్న బడ్జెట్‌లోనే కంప్లీట్ చేశాం.

**మట్కా టెక్నికల్‌గా ఎలా వుంటుంది?**

ఈ సినిమా కోసం చాలా పక్కాగా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేసుకున్నా. ప్రతిదీ స్కెచ్ రెడీ చేసుకున్నాం. ఒక సీన్ పేపర్ మీద ఉన్నప్పుడే దానికి ఎలాంటి లైటింగ్ కావాలి, ఎలాంటి లెన్స్ వాడాలో డిసైడ్ చేసుకున్నాను.

# డిసెంబరు 25న 'రిస్క్-ఎ గేమ్ ఆఫ్ యూత్'

ఇరవై యేళ్ల క్రితం వచ్చిన 6 టీన్స్ సినిమాకు సీక్వెల్‌గా కొత్త కంటెంట్‌తో రిఫ్రెషింగ్ ఫీల్‌తో వస్తున్న సినిమా రిస్క్ ఏ గేమ్ అఫ్ యూత్. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ (జి కె) స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎటువంటి పాత్రనైనా అవలీలగా పోషించి, ప్రేక్షకులను మెప్పించే రాజీవ్ కనకాల, అనీష్ కురువిళ్ళ ఈ చిత్రంలో ప్రత్యేక నటన శైలితో కనిపించబోతున్నారు. యూట్యూబ్‌లో సంచలం సృటించిన మనసా.. చెలియా.. వంటి వీడియో ఆల్బమ్స్‌లో పాపులర్ అయినా సందీప్ అశ్వా హీరోగా, తరుణ్ సాగర్, అర్జున్ ఠాకూర్, విశ్వేష్‌లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సన్య ఠాకూర్, జోయా ఝవేరి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా సెకండ్ సింగల్ లిరికల్ వీడియో సాంగ్‌ని ప్రముఖ నటుడు సత్యం రాజేష్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు సత్యం రాజేష్ మాట్లాడుతూ, "నా కెరీర్ బిగినింగ్‌లో..ఘంటాడి కృష్ణ సాంగ్స్ అప్పుటి సి డిల్లో రిపీట్ చేస్తూ వినేవాడిని. అంత మధురంగా ఉంటాయి అతని పాటలు. ఆయన స్వీయ దర్శకత్వంలో నిర్మించిన రిస్క్‌లో సెకండ్ సాంగ్ ఓ హసీనా! నా చేతుల మీదుగా విడుదల చేయించినందుకు సంతోషంగావుంది. ఇంతకు ముందుగా విడుదల చేసిన రిస్క్ టీజర్, పాటలు చూసాను, చాలా బాగున్నాయి. యువతరానికి సంబంధించిన కంటెంట్ లా వుంది. చూస్తుంటే తప్పనిసరిగా అందరికి నచ్చుతుందనే నమ్మకం కలుగుతుంది. ఈ చిత్రంలో మాటలు అన్నీ చాలా ఇన్ ట్రెస్టింగా.. పవర్‌ఫుల్‌గా వున్నాయి. అదే విధంగా పాటలు కూడా బాగున్నాయి. చిత్రం ప్రేక్షకుల ఆదరణతో చాలా మంచి సక్సెస్ అవ్వాలి. ఈ సినిమా యూనిట్‌కు నా అభినందనలు అన్నారు. నిర్మాత, దర్శకుడు, మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ (జి కె) మాట్లాడుతూ, మిత్రుడు ప్రముఖ నటుడు సత్యం రాజేష్ చేతుల మీదుగా ఓహసీనా! లిరికల్ వీడియో సాంగ్ విడుదల చేయడం ఆనందంగా వుంది. వారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ప్రముఖ గీత రచయిత వరికుప్పల యాదగిరి స్వీయ రచనలో ఓ హసీనా! పాటను పాడటం జరిగింది. మా ఇద్దరి కాంబి లో వచ్చిన సంపంగి చిత్రంలో అందమైన కుందనాల బొమ్మరా! పాట ఎంత పాపులర్ అయ్యిందో మీకు తెలిసిందే! 6 టీన్స్ సినిమాకు సీక్వెల్‌గా, మర్డర్ మిస్టరీ కంటెంట్‌తో థ్రిల్లింగ్ ఎక్స‌పీరియన్స్ నిచ్చే యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందతున్న ఈ చిత్రంలో అన్ని వర్గాల వారిని అలరించే అంశాలున్నాయి. టైటిల్‌కి తగ్గట్టుగా లైఫ్ గేమ్‌లో యూత్ చేసే తప్పులు, పొరపాట్లు వలన ఎలాంటి రిస్క్‌లో పడతారో ప్రేక్షకులకు డిఫరెంట్ అనుభూతిని కలిగించే కథనంతో ఈ చిత్రం ఉంటుంది.



# మూగజీవుల ఉనికి కోసం..



**అమ్మాయిలు తలుచుకుంటే ఏం చేయగలరు?** ఊరినే తీర్చిదిద్దగలరు. జనాల తలరాతలు మార్చగలరు. అంతేనా... అందరిచేత శభాష్ అనిపించుకోగలరు. ఉదాహరణ కావాలా? అయితే వీరిని కలుసుకోండి.

అడుగుల వేల ఎత్తులో.... మంచు దుప్పటి కప్పుకొని ఉంటుంది పదమ్చిన్. తూర్పు సిక్కింలోని అందమైన గ్రామమిది. దగ్గర్లో పంగోలఖా వైల్డ్‌లైఫ్ శాంక్చురీ... ఇది రెడ్ పాండాలకు ప్రసిద్ధి. సుందర ఉంటూ పర్యటకులు రాకుండా? వారితోపాటే ప్లాస్టిక్, చెత్త వచ్చి గుట్టలుగా పోగడం మొదలైంది. ఇది పర్యావరణానికే కాదు, అక్కడి మూగజీవుల ఉనికికి ప్రమాదంగా మారింది. అంతేకాదు, వృథా ఆహారం కోసం వచ్చే జంతువుల వల్ల మనుషులకీ... వాటిని తరిమికొట్టే ప్రయత్నంలో ఆ మూగజీవులకీ ఆపద వస్తోంది. అవన్నీ చూసి తట్టుకోలేకపోయారు దావా చుడిన్ భూటియా. పదమ్చున్ గ్రామ సర్పంచ్ ఆమె. 17 మంది అమ్మాయిలతో స్వచ్ఛతా సహాయోగిఖి బృందం ఏర్పాటు చేశారీమె. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచే కాదు... చుట్టుపక్కల పర్వత ప్రాంతాల్లో చేరిన చెత్తనీ ఏరేయడం మొదలుపెట్టారు. చెత్తను పారేయొద్దంటూ పర్యటకులకు అవగాహన కల్పించడమే కాదు, బోర్డులూ ఏర్పాటు చేశారు.

ఈమె కృషిని చూసిన డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్తంగా ఖిమెటల్ రికవరీ ఫెసిలిటీ (ఎన్ఆర్ఎఫ్)ని ఏర్పాటు చేశారు. ఆసక్తి ఉన్నవారికి చెత్తను వేరు చేయడంలో, ఆహారవృథాని కంపోస్టుగా మార్చడంలో శిక్షణ ఇచ్చారు. ఇక భూతీయ బృందం ప్రతి ఇంటి నుంచి ఆ వృథాను సేకరించి దగ్గర్లోని ఎంఆర్ఎఫ్‌కి పంపుతారు. ఇక్కడ శిక్షణ పొందిన మహిళలు వాటితో బ్యాగులు, బుట్టలు తయారు చేసి, పర్యటకులకు అమ్మి, ఉపాధి పొందుతున్నారు. ఇప్పుడు గ్రామంలోని ప్రజలూ చెత్తను వేయడానికి ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. ఫలితమే ఊరు, దాని చుట్టుపక్కల కొండలు చెత్తరహితంగా కనిపిస్తున్నాయి. జంతువులపై దాడులు తగ్గాయి. అంతేకాదు, సిక్కిం ప్రభుత్వం పదమ్‌చన్ గ్రామాన్ని ఖిపరిశుభ్రమైన గ్రామంఖిగా గుర్తించింది. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ కోసం రూ.16లక్షల గ్రాంట్నీ కేటాయించింది. ఇంటి నుంచే మార్పు మొదలవ్వాలనుకున్నాం. అందుకే జీరో వృథా కోసం ప్రణాళికలు రచించాం. అవన్నీ పక్కాగా అమలయ్యేలా చేశాం. కాబట్టే మాది పరిశుభ్రమైన గ్రామంగా నిలిచింది. మా స్ఫూర్తిని ఇతర గ్రామాలకూ విస్తరించాలనుకుంటున్నాము. తరాలకు శుభ్రమైన పర్యావరణాన్ని అందించాలన్నదే మా తాపత్రయం అంటోన్న భూటియ బృందాన్ని మెచ్చుకోవాల్సిందేగా మరి?

# హక్కుల చుక్కాని శ్రీలంక ప్రధాని..

శ్రీలంక ప్రధానమంత్రిగా హరిణి అమరసూర్య. ప్రధాని కావడానికి ముందు పార్లమెంట్ సభ్యురాలు. ఎంపీ కావడానికి ముందు లెక్చరర్. లెక్చరర్ ముందు, లెక్చరర్ అయిన తరువాత స్త్రీవాదం, నిరుద్యోగం, లింగ వివక్ష... ఇలా ఎన్నో సామాజిక హక్కుల కార్యకర్తగా తన గొంతును బలంగా వినిపించింది. తెలిసిన... సామాజిక స్పృహ ఉన్న వ్యక్తి ప్రధాని అయితే ఆ పాలన దేశ సామాజిక, ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని చరిత్ర నిరూపించింది. 'ప్రధానిగా హరిణి అమరసూర్య ప్రయాణంతో శ్రీలంకలో మరో చరిత్ర మొదలుకానుంది' అనే ఆశారేఖలు వెల్లివిరుస్తున్నాయి... కొలంబోలో పుట్టి పెరిగిన హరిణి అమరసూర్య హిందూ కాలేజ్, ఢిల్లీ యూనివర్సిటీలో బి.ఇ, సిడ్నీలోని మక్వరీ యూనివర్సిటీలో ఆంత్రోపాలజీ అండ్ డెవలప్‌మెంట్‌లో ఎం.ఇ, ఎడిన్‌బరో యూనివర్సిటీలో సోషల్ ఆంత్రోపాలజీలో పీహెచ్‌డీ చేసింది. యూత్, పాలిటిక్స్, యాక్టివిజం, జెండర్, డెవలప్‌మెంట్, శిశు సంరక్షణ, గ్లోబలైజేషన్ అండ్ డెవలప్‌మెంట్... ఇలా ఎన్నో పరిశోధనలు చేసింది. పుస్తకాలు రాసింది. డిగ్రీ తరువాత శ్రీలంకలోని మెంటల్ హెల్త్ ఆర్గనైజేషన్ 'నెస్ట్‌ఖితో కలిసి పనిచేసింది హరిణి. 'నెస్ట్' వ్యవస్థాపకురాలైన సాలీ హులుగల్లే అట్టడుగు, అణగారిన వర్గాల కోసం పనిచేసింది. 'నెస్ట్' ద్వారా ఎంతో మార్పు తీసుకురాగలిగింది. ఆమె ప్రభావంతో మానసిక వైద్యశాలలలో ఎంతోకాలంగా దిక్కుమొక్కు లేకుండా పడి ఉన్న దీనులు, ఎవరూ పట్టించుకోని హెచ్ఐవీ బాధితులు, అనాథ పిల్లలతో కలిసి పనిచేసింది హరిణి.

చైల్డ్ ప్రొటెక్షన్, సైకలాజికల్ ప్రాక్టీషనర్గా ఎన్నో సంవత్సరాలు పనిచేసిన తరువాత శ్రీలంక ఓపెన్ యూనివర్సిటీలో లెక్చరర్‌గా చేరింది. యాక్టివిస్ట్ ఉచిత విద్య కోసం ఎన్నో ఉద్యమాలు చేసింది. 'ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్' సభ్యురాలైన హరిణి లింగసమానత్వం నుంచి జంతుసంక్షేమం వరకు ఎన్నో తన గళాన్ని వినిపించింది. ఇక రాజకీయాల విషయానికి వస్తే... 2019లో 'నేషనల్ ఇంటలెక్చువల్ ఆర్గనైజేషన్' లో చేరిన హరిణి శ్రీలంక అధ్యక్ష ఎన్నికల సమయంలో నేషనల్ పీపుల్స్ ఎవర్(ఎన్పీపీ) అభ్యర్థి అనురా కుమార దిస్సానాయకి తరపున ప్రచారం చేసింది. 2020 శ్రీలంక పార్లమెంటరీ ఎన్నికల తరువాత ఎంపీగా పార్లమెంట్లోకి అడుగుపెట్టింది. ఎంపీగా తన రాజకీయ జీవితాన్ని కొనసాగించడానికి లెక్చరర్ ఉద్యోగానికి రాజీనామా చేసింది. అత్యున్నత పదవి విషయంలో 'సరియైన వ్యక్తి' అనే ప్రశంస చాలా తక్కువమందికి లభిస్తుంది. ఇలాంటి వారిలో 54 సంవత్సరాల హరిణి అమరసూర్య ఒకరు. 'ప్రధానిగా ఆమె సరియైన వ్యక్తి' అనేది ఇప్పుడు చాలామంది నోట వినిపిస్తున్న మాట. సమానం అనే పుస్తకాన్ని చదివి.. హరిణికి ఆంగ్ల సాహిత్యం అంటే చాలా ఇష్టం. 'ఇంగ్లీష్ సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని ఉంది' అంటూ నాన్న స్నేహితుడైన మాజీ దౌత్యవేత్త దగ్గర తన మనసులో మాట బయటపెట్టింది. మొదట ఆయన ఎగతాళిగా నవ్వినా ఆ తరువాత మాత్రం ఆంగ్ల సాహిత్యంలోని ఎంతో మంది దిగ్గజ రచయితలను పరిచయం చేశాడు. వారి రచనలు చదువుతుంటే ఒక కొత్త ప్రపంచంలోకి వెళ్లినట్లుగా అనిపించింది. ఆంగ్ల సాహిత్యంలోకి అడుగు పెట్టిన తరువాత నా చుట్టూ ఉన్న ప్రపంచం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి మొదలైంది. ఆ తరువాత కాలంలో సాహిత్య అధ్యయనం కంటే నా చుట్టూ ఉన్న సమాజాన్ని లోతుగా అధ్యయనం చేయాలనిపించింది అంటుంది హరిణి. పుస్తక ప్రపంచంలో కంటి సామాజిక ప్రపంచంలోనే ఆమెకు ఎక్కువ విషయాలు తెలిపాయి. నిరుద్యోగం నుంచి లింగ వివిశ వరకు ఎన్నో సమస్యలను ప్రత్యక్షంగా చూసింది. ఆమె ఉద్యమకారిణిగా ప్రయాణం ప్రారంభించడానికి, ఆ తరువాత రాజకీయాల్లోకి అడుగు పెట్టడానికి 'సమాజం' అనే పుస్తకం ఎంతో ఉపయోగపడింది.




అవును... ఆమె రస్ట్ స్టూడెంటికి హిందూ కళాశాల పూర్వ విద్యార్థి అయిన హరిణి శ్రీలంక ప్రధాని కావడం మా కళాశాలకు గౌరవంగా భావిస్తున్నాను. ఆమె విజయం పట్ల మేము గర్వపడుతున్నాయి. హరిణి సాధించిన విజయం మా కళాశాల చరిత్రలో మరో మైలురాయి. హిందూ కళాశాలలో వారిణి గడిపిన కాలం ఆమె నాయకత్వానికి మార్గనిర్దేశం చేయడంలో సహాయపడుతుందని ఆశిస్తున్నాను అన్నారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ హరిణి హిందూ కాలేజీలో 1991 నుండి 1994 వరకు చదివింది. బాలీవుడ్ దర్శకుడు రాజన్ సింగ్ హిందూ కాలేజీలో వారిణి బ్యాచ్ మేట్ కాలేజీ ఉత్సవాలు, చర్చలలో వారిణి చురుగ్గా పాల్గొనేది. ఆమె ప్రధాని స్థాయికి ఎదగడం గర్వంగా ఉంది అంటున్నాడు నళ్ళీ రాజన్ సింగ్.

# అందమైన నీలం నగలు





ఫ్యాషన్ ఫ్యాషన్

నవరత్నాల్లో ఒకటిగా పిలిచే నీలం రాయికి వజ్రానికంటే విలువెక్కువ. ఈ బ్లూ సాఫైర్‌ని ఇంద్రనీలం, నీలమణి అని కూడా పిలుస్తారు. శతాబ్దాలుగా వీటికి ప్రత్యేక గుర్తింపు ఉంది. వీటిని ధరించడం శక్తికి ప్రతీకగా, రాచరికపు హోదాగా భావిస్తారు. మధ్యయుగాల్లో ఈ నీలమణికి ఔషధ గుణాలున్నాయని నమ్మేవారట. వీటికి ఉన్న ప్రత్యేక లక్షణాలు వల్లేనేమో బ్రిటన్ రాణి డయానా, కేట్ మీడిల్ టన్..నిశ్చితార్థపు ఉంగరాలు,బ్రిటిష్ నక్రౌన్ జ్యుయెలరీల్లోనూ నీలం రాళ్ళేన్ల ఎక్కువట. కంటిని ఆకట్టుకునే రంగు.. తరగని మెరుపుతో ఉండే ఇవి ఈ తరం అమ్మాయిలకు భలేగా నచ్చేస్తున్నాయి. అందుకే స్టడ్స్ పెండెంట్స్ వంటి వాటికే పరిమితం కాకుండా హారాలు, నెక్లెస్లు వంటివి కూడా ఎంచుకుంటున్నారు. అలాంటివే ఈ డిజైన్లన్నీ.. ఓ సారి ఇటు చూడండి. మీకూ నచ్చేస్తాయి.






# ఐదేళ్లకే పుస్తకాన్ని రచించిన రికార్డు



కథలు వినడమే కాదు, చెప్పడానికి కూడా ఇష్టపడతారు కొంతమంది చిన్నారులు. అయితే ఈ చిన్నారికి. మాత్రం కథలు రాయటం కూడా. అలా అతిచిన్న వయసులోనే ఏకంగా పుస్తకాన్ని రచించి, 'కన్నీస్ వరల్డ్ రికార్డు' సృష్టించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్కు చెందిన ఈ ఐదేళ్ల అమ్మాయి ఆ లాఫ్ట్ క్యారట్ అనే పేరుతో పుస్తకాన్ని రచించి కన్నీస్ వరల్డ్ రికార్డులకెక్కింది. ఇద్దరి మధ్య ఏర్పడిన స్నేహ బంధాన్ని అందమైన కళగా మలచి ఈ పుస్తకం రాసింది. దార్ పరిపుస్తకం ఇప్పటి వెయ్యి కాపీల వరకు అమ్ముడైంది. పుస్తకంలోని సహాయముందు పెంచేవారు. అలా పిన్న వయసులో కాపీ స్వయంగా పూర్తి చేసి 'కోర్టులనుయేల్ దీప్' పుస్తకము ఇచ్చారు చేయడం కూడా పేర్చుకుంది మగే రెండు కథల పాప్ పుస్తకాలు ఉన్నాయి. అంతేకాదు. తమ్ముడు. హమద్‌కు కూడా పుస్తక రచనలో శిక్షణ ఇస్తోంది. రచనలు కొనసాగిస్తూనే, పెద్దయ్యాక ఫ్యాషన్ డిజైనర్ అవుతానని చెబుతోంది చిన్నారి.

**చెలి చిట్కా**

జాపత్రిని పాలలో బాగా అరగదీసి రాత్రి పడుకునే ముందు ముఖం మీద నల్లని మచ్చలు వున్నచోట రాయండి. ఉదయాన్నే లేచి గోరు వెచ్చని నీటితో ముఖం కడగండి. 10 రోజులు చేయాలి.

# కౌన్సెలింగ్‌తో మార్పు వస్తుంది



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

నాకు పెళ్లయిందని చెప్పుకోడానికి సిగ్గుగా ఉంది. కారణం అడిగితే వెంటనే చెప్పలేక పోతున్నాను. మా ఆయన నాలాగే బిటెక్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా ఉన్నారు. నెలకు లక్షాపాతిక వేలు జీతం చూడటానికి చక్కగా ఉంటారు. అంటే ఒడ్డూ, పొడవు రంగు రూపం బాగుంది అయితే పెళ్లయి రెండేళ్లయినా శోభనం జరగలేదు. ఈ విషయం ఎవరికైనా చెపితే నమ్మరు అంత చక్కగా ఉన్న అబ్బాయికి ఎలాంటి లోపం ఉండదని అందరి భావన అయితే పెళ్లయిన తొలి రోజే ఆయన తనకు శారీరక కలయిక పట్ల ఆసక్తి లేదని చెప్పారు. అయితే పెళ్లి ఎందుకు చేసుకున్నారని నిలదీస్తే పెద్దలపై నెపం నెట్టేశారు. తనకు పెళ్లి ఇష్టం లేకపోయినా అమ్మ, నాన్న, అన్న బలవంతం వల్ల సమ్మతించానని చెప్పారు. కుటుంబ సభ్యులను కాదనలేక ఒక ఆడపిల్ల గొంతు ఎందుకు కోశావు అంటే వితండవాదన చేస్తున్నారు. నేను ఇంతే ఇష్టం ఉంటే కలిసి ఉండు. లేకుంటే విడాకులు తీసుకో అంటున్నారు. విడాకులు తీసుకుని మరొకరిని చేసుకుంటే సమాజం చిన్నచూపు చూస్తుంది కదా అంటే ఒకరితో మనకేమి పని అంటారు. ఏడాది కాలం బెంగుళూరులో ఇద్దర కలిసి ఒకే ఇంట్లో ఉన్నాము తరువాత ఆయన చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి తన తల్లితండ్రుల వద్దకు వెళ్లిపోయారు. మూడు నెలల తరువాత హైదరాబాదులోని మరొక కంపెనీలో చేరారు. ఇప్పుడు రాను కావాలంటే నన్ను రాజీనామా చేసి హైదరాబాదు రమ్మంటున్నారు. కాపురం చేసేలా ఉంటే అన్ని వదులుకుని వస్తానని చెపితే ఆ ఒక్కటి అడక్కు అంటున్నారు. ఇప్పటికే ఆలస్యం కావడంతో మా అమ్మ, నాన్న వారి తల్లిదండ్రులను నిలదీశారు. వారు అతన్ని మార్చడానికి ప్రయత్నించి విఫల మయ్యారు. ఇప్పుడు నా పరిస్థితి నీటిలో నుంచి గట్టున పడ్డ చేపలా ఉంది. పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టినా ప్రయోజనం ఉండదని స్నేహితులు చెప్పారు. విడాకులు ఇచ్చేయడమే మంచిదని కొందరు అంటున్నారు. ఈ పరిస్థితులలో ఆయనను మార్చుకునే మార్గం ఉంటే చెప్పండి.

**- ఒక సోదరి, బెంగళూరు.**



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. మీ వారిలో ఏదో మానసిక లోపాలు ఉన్నాయి పెరిగిన వాతావరణం, పెంపకంలో లోపాలు లేదా కల్పించుకున్న భయాలు కారణం కావచ్చు. ఇప్పటి యువత కొందరిలో ఇలాంటి లోపాలు కనిపిస్తున్నాయి. సామాజిక స్పృహ తగినంత లేకపోవడం వల్ల అనవసర భయాలు పెంచుకుని సంసార జీవితానికి దూరం అవుతున్నారు. ప్రకృతిలో యే జీవరాశిలో లేని సమస్య కొందరు మనుషుల్లో కనిపిస్తోంది. శారీరక కలయిక, సంతాన ఉత్పత్తి లాంటివి ప్రకృతి ధర్మాలు. పెళ్లి, కుటుంబ వ్యవస్థ సామాజిక వ్యవస్థల్లో భాగం. పేదవాడైనా, సంపన్నడు అయినా వీటిలో ఎలాంటి తేడాలు ఉండవు. అయితే ఆధునిక విద్యావంతులు అయిన యువతలో కొందరు అతిగా ఊహించుకుని సహజ ధర్మాలకు దూరంగా ఉంటున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. అయితే ఇలాంటి వారిలో అధిక శాతం మందిని కౌన్సెలింగ్ లేదా చికిత్స ద్వారా మార్చవచ్చు. వారిలో లోపాలను గుర్తించి వివేకం కల్పించి, ప్రవర్తనలో మార్పు తీసుకుని రావచ్చు. దీనికి కొంత ఓర్పు సహనం అవసరం. మీ వారికి సన్నిహితుల ద్వారా చెప్పించి, ఒప్పించి కౌన్సెలింగ్ చేయించండి. ఏదైనా లోపం ఉంటే చికిత్స చేయించండి. తప్పకుండా మార్పు వస్తుంది. అయితే అతన్ని చులకన చేయడం, హేళన చేయడం చేయకండి.

ఎంత ప్రయత్నం చేసినా మారకుంటే విడాకులు తీసుకోండి.

వ్యథ

# ఎండు దానిమ్మ ఎంతో శ్రేష్ఠం ..

**ఈ కాలంలో మనల్ని తరచుగా ఏవో అనారోగ్యాలు వేధిస్తుంటాయి.** దానికి ప్రధాన కారణం రోగనిరోధక శక్తి తగ్గడం, అలా కాకూడదంటే సివిటమిన్ ఎక్కువగా ఉండే ఆహారం తినాలి. అందులో దానిమ్మది మొదటి స్థానం. తీపికి కాస్త పులుపు జోడించినట్లుండే దానిమ్మ ఎంత రుచిగా ఉంటుందో అంత ఆరోగ్యకరం కూడా. అందుకే ఇవి దొరికే కాలంలో తాజా పండ్లను ఎటూ తింటాం, అన్సీజన్‌లోనూ ఎండు తినడం చేసుకోమంటున్నారు నిపుణులు, పిస్తా, బాదం, జీడిపప్పు, కిస్మిస్, అంజీరా తదితర డ్రై ఫ్రూట్స్‌కు మల్లే ఎండు దానిమ్మ ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో సోడియం, కాపర్, పొటాషియం, మెగ్నీషియం, పీచు, ఐరన్, సి, కె, బి6 విటమిన్లు విస్తారంగా ఉంటాయి. ఎండు దానిమ్మ గింజలు విడిగానూ తినొచ్చు. పెరుగు, సలాడ్స్ లోనూ వేసుకోవచ్చు. మొలకెత్తిన పెసలు, శనగల్లో పల్లీలు, మిరియాలపొడితో బాటు కొంచెం డ్రై అనార్ పౌడర్ వేస్తే ఆ రుచి వేరు. ఎండుద్రాక్ష కంటే ఎండు దానిమ్మ శ్రేష్ఠం. టొమాటో, బంగాళదుంప తదితర కూరల్లో ఎండు దానిమ్మ గింజల పొడి వేయడం వల్ల పోషకాలు అందడమే కాకుండా అదనపు రుచి తోడవుతుంది. రెండు కప్పుల నీళ్లలో చారెడు ఎండు దానిమ్మ గింజలు వేసి అరకప్పు అయ్యేదాకా ఉడికించి ఉదయాన్నే తాగితే అనేక ఆరోగ్య సమస్యలు అరికట్టినట్టే. ఈ గింజలకు ఒక చిన్న బీట్రూట్ కలిపి ఉడికించి గ్రైండ్ చేసి తాగితే హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. ఎర్రరక్త కణాల వృద్ధిచెందుతాయి. రక్తపోటు రాదు, ఎండు దానిమ్మలో ఎక్కువ విటమిన్లు, తక్కువ కాలరీలు ఉండటాన కొలెస్ట్రాల్ పెరగదు. గుండె సంబంధ వ్యాధులు రావు. రక్తలేమికి ఇది దివ్యౌషధం. కీళ్ల నొప్పులు, అర్థరైటిస్ తగ్గుతాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది, ఊబకాయం రాదు. జీర్ణప్రక్రియ మెరుగవుతుంది. వంతులు, వికారం తగ్గుతాయి. ఎండు దానిమ్మ గింజల పొడిలో చిటికెడు మిరియాల పొడి కలిపి పళ్లు, చిగుళ్లకు మర్దన చేస్తే పంటి సమస్యలు తలెత్తుతాయి. దంతాలు దృఢంగా ఉంటాయి.



# జీవ నిర్జీవ రూపి సాయి

ఆధ్యాత్మికం

**లీలలు ఉన్నాయి.** వాటిలో అతి ముఖ్యమైన వాటిలో కూడా అత్యంత అద్భుతమైనది మైనతాయి విషయంలో జరిగింది. హేమాడ్‌పంత్ సచ్ఛరిత్రలో సాయి సామర్థ్యం అత్యంత పరాకాష్ఠకు చేరిన సంఘటన అని అంటారు. ఈ సంఘటనే లేకనోతే భగవానుడు సాయి భగవానుడు నానావిధ రూపుడై-జీవిగా, నిర్జీవ వస్తువులుగా ఈ విశ్వమంతా వ్యాపించి ఉన్నాడని అర్థంకాకపోవచ్చు. ఈ మైనతాయి శ్రీ బి.వి. నరసింహ స్వామి గారితో జూన్ 20న(1936) ముచ్చటించినది. సాయినాథుని వైభవము, కారుణ్యము, సామర్థ్యము ఈ సంఘటనలో తేటతెల్లమవుతుంది. ఈ జామ్నేరు చిత్రము ఇంకెక్కడ కనిపించని చిత్రాతి చిత్రమైన గాథ. దానికి అదేసాటి. ఎప్పుడో ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు ఇటువంటి సంఘటనను చేసి చూపించాడు. ఒకసారి బ్రహ్మకు బాల కృష్ణుని పరీక్షిద్దామనిపించి గొల్లవాండ్రతో కృష్ణుడు గోవులను మేపుతున్నప్పు గొల్ల పిల్లలను, గోవులను కనపడకుండా దాచివేసాడు. ఈ కృష్ణుడు ఎలా మసలుతాడో తెలుసుకోవలని బ్రహ్మ అలా చేసాడు. శ్రీకృష్ణుడు ఆ పేము కర్రలు, కొమ్ముబూరలు, వస్త్రములు, హారములు, నడకలు, నవ్వులు, మాటతీరు ఎవరెవరికి ఎట్లుండెనో అట్లే ధరించాడు. ఎవరి ఇండ్లకు వారు పోయినారు. ఇలా 1, 2 దినములు కాదు, ఒక సంవత్సరము గడిచినది. ఇక బ్రహ్మ తాను దాచిన గోపబాలురు, గోవులు అట్లే ఉన్నవి. శ్రీకృష్ణుని వద్దకూడా అట్టివే ఉన్నవి. బ్రహ్మకు నాలుగు తలలు ఒకేసారి తిరిగినంత పనయింది. శ్రీకృష్ణుని పాదముల పైపడ్డాడు. మైనతాయి విషయంలో సాయి గుర్రముగా, టాంగాగా, గుర్రపు బండి తోలువానిగా చివరకు తినే ఆహార పదార్థములుగా సాయి రూపొందినాడు. ఈ సంఘటనకు కారకురాలైన నానా కుమార్తె మనతాయి ధన్యురాలు. ఈ సంఘటనను స్వయంగా అనుభవించిన రాంగిర్ బువా (బాపూగిర్ బువా) ధన్యుడు. అటి దివ్య చర్యలు చూపు సాయికి శతకోటి వందనములు.



**- యం.పి.సాయినాథ్**

## టెన్నిస్ ప్రొఫెషనల్స్ టోర్నీలో..
# బోపన్న, ఎబ్డెన్ ఓటమి



**హైదరాబాద్:** భారత్ సీనియర్ టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న, ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ ఎబ్డెన్ ద్వయం అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) ఫైనల్స్‌ను ఓటమితో ఆరంభించింది. ఇటలీలోని టూరినలో జరుగుతున్న ఈ టోర్నమెంట్ గ్రూప్ దశలో భాగంగా జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో బోపన్న-ఎబ్డెన్ జోడీ 2-6, 3-6తో ఇటలీకి చెందిన సిమోన్ బొలెల్లి-ఆండ్రియా వవసురి చేతిలో పరాభవం ఎదుర్కొంది. మ్యాచ్‌లో ఇండో ఆస్ట్రేలియా జంట చేసిన 2 డబుల్ ఫాల్ట్స్‌కు మూల్యం చెల్లించుకోక తప్ప లేదు. ఈ టోర్నీ తర్వాతి మ్యాచ్‌లో వాళిద్దరూ ఎల్ సాల్వెడర్‌కు చెందిన మార్సెలో అరెవలో- క్రొయేషియాకు చెందిన మేట్ పావిస్‌తో అమీతుమీ తేల్చుకోనున్నారు.

# జపాన్ మాస్టర్స్ నుండి ట్రీసా, గాయత్రి నిష్క్రమణ

**ఢిల్లీ:** కుమామోటో మాస్టర్స్ జపాన్ సూపర్-500 టోర్నీ ప్రారంభ రౌండ్‌లోనే భారత్ జోడీ ఓటమి పాలై తొలిదశలోనే నిష్క్రమించింది. భారత్‌కుచెందిన ట్రీసాజాలీ,గాయత్రి గోపీచంద్‌లను చైనీస్ తైపీ జోడీ యిన్ హుయ్-లిన్ జిహ్ యన్ ఓడించింది. ప్రపంచ నంబర్ 20 భారత్ ద్వయం వరుస గేమ్‌లలో 16-21, 16-21తో 24వ ర్యాంక్‌లో ఉన్న యిన్ హుయ్, జిహ్ యన్ చేతిలో పరాజయం చెందింది. దీంతో కేవలం 36 నిముషాల్లోనూ మ్యాచ్ ముగిసింది. తొలుతభారత్ ద్వయం ఓపెనింగ్ గేమ్‌లో జిహ్ యన్, యిన్ హుయ్‌లను 7-4తో వెనుకంజలో ఉంచింది. ఈ సమయంలో 8-8 సమయం చేసేందుకు పోరాడారు. అయితే చైనీస్ తైపీజోడీ వరుసగా ఆరు పాయింట్లతో పట్టు సాధించి 21-16తో తొలి గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండోగేమ్‌లో చైనీస్ తైపీ జోడీ 12-7తో ఐదుపాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. ఐదు వరుస పాయింట్లతో సమం చేసేందుకు భారత్ జంట ట్రీసా జాలీ, గాయత్రీ గోపీచంద్ మరోసారి పోరాడింది. అయితే యిన్ హుయ్, జిహ్ యన్‌లు బలమైన ముగింపును సాధించి మ్యాచ్‌ను ముగించి రెండో రౌండ్‌లో స్థానం సంపాదించింది.



ఆట



## హోరా హోరీ పోరులో..
# దక్షిణ కొరియాపై భారత్ విజయం
### మహిళా ఛాంపియన్స్‌లో దూసుకుపోతున్న అమ్మాయిలు

**ఢిల్లీ:** ఆసియా మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జట్టు జోరు కనబరుస్తూ దూసుకుపోతోంది. తొలి రౌండ్ లీగ్ మ్యాచ్‌లో మలేషియాను చిత్తుగా ఓడించిన భారత్ జట్టు, రెండో మ్యాచ్‌లో దక్షిణ కొరియాను బోల్తా కొట్టించింది. హోరాహోరీగా సాగిన పోరులో సలీమా టెటె నాయకత్వంలోని భారత్ జట్టు 3-2 గోల్స్ తేడాతో దక్షిణ కొరియాపై గెలుపొందింది. మ్యాచ్ ముగియడానికి 3 నిముషాల ముందు స్ట్రయికర్ దీపిక కుమారి పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మలచడంతో భారత్ ఈ టోర్నమెంట్‌లో వరుసగా రెండో విజయం ఖాతాలో వేసుకుంది. భారత్ జటుటన తరపున దీపిక 20వ, 57వ నిముషాల్లో డబుల్ గోల్స్‌తో మెరవగా, సంగీత కుమారి 3వ నిముషంలో మరో గోల్ చేసింది. కొరియా తరపున యూరీ లీ 34వ నిముషంలో, కెప్టెన్ ఇన్బి చియోన్ 38వ నిముషంలో ఒక్కో గోల్ చొప్పున మొత్తం 2 గోల్స్ చేశారు. ఈ మ్యాచ్ ఆరంభం నుండి పూర్తి ఆధిపత్యం కనపరుస్తూ దూకుడైన ఆటతో ముందుకు సాగిన భారత్, 3వ నిముషంలోనే సంగీత కుమారి ఫీల్డ్ గోల్‌తో ఖాతా తెరిచింది. ఆ తర్వాత రెండో క్వార్టర్‌లో దీపిక మరో ఫీల్డ్ గోల్ చేయడంతో భారత్ 2-0తో సంపూర్ణ ఆధిక్యం కనబర్చింది. అప్పటి వరకూ భారత్ గోల్ పోస్ట్‌పై ఒక్కసారి కూడా దాడి చేయలేకపోయిన దక్షిణ కొరియా ప్లేయర్లు మూడో క్వార్టర్స్‌లో 4 నిముషాల వ్యవధిలో 2 గోల్స్ చేసి స్కోరు సమం చేశారు. ఇక అక్కడ నుండి ఆధిక్యం కోసం ఇరు జట్లు హోరాహోరీగా ప్రయత్నించగా, చివరకు దీపిక గోల్‌తోభారత్ విజయపతాక ఎగురవేసింది. మరోవైపు థాయ్‌లాండ్, జపాన్ మధ్య జరిగిన మ్యాచ్ 1-1తో డ్రా కాగా, చైనా 5-0తో మలేసియాపై విజయం సాధించింది. తమ తదుపరి మ్యాచ్ ఈ నెల14న థాయ్‌లాండ్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఇప్పటి వరకూ ఆడిన రెండ మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన భారత్ జట్టు 6 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది.

## గవాస్కర్ ట్రోఫీ కోసం..
# రోహిత్ కెప్టెన్సీపై అందరి లుక్

### ఆస్ట్రేలియాలో గర్జించిన భారత్ కెప్టెన్లు
### అద్భుతమైన సక్సెస్ రేటు ఉన్న టాపర్లు



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక బోర్డర్ గావస్కర్ ట్రోఫీ కోసం భారత్, ఆస్ట్రేలియా జట్లు సన్నాహాలు ప్రారంభించాయి. ఈ నెల 22న ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో తొలి టెస్టు మొదలుకానుంది. ఆసీస్ గడ్డపై టీమిండియా తొలిసారి రోహిత్ శర్మ కెప్టెన్సీలో టెస్టు సిరీస్ ఆడబోతోంది. ఇటీవలే స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో భారత్ సిరీస్ కోల్పోయిన రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా ఘోర ఘరాభవాన్ని చవి సూచింది. దీంతో ఇప్పుడు ఆస్ట్రేలియాలో రోహిత్ జట్టును ఎలా నడిపిస్తాడనేది సర్వత్రా ఆసక్తికరమైంది. ఇక ఇప్పటి వరకూ ఆస్ట్రేలియా గడ్డపై ఎక్కువ టెస్టు విజయాలు అందుకున్న భారత్ కెప్టెన్ల గురించి చర్చ ప్రారంభమైంది. ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్‌లు ఆడిన టీమిండియా కెప్టెన్లలో ఇంత వరకూ అద్భుతమైన సక్సెస్ రేటు ఉన్న వారు ఎవరనేది చర్చనీయాంశమైంది. వారిని రోహిత్ శర్మ అధిగమిస్తాడా లేదా అన్నదానిపై అందరి దృష్టి పడింది. స్ట్రేలియాలో టీమిండియా కెప్టెన్లలో ఎక్కువ టెస్టు విజయాలను అజింక్య రహానే అందుకున్నాడు. అతడు 4 టెస్టులకే కెప్టెన్‌గా వ్యవహరించిన, విజయాల శాతం 66.67గా ఉంది. అతడి కెప్టెన్సీలో భారత్ ఒక మ్యాచ్ డ్రా చేసుకోగా, 3 విజయాలు అందుకుంది. 2020-21 సిరీస్‌లో రహానే కెప్టెన్సీలో భారత్ చారిత్రాత్మక సిరీస్ విజయాన్ని అందుకుంది. అలాగే స్పిన్ బౌలర్‌గా పాపులర్ అయిన బిషన్ సింగ్ బేడీ ఆస్ట్రేలియాలో 5 టెస్టులకు భారత్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతడి కెప్టెన్సీలో భారత్ 2 మ్యాచ్‌లు గెలవగా, 3 మ్యాచ్‌లు ఓడిపోయింది. ఆసీస్ గడ్డపై బిషన్ సింగ్ బేడీ సక్సెస్ రేటు 40 శాతంగా ఉంది. ఇక లెజెండరీ ప్లేయర్ సునీల్ గావస్కర్ ఆస్ట్రేలియాలో 3 టెస్టుల్లో టీమిండియాకు నాయకత్వం వహించాడు. ఇందులో ఒక విజయం, ఒక డ్రా, ఒక ఓటమి ఉన్నాయి. కెప్టెన్‌గా అతడి సెక్సెస్ రేటు 33.33 శాతంగా ఉంది. ఆస్ట్రేలియాలో విరాట్ కోహ్లీ కెప్టెన్సీ ఢీ అంటే ఢీ అనే రీతిలో కొనసాగింది. అయితే దురదృష్టవశాత్తూ కెప్టెన్‌గా విజయాల శాతం 28.57 గా ఉంది. కోహ్లీ ఆస్ట్రేలియాలో అత్యధికంగ మొత్తం 7 టెస్టులకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇందులో 2 విజయాలు, 3 డ్రాలు, 2 ఓటములు ఉన్నాయి. ఇక అగ్రెస్సివ్ కెప్టెన్సీగా గుర్తింపు పొందిన సౌరవ్ గంగూలీ ఆస్ట్రేలియా గడడ్డపై 4 టెస్టుల్లో భారత్ జట్టుకు నాయకత్వం వహించాడు. ఇందులో ఒక 1 టెస్టులో విజయం సాధించగా, 2 డ్రాగా ముగిశాయి. మరో 1 టెస్టులో ఓటమి చెందాడు. ఆసీస్‌లో టీమిండియా కెప్టెన్‌గా గంగూలీ సక్సెస్ రేటు 25 శాతంగా ఉంది.



# వరల్డ్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్‌కు 5 పతకాలు

**ఢిల్లీ:** ప్రపంచ యూనివర్సిటీ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ షూటర్ భవ్‌తగ్ సింగ్ గిల్ పసిడి పతకంతో మెరిశాడు. పురుషుల స్కీట్ విభాగంలో 21 ఏళ్ల భవ్‌తేగ్ సింగ్ 58 పాయింట్లు స్కోరు చేసి అగ్ర స్థానంలో నిలిచాడు. వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్‌లో అదిరే గురితో ఆకట్టుకోగా, సిప్రస్‌కు చెందిన పెట్రోస్ ఎంగ్లెజోడిస్‌కు రజతం, భారత్ షూటర్ అభయ్ సింగ్‌కు కాంస్య పతకాలు లభించాయి. అంతకు ముందుకు క్వాలిఫయింగ్ రౌండ్‌లో 125 పాయింట్లకు గాను 122 పాయింట్లు సాధించిన అభయ్ అగ్రస్థానంలో నిలవగా, 119 పాయింట్లు సాధించి నాలుగో స్థానంతో భవ్‌తేగ్ ఫైనల్‌కు అర్హత సాధించాడు. జూనియర్ స్థాయిలో నిలకడైన ప్రదర్శన కనపరుస్తున్న భవ్‌తేగ్ ఇప్పటి వరకూ అంతర్జాతీయంగా 4 పతకాలు సాధించాడు. దీంతో పాటు భారత్ ఖాతాలో మరో మూడు కాంస్య పతకాలు కూడా చేరాయి. అదేవిధంగా మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో సిమ్రన్ కౌర్ బ్రార్, మహిళల స్కీట్ విభాగంలో యశస్వి రాథోడ్, పురుషుల స్కీట్ ఈవెంట్‌లో అభయ్ సింగ్ షెఖాన్ కాంస్యా గెలుచుకున్నారు. మహిళల స్కీట్‌లో యశస్వి 38 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది. ఇటలీకి చెందిన గియాడా లోంఫీ, స్లోవకియాకు చెందిన అడెలా సుపెకోవా వరుసగా స్వర్ణ, రజతాలు దక్కించుకున్నారు. దీని కంటే ముందు క్వాలిఫైయింగ్ ఈవెంట్‌లో యశస్వీ 114 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి తుది పోరుకు చేరింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో సిమ్రన్ ప్రీత్ 30 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచి కాంస్యం గెలుచుకుంది. ఈ పోటీల్లో 23 దేశాలకు చెందిన 220 మంది షూటర్లు పాల్గొంటున్నారు.

# నష్టాలను వీడని సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబై, నవంబరు 13:** దేశీయ ఈక్విటీ మార్కెట్ సూచీలు (స్టాక్ మార్కెట్) భారీ నష్టాల్లో ముగిశాయి. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలతో గత కొన్ని రోజులుగా పతనమవుతున్న మార్కెట్ సూచీలకు రిటైల్ ద్రవ్యోల్బణం ఆజ్యంపోసింది. అక్టోబర్ నెలలో 14నెలల గరిష్ఠా నికి చేరడంతో ఇప్పుడు ఆర్బీఐ వడ్డీ రేట్లు తగ్గించకపోవచ్చన్న అంచనాలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీనికితోడు అంతర్జాతీయమార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, రూపాయి జీవనకాల కనిష్ఠానికి చేరడంతో సూచీలు వరుసగా ఐదోరోజు నష్టపోయాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఆటోమొబైల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. హెచ్‌డీఎఫ్‌సీ, రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్ సూచీల పతనానికి కారణ మయ్యాయి. సెన్సెక్స్ ఓ దశలో 1100 పాయింట్ల మేర పతనమైంది. నిఫ్టీ సైతం 23,600 దిగువకు చేరింది. ఇన్వె స్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.8 లక్షల కోట్లు క్షీణించి రూ.438 లక్షల కోట్ల నుంచి రూ.430 లక్షల కోట్లకు చేరింది. ఇంట్రాడేలో 77,533,30 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచి, తర్వాత కాస్త కోలుకుని 984 పాయింట్ల నష్టంతో 77,690.95 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 324 పాయింట్ల నష్టంతో 23,559.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.38గా ఉంది.ఎన్టీపీసీ, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి.టాటా స్టీల్, మహీంద్రాఅండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, జేఎస్ డబ్ల్యూ స్టీల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు ప్రధా నంగా నష్టపోయా యి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.30 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2613 డాలర్ల వద్ద ట్రేడయింది. ఆసియా మార్కె ట్లు అయిన సియోల్, టోక్యో, హాంకాంగ్ నష్టాల్లో ముగి యగా, షాంఘై లాభాల్లో స్థిరపడింది. యూరోపి యన్ మార్కెట్లు లాభాల్లో మొదల య్యాయి.







# ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ఐపిఒ

**ముంబై, నవంబరు 13:** నేషనల్ థర్మల్ పవర్ కార్పొ రేషన్ (ఎన్‌టిపిసి) లిమిటెడ్ యాజమాన్యంలో ఉన్న ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓకు వచ్చేందుకు సిద్ధమైంది. మార్కెట్ నుంచి రూ.10,000కోట్లు సమీకరించ నుంది. సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 19న ప్రారం భమై 22న ముగుస్తుంది. యాంకర్ ఇన్వె స్టర్లకు నవంబర్ 18నే బిడ్డింగ్ విండో తెరు చుకోనుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా, స్విగ్గీ తర్వాత ఈ ఏడాదిలో రానున్న మూడో అతి పెద్ద ఐపీఓ ఇదే కావడం గమనార్హం. ఐపీఓ ధరల శ్రేణిని రూ.102 రూ.108గా కంపెనీ నిర్ణయించింది. 138 షేర్లను ఒక లాట్గా నిర్ణయించారు. అంటే రిటైల్ మదుపర్లు ఒక్కో లాట్ కొనుగోలుకు రూ.14,904 వెచ్చిం చాల్సి ఉంటుంది. రిటైల్ ఇన్వెస్టర్లు గరిష్ఠంగా 13 లాట్లను కొనుగోలు చేయొచ్చు. ఐపీఓ ద్వారా మొత్తం తాజా షేర్లను జారీ చేయను న్నారు. క్యూఐబీలకు 75శాతం, నాన్ ఇనిస్టి ట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 10 శాతం చొప్పున రిజర్వ్ చేశారు. ఉద్యోగుల కోసం రూ.200 కోట్ల విలువైన షేర్లను రిజర్వ్ చేసింది. అర్హులైన ఉద్యోగులకు రూ.5 డిస్కౌంట్‌తో ఈషేర్లు ఆఫర్‌లు ప్రకటిం చాయి. ఇక రూ.1,000కోట్ల విలువైన షేర్లను షేర్ హోల్డర్ల కోసం కేటాయించింది. 2022 ఏప్రిల్‌లో స్థాపించిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ అతిపెద్ద పునరుత్పాదక ఇంధన ప్రభుత్వ రంగ సంస్థ. ఐడీబీఐ కేపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.




# 7.37 కోట్ల మందికి పిఎఫ్

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఒ)లో సభ్యత్వం పెరిగింది. ఉద్యోగులకు చందా కట్టే కంపెనీల సంఖ్య 6.5 శాతం మేర పెరిగింది. దీనితో మొత్తం సంఖ్య 7.55 లక్షలకు చేరింది. అలాగే ఉద్యోగుల చేరికలు సైతం 7.5 శాతం పెరిగి ఇపిఎఫ్ఒ మొత్తం సభ్యుల సంఖ్య 7.37 కోట్లకు చేరినట్లు కేంద్ర కార్మిక శాఖ విడుదల చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికను ఈ నెల 8న జరిగిన తాత్విక సెంట్రల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ 109వ సమావేశం తీసుకున్నట్టు కేంద్ర కార్మిక శాఖ తెలిపింది. పిఎఫ్ఒ కింద చందాలు జమ చేసే సంస్థలు 6.6 శాతం పెరిగి 7.66 లక్షలకు చేరాయి. చందాలు జమ చేసే సభ్యులు 7.6 శాతం పెరిగి 7.37 కోట్లుగా ఉన్నారు. మొత్తం 4.45 కోట్ల క్లెయిమ్‌లకు పరిష్కారం లభించింది. 2022-23లో ఇవి 4.13 కోట్లుగా ఉన్నాయి. కారుణ్య నియామక ముసాయిదా విధానం, 2024ను సైతం ఎగ్జిక్యూటివ్ కమిటీ తీసుకున్న కొత్త కార్మిక శాఖ ప్రకటించింది. ఐటి, మెరుగైన పరిపాలనా, ఆర్థిక సంస్కరణ లపై చర్చించిన ట్లు, వచ్చే కొన్ని నెలల పాటు ప్రతి నెలా సమావేశమైన సంస్కరణల నివేదికను సమీక్షిం చాలని నిర్ణయించినట్లు తెలిపింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.